# మొబైల్ ఫోన్లు (సెల్ ) వాడకం ద్వారా మౌలికమైన ఆర్ధికసేవలనందించే నిర్మాణాత్మకమైన ప్రక్రియకు ప్రభుత్వ ఆమోదం

మొబైల్ ఫోన్లు వాడకం ద్వారా మౌలికమైన ఆర్ధిక (అంతర్గత మంత్రిత్వబృందం – ఐఎమ్ జి) గా యేర్పాటు చేయబడింది. బ్యాంకులలో పౌరులు తెరిచే ఖాతాలకు పరిమితులు విధించకుండా మొబైల్ ఫోన్లతో జోడించిన మౌలికమైన ఆర్ధిక సేవలు అందించే ప్రక్రియ రూపొందించే పనిని ఈ ఐ ఎమ్ జి చేపట్టింది. ఈ పరిమితులు విధించని మొబైల్ ఫోన్లతో జోడించిన ఖాతాలను బ్యాంకులు, పౌరులు తమ సెల్ ఫోన్లు ఉపయోగించి నిర్వహించుకోవచ్చు. ఈ విధంగా తమ ఖాతాలను తెరచుకునే వెసులుబాటును ఐ ఎమ్ జి కల్పించింది. మొబైల్ ఫోన్ల తో జోడించేందుకు అవసరమైన సదుపాయము బ్యాంకులు సమకూరుస్తాయి. ఈ ప్రక్రియ ద్వారా పౌరులు అతి తక్కువ వ్యయంతో ఎక్కడికైన, ఏ సమయంలోనైనా అవి అందించే ఆర్ధికసేవలను పొందవచ్చు. అయితే ఈ సేవలనందించే యంత్రాంగంలో పాల్గొనే వ్యక్తులకు తగినంత ప్రోత్సాహం కల్పించడం పైనే ఈ విధానం విజయం ఆధారపడి ఉంది.

1. కార్య నిర్వహణ యొక్క సంక్షిప్త సమాచారం

   మొబైల్ ఫోన్లను వినియోగించి మౌలికమైన ఆర్ధిక సేవలు అందించేదుకు ప్రణాళికబద్ధమైన ప్రక్రియను ఖరారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ కేబినెట్ మంత్రిత్వ శాఖలలోని సభ్యులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసేంది. గ్రామీణ జనాభా మరియు ప్రభుత్వ పథకాల యొక్క లబ్ధి పొందని అభాగ్యులలో మొబైల్ ఫోన్ల వినియోగ దారుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యాన్ని దృష్టిలో వుంచుకుని ఐ ఎమ్ జిని యేర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ ఫోన్ల వినియోగదారులు అక్కడి బ్యాంకు ఖాతాదారుల యొక్క సంఖ్యను అధిగమించి ఉండడంవల్ల (outstripping). గ్రామీణప్రాంతాలలోని అధిక జనాభా మొబైల్ ఫోన్లు పొందగల్గుతున్నాయే తప్ప ఆర్ధికసేవలు పొందలేకపోతున్నాయి. మరి కొన్ని సంవత్సరాలలో గ్రామీణ మొబైల్ వినియోగదారుల సంఖ్య ఆధారంగా దేశంలో బ్యాంకు సేవలు అందని వర్గాలకు మొబైల్ ఫోన్ వినియోగం ద్వారా మౌలిక ఆర్ధిక సేవలను అందుబాటులోకి తెచ్చే ఒక వ్యవస్థను రూపొందించేటందుకు ముఖ్యమైన ప్రయత్నాలు చేయవలసిన అవసరమేర్పడింది .

   మొబైల్ ఫోన్ల వినియోగం ద్వారా మౌలిక ఆర్ధిక సేవలు అందించే విషయంలో కొన్ని ముఖ్యమైన అంశాల పై ఐ ఎమ్ జి ఒక ఒప్పందం కుదుర్చుకుంది.

- మొబైల్ ఫోన్ల వినియోగం ద్వారా మౌలిక ఆర్ధిక సేవలు అందించేందుకు కొన్ని మౌలిక లక్ష్యాలను నిర్దేశించడం గురించి
- నిర్దేశించిన లక్ష్యాల సాధనలో పాటించవలసిన అవసరమైన నిబంధనల గురించి

- ప్రత్యేకంగా బ్యాంకింగ్ సౌకర్యం అందని పౌరులకు ఆర్థిక సేవలను అందుబాటులోకి తెచ్చే యంత్రాంగం లోని ముఖ్యులు ఎవరన్న దాని గురించి

ఈ విషయమై ఈ సేవలను పేర్కొన్న వ్యవస్థ( frame work) ద్వారా పూర్తి స్థాయిలో (optimal delivery) అందించడంలో వివిధ సేవా సంస్థలు పోషించే పాత్ర, అమలుపరచవలసిన విధి విధానాలు వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన అనే మూడు అంశాలను ఐఎమ్ జి గుర్తించింది.

i. ఈ పేర్కొన్న వ్యవస్థ ద్వారా సేవలు పొందవలసిన కొత్త వినియోగదారులను నమోదు చేసుకోవడంలో తీసుకునే ఖచ్చితమైన వివరాలు (data), విధానాలు, నిబంధనలను మీ వినియోగదారుల గురించి తెలుసుకో (know your customer - KYC) అని పేర్కొనడం జరిగింది. ఇందు కోసం MHA ను IMG సంప్రదించి KYC కి అవసరమైన అంశాలను కనుగొనాలని నిర్ణయం గైకొంది.

ii. గ్రామీణ ప్రాంతాలు/ స్థానిక స్థాయిలో దేశమంతటా కల్పించవలసిన మౌలిక సదుపాయాలు(మానవ వనరులతో సహా ) నగదు పొందడం(cash in)నగదు ఇవ్వడం(cash out) అనే కార్యకలాపాల అంశం (component) పై మౌలిక ఆర్థిక సేవలను అందించడంలో అధిక భాగం చిన్న విలువగల ఖాతాలు(small value accounts) మరియు చిన్న తరహా వ్యాపార లావాదేవీలు(micro transactions)ఇమిడి ఉండడం వలన ఖాతాలను పెద్ద సంఖ్యలో నిర్వహించేందుకు యాజమాన్యాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అదనంగా సమకూర్చడం అనే అంశంపైనను

iii. మొబైల్ ఫోన్లు వినియోగించి మౌలికమైన ఆర్థిక సేవలను అందించడంలో ఏర్పాటు చేసిన వ్యవస్థ రూపకల్పనలో విస్తృత స్థాయిలో భాగం పంచుకునే అంశాలపై ఐ ఎమ్ జి గణనీయమైన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది.

మొబైల్ జోడింపు పరిధులు లేని ఖాతాలరూప కల్పనలో బ్యాంకులు వివిధ రకాల వ్యాపార లావాదేవీ పరిమితులను ఈ ప్రక్రియలో పేర్కొన్నారు. నగదు జమ, అరువు ఖాతాదారుల యొక్క పరిమితి నిబంధన లేని మొబైల్ జోడింపు ఖాతా, నగదు ఉపసంహరణ సహా ఖాతాదారుల (peer to peer) ఖాతాల యొక్క బదిలీలు, ఖాతాలో మిగులు సొమ్ముపై వాకబు మొదలైన మౌలిక ఆర్థిక లావాదేవీలను పేర్కొనాలి. ఈ లావాదేవీలను మొబైల్ బ్యాంకింగ్ అమ్మకపు కేంద్రాల (Mobile banking POS) ( mobile PIN system) మొబైల్ ఫోన్ ఖాతాదారులకు ఇచ్చే వ్యక్తిగత గుర్తింపు సంఖ్య విధానం లేదా ఫోన్ ఖాతాదారులు చేవ్రాలు చేసిన ఎటిఎమ్ కార్డుల ద్వారా పొందవచ్చు. ఈ కార్డ్ లను బ్యాంకుల యొక్క వ్యాపార ప్రతినిధి లేదా అతనిచే నియమింపబడిన ఉద్యోగి (sub agent) ద్వారా పొందవచ్చు. వివిధ రకాలైన పెట్టుబడిదారులను గుర్తించి, వారు ఈ వ్యవస్థలో పోషించవలసిన పాత్రను పేర్కొంటూ ఐ ఎమ్ జి ఈ వ్యవస్థను ఏర్పాటు చేసింది. దీని రూపకల్పనకు ఈ క్రింది అంశాలను ఐ ఎమ్ జి పేర్కొంది. మొబైల్ ఫోన్ తో జోడించిన పరిధులు విధించని

ఖాతాలను అనుమతించే సేవా సంస్థలు తమ యొక్క KYC (ఖాతాదారుల గురించి తెలుసుకునేందుకు సరళమైన రీతిలో ) సాధారణ సూత్రాలు (template) ఐ ఎమ్ జి పేర్కొన్నది.

మొబైల్ ఫోన్ తో జోడించిన పరిమితులు విధించని ఖాతాల్లో నగదు జమలు, నగదు ఉపసంహరణల విషయంలో నగదు తీసుకోవడం, ఇవ్వడం వంటి కార్యకలాపాలు బిజినెస్ కరస్పాండెంట్ లేదా అతనిచే నియమింపబడిన ఉద్యోగి బ్యాంకుల తరఫున ఆ కార్యకలాపాలను నిర్వహించవచ్చు.

i. ఖాతాల యొక్క రేఖాపట్టిక (account mapper) లో ప్రత్యేక గుర్తింపు కార్డ్ సంఖ్య( unique identity number-UID)ప్రతి ఒక్కరికి కేటాయించిన ప్రత్యేకమైన నంబరు, మొబైల్ ఫోన్ నెంబరు, మొబైల్ ఫోన్ తో జత చేసిన పరిమితులు విధించని ఖాతాల వివరాలను కంప్యూటర్ తో అను సంధానం చేస్తారు .

ii. బ్యాంకుల వ్యాపార ప్రతినిధులు (Business correspondents-BCs), బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు మరియు బ్యాంకుల కార్యకలాపాలు నిర్వహించే out sourcing భాగస్వాములు, భారతీయ ప్రత్యేక గుర్తింపునిచ్చే అధికార సంస్థ (Unique Identification authority of India –UIDAI), ఖాతాదారుల రేఖాపట్టిక (A/C mapper) మరియు మొబైల్ సేవాసంస్థలు ( mobile service providers)మొదలైనవి కేంద్రీకృత కార్యాలయాల చెల్లింపు విభాగాలతో అనుసంధానింపబడి వాటి కంప్యూటర్ మీట నొక్కగానే వాటి మధ్య గల అనుసంధానం ద్వారా అన్ని సర్వీసులకు అందించే సదుపాయం కల్గి ఉంటాయి.

iii. ఈ వ్యవస్థలో పాల్గొనే బ్యాంకులయొక్క సర్వీసులను జాతీయస్థాయిలో (కేంద్రీకృతంగా) రూపొందించి నిర్వహించేందుకు బ్యాంకుల తరఫున సేవలందించే సంస్థలు లేదా బ్యాంకుల ద్వారా నియమింపబడిన ఇతర భాగస్వామ్యపు (third party)సేవా సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తితో బ్యాంకుల యొక్క మొబైల్ ఫోన్లతో జత చేయబడిన పరిమితులు విధించని ఖాతాలను అవసరమైన రీతిలో అందించేందుకు ఒక నిర్ణీత స్థానాన్ని (Reporting) కంప్యూటర్ లో రూపొందిస్తాయి.అవసరమైనప్పుడు బ్యాంకులకు ఆ వివరాలను కంప్యూటర్ వినియోగంలో అందిస్తాయి.బ్యాంకులు అందించే ఆర్థిక సేవలు ఔట్ సోర్సింగ్ విధానంలో భారతీయ రిజర్వు బ్యాంకు ప్రస్తుతం కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది. డేటా ప్రోసెసింగ్ ( ఖాతాదారులు,బ్యాంకు కార్యకలాపాల వివరాలను ) ఔట్ సోర్సింగ్ ద్వారా అందించేందుకు ఆర్ బిఐ (భారతీయ రిజర్వు బ్యాంకు) బ్యాంకులకు అనుమతినిచ్చింది.బ్యాంకుల మధ్య వ్యాపార లావాదేవీలు కుదుర్చుకునేందుకు ,ఖాతాల నిర్వహణ, బ్యాంకుల పనితీరు బేరీజు వేసుకునేందుకు సమాచార సాంకేతిక విజ్ఞానం ఉపయోగించడం(IT) ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలో అమలు చేసేటట్లు RBI అనుమతినిచ్చింది. అయితే ఖాతాదారుల వివరాలను అతి గోప్యంగా ఉంచే రీతిలో ఈ ఔట్ సోర్సింగ్ విధానాన్ని భారతీయ రిజర్వు బ్యాంకు నిర్దేశించిన మార్గదర్శకాలకు లోబడి మాత్రమే ఖచ్చితంగా బ్యాంకులు నిర్వహించవలసి ఉంటుంది.

ముఖ్యమైన ఐదు మౌలిక లావాదేవీలను నిర్వహించే విధానాన్ని ఈ వ్యవస్థలో పేర్కొన్నారు. ఖాతా తెరవడం, నగదు జమ ,నగదు ఉపసంహరణ, ఖాతాదారుల ఖాతాల మధ్య బదిలీలు (peer to peer) ఖాతాలోని మిగులు సొమ్ము ఆరా వంటి ఐదు అంశాలు మొబైల్ బ్యాంకింగ్ వ్రాసిన ఔట్ సోర్సింగ్ లేదా ఎటిఎమ్ మైక్రో పరికరాల మౌలికసదుపాయాలను అందించడంలో విధి విధానాలను ఆర్ బిఐ సూచించింది. ప్రభుత్వ పథకాల కింద ఈ మొబైల్ జోడింపు పరిమితి విధించని ఖాతాలకు సులభరీతిలో చెల్లింపులు నిర్వహించే లాగా ఈ విధానం సూచింపబడింది. ఈ సేవలు అందించే సంస్థలకు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చే సమయంలో వున్న గడువులోపు ఈ సూచించిన విధానాన్ని అమలు చేయడం గురించి కూడా ఆర్ బి ఐ పేర్కొంది.

i. పైన పేర్కొన్న వాటితో బాటుగా ఐఎమ్ జి కూడా ఈ కింద పేర్కొన్న కొన్ని సిఫారసులు చేసింది. మొబైల్ ఫోన్ తో జోడింపు చేసిన పరిమితి విధించని ఖాతాలను (KYC) అవసరాల మేరకు సేవలను అందించే సంస్థలు పాటించవలసిన సాధారణ సూత్రాల కోసం ముఖ్యమైన పెట్టుబడిదారులు (Stakeholders) తో భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఒక కమిటీని యేర్పాటు చేయవచ్చు.అయితే ఈ నిబంధనలను యు ఐ డి ఎ ఐ (UIDAI) పేర్కొన్న నిర్ణయించిన విధి విధానాలను ఆచరించే సేవా సంస్థల ఆధారంగా రూపొందించాలని ఆర్ బిఐ పేర్కొంది. ఆ మార్గదర్శకాలు ఆమోదం పొందేటంతవరకు కె వై సి (KYC) డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు ,అవసరమైన అంశాలకు మొబైల్ జోడింపు డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు వర్తించిన సూత్రాలే అమలవుతాయి.

ii. ఆర్ బి ఐ, టి ఆర్ ఎ ఐ మరియు డి ఒ టి (RBI,TRAI and DoT) ల నుంచి ఎంపిక చేసిన సభ్యులతో ఏర్పాటయిన కమిటి ఎమ్ పిన్ (M-PIN) ఆధారితం మొబైల్ బ్యాంకింగ్ పి ఒ ఎస్ ( Mobile Banking POS) లకు ప్రమాణాలను రూపొందిస్తుంది.

iii. ఈ లావాదేవీల విషయంలో ఎమ్ ఎస్ పిఎస్ (MSPs)లు ప్రాధాన్యత క్రమంలో సేవలను అందించాలి. అధిక లాభాలను ఆర్జించకుండా రక్షిత సమాచారం అందించే రీతిలో తగినంత ఖర్చుతో మార్కెట్ పోటీని తట్టుకునే విధంగా ఈ చార్జ్ లను ఈ సేవలకయ్యే చార్జ్ లను ట్రాయ్ (TRAI) నిర్ణయించి వసూలు చేస్తుంది. ఈ సహకార సమాచార సేవలను హెచ్చుగా అందించడంలో ట్రాయ్ (TRAI) కొన్ని మార్గదర్శకాలను తాను యేర్పాటు చేసే కమిటీ ద్వారా రూపొందిస్తుంది. ఎమ్ ఎస్ పిఎస్ (MSPs)లు అందించే సేవలపై వాటి ధరలను ఆ సేవల వల్ల వచ్చే అన్ని సమస్యలను ట్రాయ్ పరిష్కరిస్తుంది.

iv. మొబైల్ జోడింపు డిపాజిట్ అవసరంలేని ఖాతాలనందించే వ్యాపారప్రతినిధుల విషయమై (బిసిలచే నియమింపబడిన సబ్ఏజెంట్లు ) భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఇచ్చిన ఈ కింది మార్గదర్శకాలను తిరిగి పునః సమీక్షించవచ్చు.

a) బిసి (బ్యాంకుల వ్యాపార ప్రతినిధులు(Business correspondents-BCs) లేదా అతని సబ్ ఏజెంట్ తనను నియమించిన బ్యాంకు యొక్క శాఖ ఉన్న 30 కిలోమీటర్ల లోపు నివసించి ఉండాలన్న నిబంధనను బ్యాంకు యొక్క శాఖ ఉన్న 30 కిలోమీటర్ల దూరంలో లేకపోయినచో ఆ నిబంధనను సడలించవచ్చు . బిసి నమూనాలపై ఆర్ బిఐ సడలించిన ఇటువంటి మార్గదర్శకాలను డిసిసి/ ఎస్ ఎల్ బిసి ఆ నిబంధనలు సడలించడం సక్రమమా లేదా అని పరిశీలించిన పిదపనే వర్తింపచేయాలని ఐఎమ్ జి పేర్కొంది. బ్యాంకింగ్ సేవలు ఎక్కువ నిర్వర్తించని ప్రాంతాలలో, విశాలమైన ప్రాంతాలలో చెదురు మదురుగా నివాసులు ఉన్నచో అక్కడ బ్యాంకింగ్ సేవలు కల్పించడం తప్పనిసరి అయినప్పుడు కూడా అక్కడ బ్యాంకులు లేనట్లయితే అటువంటి సందర్భాలలో తమ బిజినెస్ కరస్పాండెట్లు గురించి సానుకూలమైన వైఖరి అవలంబించాలని బ్యాంకు యాజమాన్యాలు అర్థించినచో ఈ నిబంధనను సడలించవచ్చని ఐ ఎమ్ జి పేర్కొంది. బ్యాంకింగ్ సేవలు దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి అందుబాటులోకి తేవడమే జాతీయ ప్రాముఖ్యత అని ఐ ఎమ్ జి, ఆర్ బి ఐ కి సూచించింది. అటువంటి పరిస్థితులలో 30 కిలోమీటర్ల దూరంలో ఏ బ్యాంకు శాఖ లేని పక్షంలో ఈ నిబంధనను సడలించవచ్చని ఐ ఎమ్ జి ,ఆర్ బి ఐ కి సూచించింది.

b) బిజినెస్ కరస్పాండెట్లుగా అనుమతి పొందిన సంస్థలు వివిధ ప్రాంతాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకులను బిసిలుగా వ్య వహరించవచ్చును. అయితే వినియోగదారులతో నేరుగా సంప్రదించే వ్యక్తిగత సబ్ ఏజెంట్లు మాత్రం ఒక బ్యాంకుకు మాత్రమే సంబంధీకులుగా ఉండాలి. వారు ఏబ్యాంకు చేత మొబైల్ జోడింపు డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవడం కోసం నియమింపబడ్డారో దానికే పనిచేయాలి. బిసి లేదా అతని ఏజెంటును నియమించే బ్యాంకును స్పాన్సరింగ్ /హోల్డింగ్ బ్యాంకు అంటారు.

c) బిసిల యొక్క సబ్ ఏజెంట్లు అన్ని బ్యాంకుల యొక్క ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించవచ్చు. అయితే బిసి ఆ సబ్ ఏజెంట్ ను నియమించిన పక్షంలో బ్యాంకు ఖాతాలు తెరవడం ఒక్కటి మాత్రమే బిసిని నియమించిన బ్యాంకుకు మాత్రమే చేయాలన్న నిబంధన లేదు.

V. లాభాలనాశించే కార్పోరేట్ సంస్థలను బ్యాంకులు బిజినెస్ కరస్పాండెంట్లుగా వ్యవహరించేందుకు అనుమతినివ్వవచ్చునని ఐ ఎమ్ జి సిఫారస్ చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఆర్ బి ఐ మార్గదర్శకాలు ఈ సదుపాయాన్ని అంగీకరించడంలేదని ఐ ఎమ్ జి గుర్తించింది. వీటిని అనుమతించేందుకు ఆర్ బి ఐ సానుకూలంగా కూడ లేదని ఐ ఎమ్ జి గుర్తించింది. ఈ ప్రతిపాదన గురించి ఆర్ బి ఐ పరిశీలించాలని, లాభాలనాశించే కార్పోరేట్ సంస్థలను బ్యాంకులకు బిజినెస్ కరస్పాండెంట్లుగా నియమించేందుకు అనుమతినివ్వాలని తాను రూపొందించిన వ్యవస్థలో బిసిల వద్ద ఖాతాదారుల సొమ్ము ఒక్క క్షణం కూడా ఉండదని ఐ ఎమ్ జి పేర్కొంది. కార్పోరేట్ సంస్థలు బ్యాంకులకు బిజినెస్ కరస్పాండెంట్లుగా వ్యవహరించడం వల్ల వాటి బ్యాంకుల యొక్క పాత్ర ఏమాత్రం తగ్గిపోదని, కాబట్టి ఈ ప్రతిపాదనకు అంగీకరించాలని ఐ ఎమ్ జి వాదన.

VI. ఈ మాదిరి ప్రతిపాదనను అమలు చేస్తున్న ప్రతి ఒక్క సంస్థ వ్యక్తికి తగిన పరిహారం పొందేందుకు ఆ సొమ్మును తన నివేదికలో ఐ ఎమ్ జి పేర్కొంది. ఈ విధానంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తున్న సంస్థలు, వ్యక్తులు ఈ కార్యకలాపాల నిర్వహణ కొనసాగించడంలో కొన్ని ఖర్చులు భరించవలసి ఉంటుందన్న విషయం దృష్టిలో ఉంచుకోవాలి. ఈ వ్యవస్థను ప్రారంభించేముందుగా లావాదేవీలకు కొంత రుసుమును ప్రారంభ ఫీజుగా నిర్ణయించి అమలుపరచడంపై ఈ వ్యవస్థ అమలు ఆధారపడి ఉందన్నది ప్రతిపాదన .

VII. డిఐటి, యుఐడిఎఐ, ఎమ్ ఒఆర్ డి మరియు డి ఒ టి (DIT,UIDAI,MoRD and DoT) నుంచి వచ్చిన అవసరమైన ప్రతినిధులతో ఆర్ బిఐ ఒక కమిటీని ఏర్పాటు చేసి మిగిలిన వారితో ఈ వ్యవస్థ నిర్వహించే కార్యకలాపాలలో పారదర్శకత, నిబద్ధత నిరూపించుకోవాలి. ఒక పెట్టుబడిదారు (stakeholders) లేదా కొంతమంది పెట్టుబడిదారుల బృందానికి మేలు చేకూరేలా వుండరాదన్నదే ఈ కమిటీ ఉద్దేశం. ఈ మాదిరి వ్యవస్థలో కాలానుగుణంగా అందిస్తున్న అనుభవం కల్గిన సమాచారం ఆధారంగా లావాదేవీల రుసుమును వివిధ రకాల పెట్టుబడి దారులను సమీక్షించి ఈకమిటి నిర్ణయిస్తుంది.

**2. నిర్వచనాలు:**

i. ఎటిఎమ్ - ఆటోమేటిక్ టెల్లర్ మిషన్

ii. బిసి - బిజినెస్ కరస్పాండెట్(వ్యాపార ప్రతినిధి)

iii. సిబిఎస్ – కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్

iv. డిఐటి – డిపార్ట్ మెంట్ ఆఫ్ ఇన్ ఫర్ మేషన్ టెక్నాలజి (సమాచార,సాంకేతిక విభాగం

v. డిఒపి - తపాలా శాఖ (DoP-Depar tment of Posts)

vi. డిఒటి – టెలిఫోన్ ద్వారా సమాచారాన్నందించే శాఖ(Department of Telecommunications)

vii. ఎఫ్ ఐ - ఆర్ధిక సంస్థలు

viii. ఐబిఎ – భారతీయ బ్యాంకుల సంఘం

ix. ఐడిఆర్ బిటి – బ్యాంకులో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, పరిశోధనకు ఏర్పాటయిన సంస్థ

x. ఐఎమ్ జి – మంత్రిత్వ శాఖ సభ్యుల బృందం ( Inter Ministerial Group) pose)

xi. ఐఎమ్ ఎల్ – భారతీయ సొమ్ము దృక్పధం(India Money Line)

xii. ఐఎన్ ఎఫ్ ఎ ఎస్ టి –చిన్న తరహా ఖాతా వ్యాపార లావాదేవీల కోసం రూపొందించిన మౌలిక సదుపాయాలు(Internet)కంప్యూటర్ తో ప్రధాన అను సంధానం (Interoperable Infrastructure for Accounting Small Transactions)

xiii. ఐవిఆర్ –ఫోన్ లో మాట్లాడే ప్రశ్నలకు ఇచ్చే సమాధానాలు (Inter active Voice Res ponse)

xiv. కెవై సి – మీ ఖాతా దారు గురించి తెలుసుకో (Know your customer)

xv. కెవై ఆర్ – మీ నివాసి గురించి తెలుసుకో( Know your Res ident)

xvi. ఎమ్ ఎఫ్ ఐ – చిన్న తరహా ఆర్ధిక సంస్థ (Micro Finance Instituions)

xvii. ఎమ్ ఒఆర్ డి – గ్రామీణాభి వృద్ధి మంత్రిత్వ శాఖ

xviii. ఎమ్ ఒ యు – ఒప్పంద పత్రం

xix. ఎమ్ ఎస్ పి – మొబైల్ సర్వీసు ప్రొవైడర్

xx. ఎన్ పిసిఐ – భారత జాతీయ చెల్లింపుల సంస్థ

xxi. ఎన్ ఆర్ ఇ జి ఎ – జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం

xxii. ఎన్ ఆర్ ఇ జి ఎస్ - జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

xxiii. ఎన్ ఎస్ డి ఎల్ – జాతీయ భద్రతా డిపాజిట్ సంస్థ (National Securities Depository Ltd)

xxiv. పి ఒ ఎస్ – అమ్మకపు కేంద్రం(Point of Sale)

xxv. ఆర్ బిఐ- భారతీయ రిజర్వు బ్యాంకు

xxvi. ఆర్ ఇ ఎమ్ ఐ టి – రియల్ టైమ్ మైక్రో ట్రాన్సేక్షన్స్

xxvii. టి ఆర్ ఎ ఐ- భారతీయ టెలికామ్ నియంత్రణ సంస్థ (Telecom Regulatory Authority of India)

xxviii. యు ఐ డి- ప్రత్యేక గుర్తింపు

xxix. యు ఐ డి ఎ ఐ – ప్రత్యేక గుర్తింపు మంజూరు చేసే భారతీయ సంస్థ

xxx. యు ఎస్ ఎస్ డి - అన్ స్ట్రక్చర్డ్ సప్లిమెంటరి సర్వీస్ డేటా (Unstructured Supplementory Service Data)

**3.పరిచయం**

మౌలికమైన ఆర్థిక సేవలు  తాము కూడా పొందాలన్నది  మన భారతదెశంలోని లక్షలాది మంది పౌరుల యొక్క నెరవేరని కల.  ఈ కల ముఖ్యంగా గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల వారిది కూడాను. సంస్థాగతంగా కాని సంస్థేతర వనరుల ద్వారా కాని ఎటువంటి ఋణ సదుపాయాన్ని దేశంలోని 89.3 మిలియన్ల రైతాంగం లోని 51.4 శాతం పొందలేకపోతున్నారనేది జాతీయ నమూనా సర్వే వివరాలలో తెలిపింది. సంప్రదాయ పద్ధతులలో మాత్రమే 27 శాతం

రైతాంగం ఆర్థిక ఋణాలను పొందగల్గుతోంది. రూ11  50,000లకు మించకుండా బ్యాంకుల నుంచి ఆర్థికపరంగా ఋణ సదుపాయాన్ని 13 శాతం మాత్రమే ఉపయోగించుకుంటోంది. గ్రామీణ జనాభాలో అధిక శాతం మందికి బ్యాంకులలో  ఖాతాయే లేదు.అంటే వారికి మౌలికమైన ఆర్థిక సేవలు  పొందే అవకాశమే లేదు. ప్రతి ఒక్కరికి మౌలికమైన ఆర్థిక హి సేవలు అందించాలనే ఉద్దేశంతో అనేక రకాలుగా ముందస్తు పనులను భారత ప్రభుత్వం (ఆర్ బిఐతో ల తోసహా) ప్రారంభించింది. ఇన్ని ముందస్తు పనులనుప్రారంభించినప్పటికి నీ దీని ప్రభావం అట్టడుగు స్థాయిలో పరిమితంగానే ఉంది. అన్ని చోట్ల ఒకేలాగా లేదు. ఆర్ బిఐ ఆదేశాల ప్రకారం డిపాజిట్ అవసరంలేని ఖాతాలను మరియు వ్యా పార ప్రతినిధుల ద్వారా బ్యాంకింగ్ సౌకర్యం పొందని పౌరులకు  దానిని అందించడంలో ఎటువంటి అభివృద్ధి కనబడడంలేదు. ముఖ్యంగా అమలులో ఉన్న ఖాతాలు చాల తక్కువగా ఉన్నాయి. బ్యాంకులు పెద్దమొత్తంలో చిన్నఖాతాలను నిర్వహించడంలో నష్టాలు ఎదుర్కొంటున్నాయి. అలాగే చిన్న తరహా ఆర్థిక లావాదేవీలు బ్యాంకులకు పెద్దగా లాభదాయకంగా లేవు.సేవలు పొందుతున్న పౌరుల మాటల్లో , తమకు అందుబాటులో ఉన్న బ్యాంకుల శాఖలు  పరిమితంగా ఉన్నాయట. భారతదేశంలో ప్రస్తుతం ఒక బ్యాంకుశాఖ 16 వేల మంది ప్రజలకు సేవలనందిస్తుండగా దీనిని పొందే సంఖ్యను అభివృద్ధి చెందే దేశాలతో పోల్చి చూస్తే అక్కడ చాలా ఎక్కువగా ఉంది.

మొబైల్ సాంకేతికత కనుగొనడంలో ఒక పక్క ఆ ప్రభావం పౌరులపై ముఖ్యంగా గ్రామీణ ,పట్టణ వాసులపై గత దశాబ్దంలో విపరీతంగా చూపింది.  ప్రస్తుతం 500  మిలియన్లు అంతకంటే ఎక్కువ మంది ప్రజలు ఫోన్లు పొందే అవకాశం కలిగి ఉన్నారు. భారతదేశం టెలికామ్ మార్కెట్ లో త్వరితగతిన అభివృద్ధి సాధిస్తోంది. ప్రతి నెలా 10 నుంచి 15  మిలియన్ల కొత్త  ఫోన్ వాడకందారులు వచ్చి చేరుతున్నారు.  గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ సాంకేతికత కొంచెం ఆలస్యంగా ప్రారంభమైనను ప్రస్తుత నేపథ్యంలో ఈ వాడకం త్వరితగతిన అభివృద్ధి పొందుతోంది. తక్కువ ధరకు తక్కువ ఫోన్ ఛార్జీలతో కలిపి ఫోన్లు విలువైన రీతిలో లభ్యమవుతుండగా వాటి

వినియోగదారులు మొబైల్ రంగం అభివృద్ధికి తోడ్పడుతున్నారు.

ఈ కారణంగా బ్యాంకింగ్ సేవలలో మొబైల్ బ్యాంకింగ్ ఒక భాగమై పోయింది. మొబైల్ మౌలిక సదుపాయాలతో దేశంలో బ్యాంకింగ్ సేవలు పొందలేని పౌరులకు మౌలిక ఆర్థిక సేవలు అందించడానికి ఒక సదవకాశం ఉన్నదని గుర్తించి ,2009వ సంవత్సరం నవంబరు 19 వతేదీన మంత్రిత్వ శాఖ సభ్యులతో ఒక బృందాన్ని (IMG) కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. మొబైల్ పరికరాల ద్వారా ఆర్థిక లావాదేవీలను అందించడానికి ఒక వ్యవస్థ (frame work)ను రూపకల్పన చేయడం ,ఆ వ్యవస్థ నిర్వర్తించవలసిన విధులు , దానికవసరమైన విధి విధానాలు ఐఎమ్ జి చేస్తుంది. ఆర్థిక సేవల శాఖ తపాలా శాఖ , గ్రామీణాభివృద్ధి శాఖ, ప్రణాళికా సంఘం, భారతేయ యుఐడి అధారిటీ సంస్థ , ట్రాయ్ , భారతీయ రిజర్వు బ్యాంకు ,టెలికామ్ శాఖ మరియు హోమ్ మంత్రిత్వ శాఖల నుంచి ప్రతినిధులను ఎంపిక చేసి ఈ ఐఎమ్ జి ఏర్పాటు చేసారు. ఈ ఐఎమ్ జికి సమాచార సాంకేతిక శాఖ (ఐటి) కార్యదర్శి అధ్యక్షుడుగా వుంటారు. ఈ ఐఎమ్ జి ఏర్పాటయిన రెండు నెలలలోపు తన నివేదికను ,సిఫారసులను అందించాలని కేంద్రప్రభుత్వం ఆదేశం ఇచ్చింది.

ఐ ఎమ్ జి తాను నిర్వ హించనున్న ఉన్నతస్థాయి చర్చలలో చర్చించే సమస్యలపై సూచించిన జాబితా కింద ఇవ్వబడింది.

i. అనుమతించదగిన లావాదేవీ తరహాలు / తరహా యొక్క వివరాలు
ii. ఏ విధమైన ఆర్థిక పరిమాణాల పరిమితులు విధించాలి
iii. ఈ వ్యవహారాల్లో ఇమిడి వున్న ఏజెన్సీల యోగ్యతలు
iv. టెలికామ్ సేవలు అందించే వారి పాత్ర బాధ్యత మ రియు ,జవాబుదారీతనం గురించి
v. డబ్బు బదిలీ యొక్క జవాబుదారీ లెక్కల తనిఖీ (audit)సామర్థ్యం మరియు వాటి ఉనికి వంటి సమస్యలను తప్పనిసరిగా నియంత్రించడం గురించి
vi. వివిధ రకాల సేవా సంస్థలు(service providers)మధ్య నిర్వహించే కార్యకలాపాల అవసరాలు , వాటి ప్రమాణాల గురించి, పైన పేర్కొన్న విషయాలపై ఏజెన్సీల విధానాలు , వ్యాపార లావాదేవీలు, వారు ఉపయోగించే నిర్ణీత ఫారాల గురించి
vii. బ్యాంకుల నియంత్రణాధికారి లేదా సంస్థతో వున్న సంబంధం గురించి (Intraface గురించి)
viii. ఖాతాలో జమలు ,భద్రత గురించి
ix. లావాదేవీలలో అవలంబించవలసిన రక్షిత ప్రమాణాల గురించి
x. కెవైసి – మీ ఖాతాదారుల అవసరాల గురించి ఉత్పన్నమయ్యే సమస్యల గురించి
xi. ఖాతాదారుల ఖాతా భద్రత, వారి పిర్యాదులు వాటి పరిష్కార యంత్రాంగం గురించి
xii. నివాసుల యొక్క ప్రత్యేక గుర్తింపు ప్రతిపాదనలకు సంబంధించి

xiii. భౌగోళికంగా సరిహద్దులు , సమస్యాత్మక ప్రాంతాలతో సహా సేవలనందించే విషయం గురించి

xiv. a. దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న టెలికామ్ సేవలు, వాటి కోసం ఏర్పరచిన సదుపాయాలపై

b. దేశవ్యాప్తంగా ఏర్పరచిన భారత నిర్మాణదుకాణాలు(Bharat Nirman kiosks),సాధారణ సేవాకేంద్రాలలో అందించే ఎలక్ట్రానిక్ సేవల(common Service Centres)గురించి

c. రాష్ట్రాలు/ మరే ఇతర ఏజెన్సీలు , వాటి ఉనికి కోసం ఏర్పరచిన మౌలిక సదుపాయాల గురించి

xv. మొబైల్ ఆధారిత ప్రాథమిక ఆర్థిక సేవలు అందించే రీతిలో నిర్వహించే కార్యకలాపాలు, వాటిపై పరిశోధనలో ఉత్పన్న మయ్యే సమస్యల గురించి

**ఐఎమ్ జి మొదటి సమావేశం**

ఐఎమ్ జి మొదటి సమావేశం 2009వ సంవత్సరంలో డిశంబరు 3వ తేదీన నిర్వహించబడింది. ఆ సమావేశంలో మౌలికమైన ఆర్థిక సేవలను మొబైల్ ఫోన్ల వాడుక ద్వారా అందించే విషయంలో ముఖ్యాంశాలపై ఐఎమ్ జి సభ్యుల మధ్య ఒక ఒప్పందం కుదిరింది

i. మొబైల్ ఫోన్ల వాడుక ద్వారా అందించే మౌలిక ఆర్థిక సేవల యొక్క ప్రాథమిక లక్ష్యాలు ఈ కింద పేర్కొనబడ్డాయి

a. ఒక ఖాతాలో నగదు జమ (cash in) చేసే సామర్థ్యం

b. ఖాతాలో నుంచి నగదు బదలాయిపు సామర్థ్యం

c. ఖాతాలో నుంచి నగదు ఉపసంహరించే సామర్థ్యం గురించి

d. సేవలనందించే వారినుంచి వ్యాపారలావాదేవీలను నిర్వహించడంలోగల సామర్థ్యం గురించి

e. దేశవ్యాప్తంగా నిర్వహించడం గురించి

ii. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో అవలంబించవలసిన నియమనిబంధనలతో సహా

a. కెవైసి కి అవసరమైన వాటి గురించి

b. అవసరమైన అధికార యంత్రాంగం గురించి

c. తగినంత రక్షిత ప్రమాణాల గురించి

i. ఖాతాల రక్షణ

ii. ఎలక్ట్రానిక్ వ్యాపారలావాదేవీల గురించి ప్రతి విషయం లో రక్షణ కల్పించడం గురించి (గోప్యంగా ఉంచడం,అధికారం గురించి, విశ్వసనీయత)ఒప్పందాన్ని గౌరవించడం గురించి (non-repudiation)

d. ఖాతాదారుల రక్షణ& వారి వారి పిర్యాదుల పరిష్కారం గురించి

e. అక్ర మార్జన ద్వారా సంపాదించే (Anti Money Laundering-AML) డబ్బుజాడ తీయడంలో తగినంత నిర్వహణ చేసే పనితనంయొక్క నిబంధనల గురించి

i. వ్యాపార లావాదేవీ ఎవరి నుంచి ప్రారంభమయింది
ii. లావాదేవీ నిర్వహించే వ్యక్తి, సంస్థ
iii. లావాదేవీల వల్ల లాభపడే వాని గురించి

iii. ప్రత్యేకంగా బ్యాంకింగ్ సౌకర్యం అందని పౌరులతొ సహా మిగిలిన వారికి ఆర్థిక సేవలు అందుబాటులోకి తెచ్చే యంత్రాంగంలోని ప్రముఖుల గురించి

a. బ్యాంకులు అటువంటి ఆర్థిక సంస్థలు
b. మొబైల్ సర్వీసు అందించేవారు
c. తపాలా శాఖ కార్యాలయాలు
d. మధ్యవర్తులు , బిజినెస్ కరస్పాండెంట్ మొదలైనవారు, నగదు ఇవ్వడం, జమ చేసే కేంద్రాలకు, మరియు కొత్త ఖాతాదారులను నమోదుచేయడంలో సహకరిస్తారు.
e. యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (కార్యకలాపాలునిర్వహిస్తున్నట్లయితే) (భారతీయ ప్రత్యేక గుర్తింపు అధికారికత-UIDAI)

మొబైల్ ఫోన్లు వాడుక ద్వారా అందించే ఆర్థిక సేవలరీతి గురించి పెట్టుబడిదారుల నుంచి వచ్చే సూచనలు,విమర్శలను ఆహ్వానించి వాటిపై విస్తృతంగా చర్చించే కార్యక్రమం ప్రారంభించేందుకు (embark)ఐఎమ్ జి అంగీకారం కూడా ఇచ్చింది.

**ఐఎమ్ జి రెండవ సమావేశం**

మొదటి సమావేశం నిర్వహణ పిమ్మట ఐఎమ్ జి తన రెండవ సమావేశాన్ని 2009 వసంవత్సరం డిశంబరు 24వతేదీన నిర్వహించింది. యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా, తపాలా శాఖ, సర్టిఫయింగ్ అథారిటీస్ కంట్రోలర్ మరియు నేషనల్ ఇన్ ఫర్ మేటిక్స్ సెంటర్ సభ్యులతో ఏర్పాటయిన ఈ బృందం మొబైల్ ఫోన్లు వాడుక ద్వారా అందించే ఆర్థిక సేవలకు అనువైన వ్యవస్థ ఏర్పాటుకు ఇచ్చిన సూచనలు . ప్రతిపాదనలను ఆ సమావేశంలో చర్చించింది. ఈ చర్చల ఆధారంగా తాను నెలకొల్పబోయే వ్యవస్థలో అందించే ఈ సేవలను పూర్తి స్థాయిలో అందించే భాగంగా వివిధ సేవా సంస్థలు (సర్వీస్ ప్రొవైడర్స్) తమలో తాము పంచుకోవలసిన మౌలిక సదుపాయాల కల్పన వాటి విధి విధానాలలో ముఖ్యమైన మూడు అంశాలను ఐఎమ్ జి గుర్తించింది

I. .ప్రతిపాదించిన వ్యవస్థ క్రింద అందించే సేవల కోసం కొత్త ఖాతాదారులను నమోదు చేయడం,వారి ఖచ్చితమైన వివరాలను పొందుపరచడం , ఆ సేవల విధానం, నిబంధనలను కెవైసి-Know your customer(మీ ఖాతాదారుల గురించి తెలుసుకో అనే అంశ6లో పేర్కొనడంగురించి

II. నగదు జమ, నగదు చెల్లింపు నిర్వహణ వ్యవహారాల గురించి (మానవ వనరుల నిర్వహణతో సహా )

దేశమంతటా గ్రామాల్లో, స్థానిక స్థాయిలలో సదుపాయాలు కల్పించే అంశం గురించి

III. మౌలిక ఆర్థిక సేవలనందించడంలో ఇమిడి ఉన్న చిన్నతరహా వ్యాపార లావాదేవీలు, చిన్న మొత్తాల ఖాతాలను అధిక సంఖ్యలో నిర్వహించే వెసులుబాటు కల్పించే అదనపు సౌకర్యాలు లేదా సదుపాయాల అంశం గురించి

అంతేగాకుండా వ్యవస్థకు సంబంధించిన అదనపు ఇతర ప్రతిపాదనల అంశం ఐ ఎమ్ జి చేసుకున్న ఒప్పందం గురించి ఈ కింద ఇవ్వబడింది .

i. తాము ఏర్పాటు చేయబోయే వ్యవస్థ యొక్క లక్ష్యాల సాధన ప్రతి గ్రామానికి ఉధృతంగా విస్తృత స్థాయిలో విస్తరించేలా కొనసాగించవలసిన అవసరమైన అంశం గురించి

ii. సేవలనందించే మొత్తం వ్యయంలో లావాదేవీల నిర్వహణకయ్యే ఖర్చుకు సంబంధించి గరిష్ట స్థాయిని నిర్ణయించే అంశం గురించి

iii. సేవలను పొందడంలో పౌరులు ప్రస్తుతం చేసే ఖర్చును స్పష్టంగా గుర్తించవలసిన అవసరం గురించి (ఉదాహరణకు తమ గ్రామం నుంచి మరొక గ్రామానికి ప్రయాణం చేసే సమయంలో అయ్యే వ్యయం , ఆ ప్రయాణం గురించి , వారు కోల్పోయే కూలి గురించి)

Iv సర్వీస్ ప్రొవైడర్స్ తాము ఒకరికొకరు అందించే వివిధ వర్గాల ( category) వ్యవహారల అవసరం గురించి మరియు ప్రత్యామ్నాయ సేవల గురించి

V ప్రతీ సేవా సంస్థ (సర్వీస్ ప్రొవైడర్స్) నిర్వహించే వరుస వ్యాపార లావాదేవీలలో చేసే ఖచ్చితమైన వ్యయాన్ని పారదర్శకంగా మేపింగ్ ఔట్ (తమ కంప్యూటర్ లో నిక్షిప్తం ) చేయడం గురించి

Vi పర్యావరణ వ్యవస్థలో సిస్టమ్స్ /సర్వీసులు నడపడంలో పాల్గొనే అందరూ చేసే వ్యయం ఆధారంగా వారందరికి ఇవ్వవలసిన సరసమైన సమమైన తగిన పారితోషకాలు/ ప్రోత్సాహకాల గురించి

Vii పౌరులకు శ్రేష్టమైన లేదా ఎంపిక చేసుకునేందుకు కల్పించవలసిన సేవల గురించి

viii పౌరులలో సేవల పట్ల అవగాహన కల్పించడం

ix ఈ కొత్త వ్యవస్థను ఉపయోగించుకునేందుకు ఆర్థిక అవగాహన పెంచడం గురించి

ఈ విధానాన్ని మరింత చేరువ చేసేందుకు . ఐఎమ్ జి మరో ఉప బృందాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం గై కొంది.

యుఐడిఎఐ, డిఐటి మరియు ఎన్ పిసిఐ మొదలైన వారి ప్రతినిధులతో మరో ఉప బృందం యేర్పాటు చేస్తుంది మొబైల్ ఫోన్ల వాడుక ద్వారా అందించే ప్రాథమిక ఆర్థిక సేవలను ఈ వర్గం రూపొందిస్తుంది.

**ఐఎమ్ జి మూడవ సమావేశం**

ఐఎమ్ జి నిర్వహించిన రెండు సమావేశాల తర్వాత తన మూడవ మరియు ఆఖరి సమావేశాన్ని 2010 వ సంవత్సరం మార్చి 6వ తేదీన నిర్వహించింది. తాను యేర్పాటు చేసిన వ్యవస్థ (ఫ్రేమ్ వర్క్) లోని ఉప బృందం

ఆ వ్యవస్థ ద్వారా అందించే మొబైల్ ఫో న్లతో జోడించిన ప్రాథ మిక ఆర్థిక సేవలపై చేసిన వివిధ సిఫారసులను చర్చించింది. ఉప బృందం సభ్యులు తమ లో తాము నిర్వహించిన చర్చలు మరియు సూచనలాధారంగా ఐఎమ్ జి ఈకింది అంశాలపై అనుమతినిచ్చింది.

- ఈ వ్యవస్థ కింద ప్రతిపాదించిన లావాదేవీల పరిమితులు మరియు మినహాయింపు నివేదికలు మాత్రం సూత్రప్రాయమైనవి. (సూచనాప్రాయమైనవే )తప్ప వీటి మీద తుది నిర్ణయం భారతీయ రిజర్వ్ బ్యాంక్ తీసుకుంటుంది.

- సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిర్వహించే ఆర్థిక లావాదేవీలపై అప్పటికప్పుడు బ్యాంకుల లేదా ఆర్థిక సంస్థల వ్యాపార ప్రతినిధులు తెరిచే డెబిట్/క్రెడిట్ ఖాతాల రక్షణ మరియు పారదర్శకత ఒక అవసరమైన తప్పనిసరి షరతు లేదా నిబంధన గా ఐఎమ్ జి పేర్కొంది.

- అవసరమైన ఆర్థిక సేవలనందించే ఔట్ సోర్సింగ్ (బయటి సంస్థలు) కూడా తమ ఆర్థిక సంస్థలతో అనుసంధానం చేయబడిన అక్కౌంట్ మేపర్ మరియు స్విచ్ (మీట)లను ఏర్పాటు చేసుకోవాలి. ఈ మౌలిక సదుపాయాలు బ్యాంకు ప్రధాన కార్యాలయాలు వాటి ఔట్ సోర్సింగ్ సంస్థలు కూడా యేర్పాటు చేసుకోవలసిన అంశాలుగా ఐఎమ్ జి పేర్కొంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్, ట్రాయ, డిఒటి మరియు డిఐటిలతో సంప్రదించి పైన పేర్కొన్న కార్యకలాపాలను నియంత్రిస్తుంది.

- తను( ఐఎమ్ జి) ప్రతిపాదించిన నమూనాలో పేర్కొన్నట్లు బ్యాంకులు తమ వ్యాపారప్రతినిధులుగా లాభాలనాశించే కార్పొరేట్ సంస్థలను నియమించుకోవచ్చు. ఎందుకంటే వ్యాపారప్రతినిధులు ఖాతాలు తెరచిన సమయంలో వారి వద్ద ఖాతాలలో ఎటువంటి సొమ్ము ఉండే అవకాశంలేదు . కాబట్టి ఈ వ్యవస్థలో బ్యాంకులకు లాభాలనాశించే కార్పొరేట్ సంస్థలు వ్యాపారప్రతినిధులుగా పనిచేసిన బ్యాంకుల ప్రధాన పాత్రకు వచ్చే ఢోకా యేమీ ఉండదు. అయితే ఈ మార్గదర్శకాలను ఆర్ బిఐ పునః సమీక్షించుకోవచ్చు.

- వ్యాపారప్రతినిధుల యొక్క సబ్ ఏజెంట్లు లేదా వ్యాపారప్రతినిధులు తాము విధులు నిర్వహించే బ్యాంకు శాఖకు 30 కిలోమీటర్ల దూతరంలో మాత్రమే ఉండేందుకు అనుమతి ఉంది. అలా లేని పక్షంలో ఆయా సందర్భాలలో ఈ నిబంధనను సడలించవచ్చు.

- ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్ బిఐ మార్గదర్శకాల ప్రకారం వినియోగదారుడు తన ఆర్థిక లావాదేవీలను నిర్వహిస్తున్న బ్యాంకు యొక్క వ్యాపార ప్రతినిధి విశ్వసనీయత సంతృప్తికరమైనదని వ్యాపార ప్రతినిధి నమ్మకస్తుడని నిర్ధారించుకోవచ్చు. వ్యాపార ప్రతినిధులు ఎన్ని బ్యాంకులకైనా వ్యాపారప్రతినిధులుగా

సహకరించవచ్చు. కాని వీరిచే నియమింపబడిన సబ్ ఏజెంట్లు మాత్రం బ్యాంకుల ఖాతాలు తెరచే విషయంలో ఒక్క బ్యాంకుకు మాత్రమే సహకరించవలసి ఉంటుంది.

**3.** వివిధ స్థాయిలలో వివిధ అంచెలలో ఆర్థిక సేవలనందించే ప్రతినిధుల సంబంధాలను పరిగణించి వారికిచ్చేపరిహారం మొత్తాన్ని(indicative figures)ఐఎమ్ జి నివేదికలో సూచిస్తారు. అయితే ప్రతినిధులు (players) వారు నిర్వహించే కార్యకలాపాలలో చేసే వ్యయాన్నిదృష్టిలో వుంచుకొని ఈ పరిహారం మొత్తాన్ని నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో ప్రారంభించి వ నిర్వహించే వ్యాపార లావాదేవీలకు వసూలుచేసే రుసుము యొక్క ప్రాథమిక అంచనా మరియు కేటాయింపు దీని ఆధారంగా నిర్ణయించేందుకు వీలవుతుంది. ఆ తర్వాత ఈ నిబంధనలను అనుభవ పూర్వకంగా సమీక్షిస్తున్నారు. ఈ విషయమై అనువైన యంత్రాంగాన్ని నియమించుకోవాలి.

పైన పేర్కొన్న సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా ఐఎమ్ జి తన తుది నివేదికను రూపొందిస్తుంది.

**4. భాగస్తుడు/పోటీదారుడు**

మొబైల్ ఫోన్ల వాడుక ద్వారా ప్రాథమిక ఆర్థిక సేవలనందించే వ్యవస్థలో ముఖ్యపాత్ర పోషించబోయే వివిధ రకాల పోటీదారుల (భాగస్తులు)ను ఈ కింద పేర్కొనడం జరిగింది.

**భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్ బిఐ)**

దేశ ఆర్థిక వ్యవస్థను పర్యవేక్షించి నియంత్రించేది భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్ బిఐ). ఈ బ్యాంకు దేశానికి కేంద్ర(సెంట్రల్) బ్యాంకుగా చెప్పుకోవచ్చు.ఆర్థిక విధానాలను ప్రవేశ పెట్టడం, అమలు పరచడం, పర్యవేక్షించడం , ఈ బ్యాంకు కర్తవ్యం. ఆర్ బిఐ విదేశీ మారక ద్రవ్యనిర్వహణ , ద్రవ్యం జారీ ,భద్రత ప్రభుత్వానికి బ్యాంకర్ గా (ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే సంస్థ ) మరియు దేశంలోని బ్యాంకులన్నిటికీ బ్యాంకర్ గా వ్యవహరిస్తుంది. ఇది జాతీయ లక్ష్యాలను విస్తృత స్థాయిలో అభివృద్ధి పరచేందుకుగాను సహకారమందిస్తుంది. ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న జాతీయ లక్ష్యాలు సమాన స్థాయిలో అభివృద్ధి పరచేందుకు అవసరమైన నిబంధనలను రూపొందిస్తుంది. ఎటువంటి డిపాజిట్ (జమ) అవసరంలేని ఖాతాల(no frillsa/c) కు అనేకమైన చర్యలను ఈ బ్యాంకు చేపడుతోంది. కెవై సిల యొక్క నిబంధనల కోసం ఎటువంటి డిపాజిట్ (జమ) అవసరంలేని ఖాతాలు, వంద శాతం ఆర్థిక సంబంధిత లక్ష్యసాధన (100 శాతంfinancial inclusion drve),వ్యాపార ప్ర తినిధి వ్యవస్థ (the business correspondent model) మొదలైనవి ఈ బ్యాంకు కల్పించినవే. భారత దేశంలో నగదు చెల్లింపుల వ్యవస్థను పర్యవేక్షించడం ,నియంత్రించడం యొక్క పూర్తి అధికారం ఆర్ బిఐ కి ఇవ్వబడింది. అంతేగాక వ్యాపార ప్రతినిధి వ్యవస్థను ఈ బ్యాంకే రూపొందించింది.

**యూనిక్ ఐడెంటిఫికేషన్ అధారిటి ఆఫ్ ఇండియా (UIDAI- భారతీయ ప్రత్యేక గుర్తింపు అధికారికత)**

ప్రణాళిక సంఘానికిఅనుబంధంగా ఈ సంస్థ ఏర్పాటు చేయబడింది.భారత దేశ వాసులకు ప్రత్యే క గుర్తింపు సంఖ్యను (యుఐడిలను) జారీ చేసే పని ఈ సంస్థకు అప్పగించబడింది. దీని జారీకి అవసరమైన న్యాయపరమైన , సాంకేతిక పరమైన , సంస్థ పరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి , అమలు దీని విధులుగా ఈ సంస్థకు అప్పగించ బడ్డాయి.

యూనిక్ ఐడెంటిఫికేషన్ అధారిటి ఆఫ్ ఇండియా (UIDAI-భారతీయ ప్రత్యే క గుర్తింపు అధికారికత) కేంద్ర ప్రభుత్వం తదితర ఏజెన్సీలతో భాగస్వామిగా వ్యవహరిస్తూ నివాసులను నమోదు చేస్తుంది.అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలకు ,భాగస్వామ్య ఏజెన్సీలతో నమోదు చేసే సమయంలో బయోమెట్రిక్ (సంతకాలు,ఫొటోల) ప్రమాణాలు, జనాభా సేకరణ(demographic), పరికరాలకే పరిమితంకాకుండా మిగిలిన వాటికి కొన్ని ప్రమాణాలను నిర్ణయిస్తుంది.

బ్యాంకులు, మొబైల్ సర్వీస్ అందించే సంస్థలు మొదలైనవి తమ యొక్క కెవైసి పథకానికి అవసరమైన సమాచారాన్ని ఈ సంస్థ నుంచి పొంది వాటిని ఆమోదించవచ్చు. అంతేగాకుండా యూనిక్ ఐడెంటిఫికేషన్ అధారిటి ఆఫ్ ఇండియా (UIDAI-భారతీయ ప్రత్యే క గుర్తింపు అధికారికత) సంస్థ బ్యాంకులు, మొబైల్ సర్వీస్ అందించే సంస్థల వంటి తమ సంస్థ యొక్క వివిధ రకాల భాగస్వాములకు పిన్(PIN) మరియు డైనమిక్ పిన్ (dynamic PIN) యుఐడి ఉపయోగించే (బయోమెట్రిక్) వ్యక్తుల సంతకాలు,ఫొటోలు నమోదు చేసి జీవిత కాలపు చెల్లుబాటు కల్పిస్తుంది.

**భారత జాతీయ చెల్లింపుల సంస్థ(National Payments Corporation of India-NPCI)**

కంపెనీల చట్టం పరిధిలోని సెక్షన్(నిబంధన) 25 కింద ఈ భారత జాతీయ చెల్లింపుల సంస్థ ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ తన సభ్యులైన అన్ని బ్యాంకులు, వాటి ఖాతాదారులకు ఉపయోగించే లక్ష్యంతో ప్రస్తుతము అమలులో ఉన్న ధరల పట్టిక లో కొంత మేరకు ఎక్కువ ప్రమాణాలతో తక్కువ ఖర్చుతో చెల్లింపు సేవల సదుపాయాలను సమకూరుస్తుంది. వినియోగదారుల సౌకర్యం కోసం ఆన్ లైన్ బదిలీలు అప్పటికప్పుడు జరిపే చెల్లింపులు అయ్యేలాగా 24X7 (వారం రోజులు- 24 గంటలు) పూర్తి స్థాయి (రెమిటెన్స్ ) ప్రోసెసింగ్ సిస్టమ్ చెల్లింపుల విధాన ప్ర క్రియ(వ్యవస్థ) ను ఈ NPCI (భారత జాతీయ చెల్లింపుల సంస్థ) ఏర్పాటు చేసి

ప్రతిపాదనను రూపొందిస్తోంది. సమీప భవిష్యత్తులో ఇప్పుడున్న జాతీయ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్ వ్యవస్థ (National Electronic Fund Transfer-NEFT) కు బదులుగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ఈ NEFT వ్యవస్థను భారతీయ రిజర్వ్ బ్యాంకు బృందాల పద్ధతిలో నిర్వహిస్తోంది. ఇండియా మనీలైన్(ఐఎమ్ ఎల్ )వ్యవస్థగా పిలువబడే ఈ వ్యవస్థ NPCI (భారత జాతీయ చెల్లింపుల సంస్థ) ఏర్పాటు చేయబడి ప్రతిపాదించిన వ్యవస్థ అందుబాటులో వుంటుంది. డబ్బు పంపే , చెల్లించే బ్యాంకు నుంచి చేరవలసిన (benificiours) బ్యాంకుకు రియల్ టైమ్ ఫండ్స్ సౌకర్యం ద్వారా 24X7ఆధారంగా ఈ ఐఎమ్ ఎల్ వ్యవస్థలో నిర్వహిస్తారు. వివిధ రిటైల్ మరియు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అన్ని బ్యాంకుల వినియోగదారులకు సేవలు అందించబడతాయి. ఐఎమ్ ఎల్(IML) స్విచ్ ఏర్పాటు చేయడం వల్ల మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ , మైక్రో ఎటిఎమ్ లకు మొబైల్ పరికరాల ద్వారా చిన్న తరహా లావాదేవీలను నిర్వహించడంలో 24x7 రియల్ టైమ్ లకు చెలాయించే సామర్థ్యం కల్పించి ఎన్ పిసిఐ ముఖ్య భాగస్వామి అయింది.

**బ్యాంకులు :**

తమ వినియోగదారులకు బ్యాంకులు వివిధ రకాలైన ఆర్థిక సేవలనందిస్తాయి. ఎటువంటి జమ అవసరంలేని (no frills A/C)ఖాతాలను తెరవడం మరియు నిర్వహించడం వంటి ప్రస్తుత బాధ్యతను నిర్వహిస్తున్న ముఖ్యమైన పాత్రదారులు (భాగస్వాములు) ఈ ఆర్థిక సంస్థలే. అందువల్లనే మొబైల్ తో జోడించిన ఎటువంటి జమ అవసరంలేని (frillsA/C) ఖాతాలను తెరచి వాటిద్వారా మొబైల్ బ్యాంకింగ్ సేవలను ఈ సంస్థలు అందజేస్తాయి.ఈ పత్రంలో పేర్కొన్నశాఖలు లేని బ్యాంకింగ్ వ్యవస్థ రూపొందించే ప్రతిపాదనలో బ్యాంకింగ్ కార్యకలాపాలను బ్యాంకేతర సంస్థల ప్రారంభానికి అవకాశం కల్పి స్తున్నాయి. అందుచేత ఈ పత్రంలో ఉపయోగించిన బ్యాంకులు అన్న పదానికి బ్యాంకింగ్

సంస్థలు లేక వాటి యొక్క ప్రతినిధులు అని అర్థం చేసుకోవాలి. ఈ నిర్వచనంలో ఆర్ బిఐ చే బ్యాంకింగ్ సేవలందించేందుకు అధికారం పొందిన సంప్రదాయ బ్యాంకులు మాత్రమే కాకుండా చట్టప్రకారం బ్యాంకులుగా వ్యవహరించే అధికారం పొందిన సంస్థలు కూడా వస్తాయి.

**మొబైల్ సేవలనందించే సంస్థలు (ఎమ్ ఎస్ పి ఎస్) :**

మొబైల్ ఫోన్ల వినియోగదారులకు సేవలందించే సంస్థలను మొబైల్ సేవల సంస్థలని సంబోధిస్తారు. దేశంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోకి మొబైల్ ఫోన్ల వినియోగం అతి త్వరగా చొచ్చుకు పోయింది. తమ వినియోగదారులందరికీ ప్రాథమిక ఆర్థికసేవలందించే ఒక కొత్త విధానంలో ఈ సదుపాయాన్ని మొబైల్ సేవలనందించే సంస్థలు (ఎమ్ ఎస్ పిఎస్)

కల్పించడం వల్ల ఈ ఎమ్ ఎస్ పిలు కొత్త వ్యవస్థలో భాగ స్వాములవుతున్నాయి. తమకున్న పంపిణీ మరియు రిటైల్ సదుపాయాల ద్వారా మొబైల్ సేవలుగా ప్రాథమిక ఆర్థికసేవల యొక్క ఖాతాలలో జమలు చెల్లింపుల కార్యక్రమాలను అందించి నిర్వర్తించే అధికారం వీటికి అప్పగించబడింది.

**తపాలా శాఖ (డిపిఐ) :**

భారత దేశ నివాసులకు తపాలా మరియు ఆర్థిక సంబంధమైన సేవలను భారత తపాలా శాఖ అందిస్తోంది. ఈ శాఖకు ఉన్న అతి పెద్ద పంపిణీ వ్యవస్థ (The largest distribution net work) అయినటువంటి 1,55,000లకు పైగా తపాలా కార్యాలయాలతో అంటే సుమారు 89 శాతం గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయబడ్డాయి. ప్రాథమిక ఆర్థికసేవలనందించే అధికారం అప్పగించబడింది. వినియోగదారులకు తపాలా శాఖ ఇప్పటికే బ్యాంకింగ్ సేవలనందిస్తున్నందు వల్ల మొబైల్ జోడిలో నో ఫ్రి ల్స్ ఖాతా ద్వారా ప్రాథమిక ఆర్థికసేవలనందించడంలో ఈ శాఖ అతి ముఖ్యమైన లేదా చెప్పుకోదగ్గ పాత్ర పోషిస్తోంది.

**పౌరుడు** : ఈ మొత్తం వ్యవస్థలో అతి ముఖ్యమైన భాగస్వామి పౌరుడు. దేశంలో బ్యాంకింగ్ సదుపాయం పొందలేని పౌరులకు సంస్థాగత విధానం ద్వారా ప్రాథమిక ఆర్థికసేవలనందించేందుకు ఈ కొత్త వ్యవస్థ ఉపయోగపడ్తుంది. దేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి మరొక మారుమూల ప్రాంతాలకు ప్రస్తుతం అందించే ఆర్థిక సేవలకు చెల్లించే ధరల కంటే గరిష్టంగా తక్కువ ధరకు ఆ సేవలను ఆ ఖాతాల్లో జమలు, సొమ్ము బదిలీ, ఖాతా నుంచి సొమ్ము ఉపసంహరణ మొదలైనవి పౌరులకు ఈ వ్యవస్థలోఅందించే వెసులుబాటు ఉంది. ఈ పత్రంలో ఉపయోగించిన పౌరులనే పదం దేశంలోని పౌరులందరికి అందుబాటులోకి తేవడం కోసం ఈ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది.

**ప్రభుత్వం**

దేశ పౌరుల కోసం కేంద్ర ప్రభుత్వం అనేకమైన సంక్షేమ పథకాలను నిర్వహిస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ ఆర్ ఇజిఎస్ ) , జనని సురక్ష యోజన మొదలైనవి ఆ సంక్షేమ పథకాలలో కొన్ని. ఈ పథకాలలో భాగంగా పెద్ద మొత్తంలో డబ్బును ప్రజలకు అందించడం లేదా బదిలీ చేయడానికి మధ్యవర్తుల అవసరం, ప్రభుత్వానికి అయితే ఈ డబ్బు బదిలీ లో వివిధ రకాల సమస్యలు ఏర్పడుతున్నాయి. అవి యేమిటంటే డబ్బు బదిలీలో జాప్యం ,లొసుగులు (leakages -అవినీతి) పౌరులు తమకు బహుదూరంగా వున్న ప్రాంతాలకు వెళ్ళి (స్త్రీలు లేదా పురుషులు) డబ్బు సేకరించుకోవడం మొదలైనవి.మధ్య వర్తుల విధానం ద్వారా తమకందవలసిన లాభాలను నేరుగా పౌరులు సకాలంలో పొందేందుకు ఈ వ్యవస్థలో ప్రభుత్వం ముఖ్య భాగస్వామి అయ్యింది.

**భారత టెలికామ్ నియంత్రణ సంస్థ (Telecom regulatory authority of India- TRAI)**

దేశంలో సమాచారాన్ని ఫోన్ల ద్వారా అభివృద్ధిపరచే ఆరోగ్యకరమైన పోటీని ఆ రంగంలో ప్రోత్సహించే పరిస్థితిని పారదర్శకతతో , న్యాయబద్ధమైన విధానంలో అందించేందుకు ట్రాయ్ ఏర్పాటు చేయబడింది. బహిరంగ పోటీ మార్కెట్లో ప్రారంభమైన అనేక టెలిఫోన్ సంస్థలు వాటి సర్వీసులకు అవసరమైన నియంత్రణ,ఆదేశాలు , సూచనలు (నిర్దేశాలు ) రూపొందించి సరియైన దిశలో వాటిని అమలుపరచి దేశీయ సమాచార వ్యవస్థను ఏకత్రాటిపై నడిపించేందుకు భారత ప్రభుత్వ అధీన సంస్థయైన ట్రాయ్ కి బాధ్యత అప్పగించబడింది. మొబైల్ సమాచారాన్ని ఉపయోగించుకునే విషయంలో తగిన భద్రత,నాణ్యమైన ప్రమాణాలకవసరమైన నియంత్రణ కల్పించడంలో ట్రాయ్ ముఖ్య భాగస్వామిగా పేర్కొనాలి. పౌరులకు .మొబైల్ సేవలైన ఎస్ ఎమ్ ఎస్ (SMS-Short message service), యు ఎస్ ఎస్ డి (USSD), వాయిస్ కాల్స్ మొదలైన ముఖ్యమైన ప్రాథమిక ఆర్థిక సేవలను మొబై ల్ ఫోన్ల ద్వారా అందించడంలో అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేయకుండా ఈ ట్రాయ్ నియంత్రిస్తుంది.

5. **ప్రతిపాదించిన రూపకల్పన**

**5.1 మొబైల్ జోడింపు ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు (no frills)**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు సాధారణ నో ఫ్రిల్స్(no frills)బ్యాంకు ఖాతాల వంటివే. అయితే ఈ ఖాతాలను మొబై ల్ ఫోన్లను ఉపయోగించి నిర్వహిస్తారు.

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల యొక్క ముఖ్యమైన లక్షణాలు

i. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు తెరచునప్పుడు బ్యాంకులు నిర్ణయించిన నిబంధనలను వినియోగదారుడు పాటించాలి. ఈ నిబంధనలను కెవైసి నిబంధనలుగా బ్యాంకులు పేర్కొనబడి వాటిని వినియోగదారుడు పాటించాలి. ఈ నిబంధనలను యు ఐడిఎఐ, కెవైఆర్ కోసం ఏర్పాటు చేయడం వల్ల వాటి ఆధారంగా బ్యాంకులు. ఈ నిబంధనలను నిర్ణయించాయి. ప్రతి మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను బ్యాంకులు నిర్వహిస్తాయి.

ii. వినియోగదారుడు తాను నిర్వహించే వివిధ రకాల  వ్యాపార లావాదేవీలను కొనసాగించేందుకు ఒక ప్రాథమిక మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను  నిర్ణయించాలి (నియమించాలి).

iii. బ్యాంకులు సర్వీసుల కోసం మూడవ వ్యక్తిని నియమించుకోవచ్చు.(ఉదాహరణకు ప్రస్తుతం ఉన్న సంస్థలు బ్యాంకుల కోసం నోఫ్రిల్స్ ఖాతాలను నిర్వహిస్తున్నాయి). ఈ సంస్థలు బ్యాంకుల తరఫున మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను నిర్వహిస్తాయి.అయితే మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు ఆఖరి స్వంతదారు బ్యాంకులే అని గుర్తించాలి.

iv. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలో సొమ్ము నిల్వ చేయబడి ఉంటుందే తప్ప వినియోగదారుడు ఉపయోగించే ఫోన్ లో నిల్వ ఉంచబడదు.

v. తన ఖాతాలో సొమ్ము పొందేందుకు మొబై ల్ ఫోన్ ఉపయోగపడే సాధనం మాత్రమే.

vi. సెల్ ఫోన్  లేదా సిమ్ కార్డ్ పోయినప్పటికినీ ఖాతాలో ఎటువంటి నష్టం వాటిల్లదు.

vii. మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు బ్యాంకులోగల సాధారణ ఖాతాకు చెల్లించే వడ్డీవలె వడ్డీ చెల్లిస్తారు.

viii. మధ్యవర్తిత్వం నిర్వర్తించే సర్వీసు సంస్థ లు ప్రాథమిక వ్యాపార లావా దేవీలను స్వతంత్రంగా నిర్వహిస్తాయి (జమలు, అప్పులు, నగదు ఉపసంహరణలు, ఖాతాలో మిగిలి ఉన్న సొమ్ము గురించి ఆరా ,ఖాతాల్లో బదిలీలు మొదలైన  ప్రాథమిక లావాదేవీలు).

ix. అన్ని  లావాదేవీలు ఖచ్చితమైన(Real Time)కాలాన్ని ఆధారంగా నిర్వహిస్తారు.

x. ప్రతి యొక్క వ్యాపార లావాదేవీ మొత్తం విలువ(జమ/ఉపసంహరణ/బదిలీ) నెలకు 25 వేల రూపాయలు , రోజుకు 5 వేల రూపాయలుగా ఉంటుంది.

xi. అయితే  మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల కనీస బ్యాలెన్స్ సున్నా (Zero)గా ఉంటే చాలు.

xii. మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా లో సొమ్ము (బ్యాలెన్స్) 50 వేల రూపాయలకు మించి ఉన్నట్లయితే ఆ ఖాతాదారు ఆ బ్యాంకు  యొక్క సాధారణ ఖాతా కెవైసిగా గుర్తింపబడతాడు. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరిచేందుకు ఉపయోగపడే కెవైసి కంటే అధికంగా చెలామణి అవుతాడు.

xiii. ఒక సంవత్సరంలో మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా లో వ్యాపార లావాదేవీలో జమ అయిన సొమ్ము మొత్తం ఒక లక్ష రూపాయలకు మించి ఉన్నట్లయితే ఆ ఖాతాదారు ఆ బ్యాంకు యొక్క పూర్తి స్థాయి కెవైసిగా భావింపబడతాడు.

xiv. అక్రమ ధనార్జన (money laundering)ను అరికట్టేందుకు అపవాదు నివేదిక (Exception Report) ప్రవేశ పెట్టాల్సి వస్తే

a. 6 వరుస నెలల్లో ఖాతాలో మొత్తం సొమ్ముకు జమ అయిన అన్ని జమ లావాదేవీలు, వ్యక్తి నుంచి వ్యక్తికి వచ్చి చేరిన అన్ని బదిలీల సొమ్ము 1,40, 000 రూపాయలకు మించిన సందర్భంలో

b. మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలో మొత్తం సొమ్ము ఒక నెలలో లక్ష రూపాయలకు మించి ఉన్నట్లయితే (బ్యాంకు ఆ ఖాతాను కెవైసి గా గుర్తించిన తర్వాత)

c. ఒక ఖాతా లో నిర్వహించవలసిన లావాదేవీల పరిమితికి మించి లావాదేవీలు నిర్వహించినట్లయితే (ఒక వినియోగదరుడు ఒక విధమైన వ్యాపార లావాదేవీల్లో మొత్తం ఉంచవలసిన సొమ్ముకు నిర్ణయించిన పరిమితిని మించి ఉన్న సందర్భంలో)

xv. బ్యాంకు లావాదేవీల నిర్వహణలో ఆదేశించిన నిబంధనలకనుగుణంగా నిర్వహించవలసిన పాస్ బుక్, ప్రతీ లావాదేవీని ధృవపరచే ప్రింట్ అవుట్ ల ఉత్పత్తి మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు సంబంధించి సడలించవచ్చు. దీని కారణంగా లావాదేవీలకయ్యే ఖర్చును తగ్గించవచ్చు.ఇవన్నీ ఎలక్ట్రానిక్ పరికరం(కంప్యూటర్ మీద) వినియోగదారుని కోరిక(User request)మేరకు ప్రింట్ అవుట్ ఆన్ రిక్వె స్ట్ (print out on request) అనే మీట ద్వారా ప్రింట్ అవుట్ (print outs)లను పొందవచ్చు.

xvi. మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు మిగిలిన లక్షణాలన్నీ సాధారణ నో ఫ్రిల్స్ బ్యాంకు ఖాతాకు వున్నలక్షణాల లాగానే ఉంటాయి.

**గమనిక:** పైన పేర్కొన్న సొమ్ము పరిమితులకు అవసరమైన అంశాలు సూచనా ప్రాయమైనవి (5.1.10.5.1.16) అవసరమైన అంశాలపై ఆర్ బిఐ తుది నిర్ణయం గైకొంటుంది. కాలానుగుణంగా తగినన్నీ అవసరమైన నియంత్రించిన మార్గదర్శకాలను క్రమేపి ఆర్ బిఐ జారీ చేయవచ్చు.

ఈ వ్యవస్థలో ఖాతాదారులకు ఆర్థిక సేవలను అందించడంలో వ్యాపార ప్రతినిధులు(బిసిలు) వారి సబ్ ఏజెంట్లు తమ వద్ద కూడ ఆ ఖాతాలకు సమాంతరంగా ఖాతాలను నిర్వహించవసిన అవసరముంది.అయితే ఈ ఖాతాలు మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు కాకపోవడం చేత పైన పేర్కొన్న కొన్ని

నిబంధనలు (ఉదాహరణకు రోజువారీ/నెలవారీ లావాదేవీల పరిమితులు , అపవాదు నివేదికలు మొదలైనవి) వినియోగదారులకు మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు వర్తించేవి ఈ బిసి వారి సబ్ ఏజెంట్ల నో ఫ్రిల్స్ ఖాతాలకు వర్తించవు.

సరుకులు తదితర సేవలందించే సేవా సంస్థలు కూడా బిసిలు వారి సబ్ ఏజెంట్లు ఈ వ్యవస్థలో వారికి బకాయిపడిన చెల్లింపుల విషయంలో నిర్వహించే సాధారణ ఖాతాల వంటి ఖాతాలను తెరచి నిర్వహించుకోవచ్చు.(మొబై ల్ నెంబరు దానికి సంబంధించిన తదితరమైనవి) వినియోగదారుల మొబైల్ ఫోన్లకు తాము నిర్వహించే వ్యాపార లావాదేవీలను తెలియపరచుకునేందుకు సరుకులు తదితర సేవలందించే సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలు ఈ ఖాతాలను వినియోగించుకోవచ్చును.

**5.2. మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలపై అనుమతించే లావాదేవీల వివరాలు**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలో వినియోగదారుడు ఈ కింది వ్యాపార లావాదేవీలనునిర్వహించవచ్చు.

i. నిలువ విచారణ:

a. ఖాతాలో సొమ్ము గురించి వాకబు లేదా అతని సబ్ ఏజెంటు ద్వారా లేదా మొబైల్ ఫోన్ వినియోగం ద్వారా బ్యాలెన్స్ లెదా చివరగా నిర్వహించిన “ఎన్” లావాదేవీల గురించి తెలుసుకొనవచ్చు.

ii. నగదు జమల గురించి

a. వ్యాపార ప్రతినిధి (బిసి) లేదా అతని సబ్ ఏజెంటు ద్వారా కౌంటరు నుంచి తెలుసుకోవచ్చు.

b. అరువు ఖాతాదారు యొక్క మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా నుంచి

iii. మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు బదిలీ

a. ఒక సాధారణ బ్యాంకు ఖాతానుంచి ఒక మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు బదిలీ అయిన డబ్బు గురించి

b. వివిధ రకాలైన ప్రభుత్వ ఖాతాల కింద బ్యాంకుల యొక్క అరువు ఖాతా దారుల ఒక మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు బదిలీ అయిన చెల్లింపుల గురించి

iv. నగదు ఉపసంహరణ గురించి

a. బిసి లేదా అతని సబ్ ఏజెంట్ ద్వారా కౌంటర్ లో తెలుసుకోవచ్చును.

v. సొమ్ము బదలాయింపు గురించి

a. ఒక ఖాతా దారు నుంచి మరో ఖాతా దారుకు పరస్పరం మొబైల్ ఫోన్ వినియోగించి గాని బిసి లేదా అతని సబ్ ఏజెంట్ ద్వారా తెలుసుకోవచ్చు.

**c.** ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి అతను కొనుగోలు చేసిన సరుకులు లేదా పొందిన సేవలకు బదిలీ అయిన సొమ్ము గురించి

పైన పేర్కొన్న సేవలను పరిగ్రహించి ప్రాథమిక కనీస సేవలుగా మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు అందించితీరాలి. ఇవేకాక తమ సేవలను మరి కొన్నింటిని తమ ఇష్టానుసారం విస్తృతపరచి బ్యాంకులు అందించుకునే వీలుంది.

**5.(3) మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు తెరవడం గురించి**

బ్యాంకులు నిర్దేశిస్తూ జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ మొబై ల్ జోడిత ఖాతాలను తెరవాలి. ప్రస్తుతం అమలులో ఉన్న విధంగా , బ్యాంకులు తమ వినియోగదారులకు అందించే ప్రాథమిక ఆర్థిక సేవలను నిర్వహించే లాగా మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు తెరచేందుకు తమ వ్యాపార ప్రతినిధుల(బిజినెస్ కరస్పాండెంట్లు) సహాయాన్ని తమ ఇష్టానుసారంగా పొందే వీలు కల్పించబడింది. చేరుకునే సౌకర్యంలేని సుదూర ప్రాంతాల్లో బ్యాంకులు తమ కార్యకలాపాలను అమలు పరచే రీతిలో (scaleup) ఈ కింద పేర్కొన్న (పేరా 5.4 లో చూడండి) తమకు బదులుగా వ్యాపార ప్రతినిధుల(బిజినెస్ కరస్పాండెంట్లు) లేదా వారు నియమించిన సబ్ ఏజెంట్ల యంత్రాంగం (net work)ద్వారా కూడా కార్యకలాపాలను నిర్వహించుకోవచ్చు.కెవైసి (know your customer- మీ ఖాతాదారు గురించి తెలుసుకో) అంశంలోని మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకవసరమైన ఉమ్మడి తరహా (Template)నిబంధనలు సరళతరమైన రీతిలో రూపొందించుకునేందుకు ముఖ్యమైన భాగస్వాముల(Stakeholders)తో ఒక కమిటీని ఆర్ బిఐ

యేర్పాటు చేయవచ్చు. అయితే ఈ నిబంధనలు వాటికి సంబంధించిన తనిఖీ విధానాలను యుఐడిఎఐ రూపొందిస్తుంది. ఆ విధానాలు , అన్ని సేవా సంస్థలు ఆమోదించేలా ఉండాలి. ఇక్కడ ఒక అంశం గమనించవలసి ఉంది. అక్రమ ధనార్జన అరికట్టేందుకు రూపొందించిన చట్టం (Prevention of Money Laundering Act- PMLA)లోని నిబంధనలను సవరించేటందుకు ఆర్ బిఐ కేంద్ర రెవిన్యూ శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖలకు ఒక లేఖ వ్రాసింది. ఆ లేఖలో కెవైసి అంశం యొక్క చిన్నతరహా మొత్తాల కోసం ప్రత్యేక గుర్తింపు పత్రాన్ని(UID)విలువ గల ఒక అధికార పత్రంగా పేర్కొనాలని వ్రాసింది.

దేశంలోని ప్రత్యేక గుర్తింపు పత్ర(UID)సంఖ్యల నిర్వహణ వాయిదాపడుతుండడంవల్ల , మొబైల్ ఫోన్ కల్గి యున్న ఏ వినియోగదారుడైనా మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు తెరచుకునే వీలు ఉంది. బ్యాంకు శాఖకు నేరుగా వెళ్ళిగాని లేదా బిసి లేదా అతని సబ్ ఏజెంట్లలో ఏ ఒక్కరి వద్దకైనా వెళ్ళివినియోగదారుడు మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను తెరచుకోవచ్చును. బ్యాంకులో ఒకసారి మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరవబడినప్పుడు వినియోగదారుడు తనకందించిన మొబైల్ ఆధారిత పిన్(M -PIN) అని సంబోధిస్తారు.)ను ఉపయోగించి అతను లేదా ఆమె యొక్క మొబైల్ ఫోన్ ద్వారా తన ఆర్థిక లావాదేవీలను నేరుగా నిర్వహించుకోవచ్చును.యు ఐడిఎఐ సదుపాయం విధుల నిర్వహణ మొదలుపెట్టిన పిదప మరియు యుఐడి (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) లను ఉత్పాదించడం అయిన తర్వాత ,వినియోగదారుడు తాను ప్రారంభించే సమయంలో మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాయొక్క సంతకాలు, వేలిముద్రలు, ఫొటోలు, (బయోమెట్రిక్స్ ) మరియు తన ప్రత్యే క గుర్తింపు సంఖ్య ను సమర్పించాలి. నివాసుల నమోదు కోసం నివాసులకు సంబంధించిన బయోమెట్రిక్ మరియు కెవై ఆర్ (తమ వినియోగదారుల వివరాలు సేకరించేందుకు రిజిస్ట్రార్లను ప్రత్యేకంగా ఈ అంశం కోసం మూడవ పార్టీ (third party) సేవలను యుఐడిఎఐ పొందవచ్చును. ప్రతిపాదించిన ఈ ఏర్పాటు కోసం యుఐడిఎఐ తాను నియమించుకునే రిజిస్ట్రార్లతో వినియోగదారుల బయోమెట్రిక్ డేటా(వివరాల సేకరణలో యుఐడిఎఐ నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి రిజిస్ట్రార్ల సంతకాలతో ఒక ఒప్పందాన్ని రూపొందించుకోవాలి (envisages). యుఐడిఎఐచే రిజిస్ట్రార్లు గా నియమింపబడిన బ్యాంకులు కూడా ఒప్పందం కుదుర్చుకున్న నిబంధనల ప్రకారం కెవైసి బయోమెట్రిక్ విషయానికి సంబంధించిన లాంచనాలను పాటించవలసి ఉంటుంది. కాబట్టి వినియోగదారుడు తనకు సమీపంలోని బ్యాంకు శాఖతోగాని బిసి లేదా అతనిచే నియమింపబడిన సబ్ ఏజెంట్ తోగాని తాను తెరవబోయే మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా కోసం యుఐడిఎఐ సంస్థ యొక్క రిజిస్ట్రార్ల ద్వారా తాను ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యుఐడి) పొందియుండాలి.

యుఐడిఎఐ యంత్రాంగం లో రిజిష్ట్రారుగా బిసి లేదా అతని సబ్ ఏజెంట్ వ్యవహరిస్తున్నట్లయితే , వినియోగదారుడు ఆ బిసి లేదా అతని సబ్ ఏజెంట్ తో తన యుఐడి నమోదు మరియు మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరిచే వ్యవహారం చేపట్టవచ్చు.

**5.4. సబ్ ఏజెంట్ల వ్యవస్థతో వ్యాపార ప్రతినిధి పాత్ర**

బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహించే ప్రతి వ్యాపార ప్రతినిధి ఏదో ఒక బ్యాంకుతో సంబంధం కల్గి ఉండడం తప్పనిసరి పరిస్థితిగా మారడం వలన , బ్యాంకులకు న్న ప్రతి వ్యాపార ప్రతినిధి యొక్క పని నైపుణ్యంగా గుర్తించడం ,బిసిలను పెద్దసంఖ్యలో నిర్వహించడం బ్యాంకులకు కష్టతరంగా మారింది. దేశవ్యాప్తంగా క్రింది స్థాయి నుంచి ఎక్కడైనా సేవలనందించేందుకు తగినంతమంది బిసిలను నియమించే బ్యాంకుల సామర్ధ్యంపై ఈ ప్రతిపాదించిన వ్యవస్థ విజయం ఎక్కువగా (relies) ఆధారపడి ఉంది. ప్రస్తుతం వున్న యంత్రాంగంలో కింది స్థాయిలో నగదు నిర్వహణ కేంద్రాలకు తగినంతమంది బిసిలు లేని పరిస్థితిలో బ్యాంకులు ఉన్న కారణంగా ఈ సేవలపై ఆ ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ

పరిస్థితిలో(గ్రామ)కింది స్థాయిలో వినియోగదారునితో ముఖాముఖి(Interface)గా వ్యవహారించేందుకు అధికసంఖ్యలో సబ్ ఏజెంట్ల్ నియామకం జరపడంతో ఈ సబ్ ఏజెంట్ల యంత్రాంగం బిసిలకు సౌకర్యం కల్పిస్తోంది. మౌలిక ఆర్థికసేవలనందించడంలో బిసిల వ్యవస్థ త్వరితగతిన ఊపందుకోవడంలో (scale up) బ్యాంకులు సబ్ ఏజెంట్లతో కూడిన బిసిల వ్యవస్థను నియమిస్తోంది. లాభాలనాశించే (for profit) సంస్థాగతమైన కంపెనీలు బ్యాంకులకు బిసిలుగా వ్యవహరించేందుకు అనుమతించాలని ఐఎమ్ జి సిఫారస్ చేసింది. అయితే ప్రస్తుతం వున్న ఆర్ బిఐ మార్గదర్శకాలు ఈ వ్యవస్థను అనుమతించే వీలు లేదని ఐఎమ్ జి గుర్తించింది. అంతేగాక ఆర్ బిఐ ఇటువంటి వ్యవస్థకు అనుకూలంగా కూడ లేదని ఐఎమ్ జి గుర్తించింది.అయితే తాను యేర్పాటుచేయబోయే ఈ మాదిరి వ్యవస్థలో బిసిల వద్ద వినియోగదారుల ఖాతా సొమ్ము ఒక్క క్షణం కూడా భద్రపరిచే అవకాశం లేకపోవడం వలన బ్యాంకులు లాభాలనాశించే (for profit) సంస్థలను బిసిలుగా నియమించుకునే అనుమతి ఇవ్వాలని ఆర్ బి ఐ కి ఐఎమ్ జి సిఫారస్ చేసింది. కాబట్టి ఈ వ్యవస్థలో లాభాలనాశించే (for profit) సంస్థలు బిసిలుగా వ్యవహరించడం వల్ల బ్యాంకుల పాత్ర ఏ మాత్రం తగ్గిపోదని ఐఎమ్ జి భావిస్తోంది. సబ్ ఏజెంట్లతో కూడిన బిసి వ్యవస్థ పాత్ర , బాధ్యతలు మరియు లక్షణాలు ఈ కింద పేర్కొనబడ్డాయి.

i. తన సబ్ ఏజెంట్ల వ్యవస్థ(net work)ద్వారా మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవ డానికి బిసిలు ఒకటి లేక అంతకంటే ఎక్కువ బ్యాంకులతో సంబంధం కలిగి ఉండవచ్చు (అయితే బ్యాంకులచే అనుమతి పొందిన బిసిలచే నియమింపబడిన వ్యక్తులయిన సబ్ ఏజెంట్లు కెవైసి లాంచనాలను పూర్తి చేసేటప్పుడు(undertaking)తాము ఏ బ్యాంకు శాఖకు సంబంధించిన వారో ఆ బ్యాంకుకు మాత్రమే

సహకరించాలి. బిసిలకు చెందిన సబ్ ఏజెంట్లు అందరూ తాము ఏ బ్యాంకుకు సంబంధించిన వారోఆ బ్యాంకు పరిధిలోని ఖాతాల్లో నగదు జమలు , నగదు చెల్లింపుల కార్యకలాపాలు నిర్వహించవలసి ఉంటుంది.

ii. బ్యాంకులకు అవసరమైనటువంటి పేర్కొనబడిన ,నిర్దేశించిన ప్రమాణాలను పాటించే విషయంలో సబ్ ఏజెంట్లు చూపించవలసిన శ్రద్ధపై బ్యాంకులు సహకరించడం.

iii. ఈ ప్రతిపాదించిన వ్యవస్థ కింద సబ్ ఏజెంట్లు వ్యవహరించడంలో వారి పాత్రకవసరమైన శిక్షణ , వారి విధి నిర్వహణ పై పర్యవేక్షణ గురించి

iv. సబ్ ఏజెంట్లు నగదు నిర్వహణలో సదుపాయాలు కల్పించడం.

v. ఈ వ్యవస్థలో వ్యక్తులయినటువంటి సబ్ ఏజెంట్ల కార్యకలాపాలకు బిసిలు బాధ్యత వహించాలి. అయితే వినియోగదారులు మరియువ సబ్ ఏజెంట్లు నిర్వహించే అన్ని ఆర్థిక లావాదేవీల(జమలు,చెల్లింపులు,బదిలీలు)ను అప్పటికప్పుడే ప్రతిబింబిస్తాయి.

**vi.** ప్రచార, ప్రసార మాధ్యమాలు ప్రచారం ద్వారా ప్రజలలో మొబైల్ ఫోన్లు/యుఐడి(ప్రత్యేక గుర్తింపు పత్రం)ఉపయోగించి మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను ఉపయోగించడం అంశాన్ని అభివృద్ధిలోకి తేవడం.

vii. ఎక్కడ యుఐడిఐ కోసం కెవైఆర్ మ రియు బయోమెట్రిక్ లాంచనాలను నిర్వహించాలో అక్కడ రిజిస్ట్రార్ లకు అధికారంతో సహకరించడం, మరియు అదనంగా మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవడం గురించి

**5.5 మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల కోసం వ్యక్తిగత బిసిల పాత్ర (బిసిల సబ్ ఏజెంట్ల పాత్ర**

వినియోగదారులకవసరమయిన సేవలనందించడంలో వ్యక్తులయిన బిసిలు వారిచే నియమింపబడిన సబ్ ఏజెంట్లు అతి ముఖ్యమైన పాత్రను పోషిస్తారు.ఈ విషయంలో బిసిలు లేదా వారి సబ్ ఏజెంట్లు మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల నిర్వహణలో నిర్వహించే పాత్ర వారి బాధ్యతలు కింద పేర్కొనబడినవి.

i. బ్యాంకుల యొక్క నగదు జమలు /నగదు చెల్లింపుల కేంద్రాలు(outlets) నిర్వహిస్తాయి .

ii. ఎమ్ పిన్ (M-pin) లేదా బయోమెట్రిక్ ఆధారిత నగదు వ్యవహారాల రెండింటిని లేదా ఏ ఒక్కటైనా నిర్వహించడంలో సహాయమందిస్తాయి.

iii. కెవైసి కింద అవసరమైన లాంచనాలతో బ్యాంకు ఖాతాలను తెరవడం లో బిసిలు తాము ఏ బ్యాంకు చేత

iv. నియమించబడ్డారో ఆ బ్యాంకుకు సహకారమందిస్తారు.

v. బిసిలు, వారి సబ్ ఏజెంట్లు ఇతర బ్యాంకులకు సంబంధించిన వినియోగదారులకు అన్ని ప్రాథమిక ఆర్థిక సేవలనందించగలరు.అయితే ఖాతా తెరిచే సేవ మాత్రం వారు ఏ బ్యాంకుకు సంబంధించి విధులు నిర్వహిస్తున్నారో ఆ బ్యాంకుకు మాత్రమే నిర్వహించవలసి ఉంటుంది.

vi. వినియోగదారుడితో ముఖాముఖి (Interface) సంబంధం కల్గి ఉండడం చేత వినియోగదారునికి ఆర్థిక అవగాహన పెంపొందించడంలో చేయూతనందించే (handholding) పాత్ర పోషిస్తారు.

అన్ని విధాలైన ప్రాథమిక ఆర్థిక సేవలనందించడం లక్ష్యసాధనగా బిసి (నెట్ వర్క్) వ్యవస్థ ముందడుగు(scaleup)వేస్తుండగా బిసిలు, వారి సబ్ ఏజెంట్లు నిర్వహించే మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల విషయంలో ఆర్ బిఐ కింద పేర్కొన్న మార్గదర్శకా లను సవరించవచ్చు.

**i.** బిసిలేదా అతని సబ్ ఏజెంట్ తా ము నియమింపబ డిన బ్యాంకు యొక్క శాఖ ఆ 30 కిలోమీటర్ల దూరంలోపు ఉండాలన్న నిబంధనను ఏ బ్యాంకు యొక్క శాఖఆ 30 కిలోమీటర్ల దూరంలో లేని సందర్భంలో ఆనిబంధనను సడలించవచ్చు.

**ii.** బిసిలు గా వ్యవహరించేందుకు సంస్థలకు అనుమతి ఇచ్చినట్లయితే ఆ సంస్థలు బిసిలు గా ఒకటి అంతకంటే ఎక్కువ బ్యాంకులకు బిసిలు గా వ్యవహరించేందుకు అనుమతించవచ్చు. అయితే సబ్ ఏజెంట్లుగా వ్యవహరించేందుకు బ్యాంకులచే నియమింపబడిన వ్యక్తులువినియోగదారులతో ముఖాముఖి వ్యవహరించడం వలన వారు మాత్రము మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు తెరిపించే విషయంలో తాము ఏ బ్యాంకుకు సంబంధించిన వారో ఆ బ్యాంకుకు మాత్రమే విధులు నిర్వహించాలి . అటువంటి బ్యాంకును సబ్ ఏజెంట్ యొక్క స్పాన్స రింగ్ /హోల్డింగ్ బ్యాంకుగా అర్థం చేసుకోవాలి. ప్రతిపాదించిన (స్పాన్స రింగ్) బ్యాంకు/ యజమాని బ్యాంకు(హోల్డింగ్ బ్యాంకు).

**iii.** బిసిల యొక్క సబ్ ఏజెంట్లు అన్ని బ్యాంకులకు ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను కొనసాగించవచ్చు. (అయితే బ్యాంకు ఖాతా తెరవడం వ్యవహారం మినహాయించి) అయితే పైన పేర్కొన్న ఖాతా తెరవడం వ్యవహారం మాత్రం తనను నియమించిన బ్యాంకుకే నిర్వహించాలి మిగిలిన వ్యవహారాలన్ని సబ్ ఏజెంట్ గానిర్వహించుకోవడానికి ఏ నిబంధన వర్తించదు.

## 5.6. సౌకర్యాలు కల్పించే భాగస్వాములు(components)

**యుఐడిఎఐ(UIDAI)**నివాసుల యొక్క జన సంఖ్యను (demographic)మరియు వారి బయోమెట్రిక్ (వేలిముద్రలు, సంతకాలు, ఫొటోలు) వివరాలను నమోదు చేయడం , భద్రపరచడం,సదుపాయాలు కల్పించేందుకు యుఐడిఎఐ(UIDAI)ఏర్పాటు చేయడం జరిగింది.సర్వ వ్యాప్తంగా(ubiquitous)పద్ధతిలో మైక్రో(సూక్ష్మ)ఎటిఎమ్ లను యేర్పాటు చేసి వ్యక్తుల వేలి ముద్రలను మరియు స్వల్ప ధరతో ఖచ్చితమైన సమయపాలనతో రూపొందించిన అధికారపు గుర్తింపును ఈ యుఐడిఎఐ అందిస్తుంది. నివాసి యొక్క వ్యవహారాలు నిర్వహించే సందర్భంలో అతని వివరాలను ధృవీకరించడం కోసం ఈ సౌకర్యం అందరు భాగస్వాములకు(stakeholders)/ప్రతినిధి సంస్థలకు(agencies)కల్పిస్తారు .

**బ్యాంకులు** : వినియోగదారుల యొక్క అన్ని బ్యాంకు ఖాతాలను తమ యొక్క సామూహిక బ్యాంకింగ్ పరిష్కారాల వ్యవస్థ (core banking solutions) నిర్వహించడం ద్వారా బ్యాంకులు ఈ సేవలనందిస్తాయి. ఈ నమూనా వ్యవస్థలో మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల నిర్వహణలో ప్రతిపాదించి న నిక్షేప స్థానం repository)బ్యాంకులు రూపొందిస్తాయి. అంతేగాకుండా ప్రత్యామ్నాయంగా బ్యాంకులు తమచే అధికారికంగా నియమింపబడిన (third party) మూడవ పార్టీ ద్వారా మొబైల్ జోడిత ఖాతాలను ఔట్ సోర్సింగ్ ద్వారా నిర్వహించుకోవచ్చు.

**రెమిట్ (REMIT Switch-Real-Time micro Transactions) స్విచ్**

బిసిలు , బ్యాంకులు ( ఆర్థిక సంస్థలుఎఫ్ డిఎస్(FIS) మరియు INFAST)యుఐడిఎఐ, అక్కౌంట్స్ పట్టిక మరియు మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ల మధ్య నిర్వహింపబడుతున్న ఖచ్చితమైన సమయం సూచిస్తున్న ఆర్థిక లావాదేవీల నిర్వహణను ఒక కంప్యూటర్ లో నుండి సెంట్రల్ కంప్యూటర్ లో నిక్షిప్తమైన (interoperable)చెల్లింపుల మీద రెమిట్ స్విచ్(REMIT Switch) ఉపయోగించి తెలుసుకోవచ్చు.బ్యాంకులన్నింటిలో నిర్వహింపబడుతున్న అధిక సంఖ్యలో గల చిన్న మొత్తాల ఆర్థిక లావాదేవీల నిర్వహణ త క్కువ ఖర్చుతో అవసరమైనప్పుడు అందజేస్తుంది. ఈ విషయమై రెమిట్ ఇప్పటికే ప్రామాణిక బ్యాంకు ఆచారాలను లావాదేవీల భద్రత కోసం అమలు చేస్తుంది. ఇప్పటికే ఉపయోగిస్తున్న సదుపాయాల పోటీని తట్టుకునేందుకు పరిశ్రమలు వినియోగిస్తున్న ప్రామాణిక సమాచార ప్రమాణాలను అంటే ఐఎస్ఒ (ISO8583)8583లు వంటి వి ఉపయోగిస్తుంది.
వినియోగదారుని గుర్తింపును తనిఖీ చేసి అధికారికంగా ఆమోదించే యుఐడి సేవలతో చర్చించే సామర్ధ్యంతో రెమిట్ స్విచ్ (మీట) పనిచేస్తుంది. ఒకసారి వినియోగదారుని గుర్తింపు తనిఖీ చేయబడిన తర్వాత రెమిట్

స్విచ్ అక్కౌంట్ మేపర్ ను సంప్రదించే అవసరం కల్గుతుంది. దీని ద్వారా వినియోగదారుని ఖాతాను పొంది లావాదేవీలను నిర్వహించవచ్చు.

**రెమిట్ యొక్క మిగిలిన లక్షణాలు:**

- అన్ని లావాదేవీలను తెలియపరచే సాధనం(log)ను నిర్వహిస్తుంది.
- యుఐడిఎఐ(UIDAI)ధృవీకరణ కోసం ముఖాముఖి దానిని సంప్రదించే వ్యవహారం నిర్వహిస్తుంది.
- అక్కడ మేపర్ ( ఖాతాల పట్టికను సూచించే సాధనం)ను సంప్రదించి బ్యాంకు ఖాతాల వివరాలు తెలియజేస్తుంది.
- బ్యాంకులు/ఎమ్ సిపిలు/నియంత్రణ (MSPs&Regulatory)సంస్థలు /దర్యాప్తు(ఇంటెలిజెన్స్) సంస్థలుమొదలైన వాటికి దానంతటదే ప్రచురించిన పత్రాలు అందిస్తుంది.
- ప్రత్యేకించి యేర్పాటు చేసిన బ్యాంకు సర్వ ర్లు /ఇన్ ఫాస్ట్/తదితర ఆర్థిక సంస్థల సర్వ ర్లు ఎక్కడమొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను నిర్వహిస్తున్నాయో వాటి బ్యాంకులలోని పరస్పర ఖాతాల తీర్మానాలు/ఒప్పందాల వివరాలు అందించే సౌకర్యం కల్పిస్తుంది.

బ్యాంకులలో నిర్వహించే మొబైల్ ఆధారిత లావాదేవీల విషయంలో ఎన్ పిసిఐ(NPCI) ప్రస్తుతం ఏర్పరచిన ఐఎమ్ ఎల్ (IML- Switch )స్విచ్ రెమిట్ స్విచ్ లో అన్ని విషయాలను నిర్వహిస్తుంది. ఈ వ్యవస్థలో ఈ స్విచ్ అన్ని రకాల లావాదేవీలను మరింత వినియోగదారులకు ఉపకరించేలా నిర్వహిస్తుంది. ఎన్ పిసిఐ(NPCI) రూపొందిస్తున్న ఐఎమ్ ఎల్ (IML-Switch)స్వి చ్ ప్రస్తుతంఆర్ ఎఫ్ పి(RFP)స్థాయిలో ఉంది. ఈ స్విచ్ 2011 వ సంవత్సరం, మార్చి నెల నాటికి ఉపయోగంలోనికి వస్తుంది.

**అక్కౌంట్ మేపర్ :** అక్కౌంట్ మేపర్ అనేది మూడు అంశాలతో కూడిన ఒక పట్టిక , యుఐడి సంఖ్య, బ్యాంకు ఖాతా సంఖ్య,( ఈ సంఖ్యను నిర్వహించే బ్యాంకు) మరియు మొబైల్ ఫోన్ నంబరు (ఖాతాదారుకు మొబైల్ ఫోన్ ఉన్నట్లయితే)యుఐడి లేదా మొబైల్ సంఖ్య ఇచ్చినట్లయితే అక్కౌంట్ మేపర్ మొబై ల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా సంఖ్య ను తనకు చేర్చుకుని ఆ నంబరును ఇస్తుంది. అయితే ఒక్క బ్యాంకు ఖాతాకు జోడించిన మొబైల్ నంబర్లను ఈ అక్కౌంట్ మేపర్ ఆధారంగా మాత్రమే మేపింగ్ పట్టికలో చేర్చగల్గుతుంది. అక్కౌంట్ మేపర్ తో జోడించి రెమిట్(REMIT)ఒక ప్రత్యేక వినియోగదారు(అతనులేక ఆమె) యొక్క ధృవీకరించిన వివరాలను పొందుపరుస్తుంది.ఆ వివరాలను గోప్యంగా ఉంచిన విశ్వసనీయమైన సంస్థ ద్వారా అక్కౌంట్ మేపర్ అక్కౌంట్ వ్యవహారాలను నిర్వహిస్తుంది. ఆర్ బిఐ పర్యవేక్షణ కింద పనిచేసే మూడవ పార్టీలు లేదా ఎన్ పిసిఐ,ఎన్ ఎస్ డి ఎల్ వంటి సంస్థలు ఈ అక్కౌంట్ మేపర్ ను నిర్వహిస్తాయి. అయితే ఏ విషయంలో నైనా ఈ ఉమ్మడి సదుపాయాలనందించే భాగస్వామ్యులు- అక్కౌంట్ మేపర్, స్విచ్ లను మిగితా వాటితో జోడించవలసిన అవసరం ఉంది.అలాగ జోడించిన సంస్థలు ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా అవసరమైన సేవలనందించేట ట్లు యేర్పాటు చేయబడతాయి. పేర్కొనిన ఈ కార్యకలాపాలన్నీ ఆర్ బిఐ నియంత్రణలో ట్రాయ్ , డిఒటి మరియుడిఐటిల లో సంప్రదించి నిర్వహించ వలసి ఉంటుంది. అక్కౌంట్ మేపర్ ప్రక్రియ అభివృద్ధి చెందేంత వరకు మరియు కార్యకలాపాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యేవరకు ప్రత్యామ్నాయ

యంత్రాంగంగా ఈ విధులు నిర్వహించే భాగస్వాములు తమతో వినియోగదారుని యుఐడి సంఖ్య , మొబైల్ నెంబర్ మరియు , మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా వివరాలు జోడించి రూపొందించుకోవలసిన అవసరముంది. ఒక ప్రత్యేకించిన సర్వర్ ద్వారా ఈ వ్యవస్థ అందించే సేవల్లో భాగంగా మొబైల్ నంబర్ లేదా యుఐడి సంఖ్యలకు మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా విషయమై పట్టికలో పొందుపరచి అక్కౌంట్ మేపర్ పై సేవను దృశ్యమానంగా అందిస్తుంది.

**ఇన్ ఫాస్ట్ (INFAST-ఖాతాల యొక్క చిన్నతరహా లావాదేవీలను పరస్పర అవగాహన శైలిలో అందించే సదుపాయం)** మొబైల్ జోడిత ఖాతాలనురూపొందించడం మరియు నిర్వహించడం కోసం ఇన్ ఫాస్ట్ అనే అదనపు సౌకర్యం అందుబాటులోకి తేవడం జరిగింది. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను కేంద్రీకృతం చేయకుండా నిక్షిప్తపరచి చిన్నతరహా లావాదేవీల నిర్వహణ కోసం భాగస్వాములకు గరిష్ట ఖర్చుతో అ ధికంగా ఉపయోగించే విధంలో ఎక్కువ నిపుణతతో పొదుపుగా సేవలందించేందుకు సిబిఎస్ అనే వేగవంతమైన కొత్త విధానం అవసరం గురించి ఐఎమ్ జి చర్చించింది. ఇన్ ఫాస్ట్ రూపొందించడం వల్ల స్విచ్ ల సదుపాయం పై పడే ఒత్తిడి చెప్పుకోదగ్గ రీతిలో తగ్గించబడుతుంది. ఇన్ ఫాస్ట్ తన యొక్క లావాదేవీలను మాత్రమే నిర్వహించుకోవచ్చు.జమలు, చెల్లింపుల సేవలనందించే బ్యాంకుల యొక్క స్విచింగ్ వ్యవస్థను నిర్వహించవలసిన అవసరం ఉండదు. ఈ సదుపాయం వల్ల ఏ ఒక్క పార్టీ స్పందన (responsiveness) కరువైపోయినప్పటికీ లావాదేవీలు విఫలమయ్యే అవకాశాలు కనీస స్థాయిలో ఉంటాయి. ప్రత్యేకంగా ప్రాంతీయ స్థాయిలో బ్యాంకు వ్యవహారాలు నిర్వహించే చిన్న తరహా సహకార బ్యాంకులకు ఇన్ ఫాస్ట్ ఏర్పాటు చేసిన వ్యవస్థ సేవలనందిస్తుంది. ఆర్థిక సాయం పొందలేని లబ్ధిదారులకు (disadvantaged sections) ఆర్థిక సేవలందించే లక్ష్యంగా ఏర్పాటు చేయబడిన బ్యాంకులు కేంద్రీకృతమైన సిబిఎస్ వ్యవస్థ నెలకొల్పుకునేందుకు అవసరమైన నిధులు పెట్టుబడిగా పెట్టలేకపోవడంతో ఈ సదుపాయం ఇన్ ఫాస్ట్ ఏర్పాటు చేసుకుంటాయి.అయితే ఇటువంటి బ్యాంకులు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవస్థకు అనుబంధంగా ఆర్థిక సేవలందించే స్థాయిలో అధికారం కల్గి ఉంటాయి.ఆ ర్ బిఐ పర్యవేక్షణ క్రింద ఈ వ్యవస్థలో పాల్గొనే అన్ని బ్యాంకుల తరఫున సేవలందించే థర్డ్ పార్టీ సర్వీస్ లుగా స్వతంత్రంగా వ్యవహరించే సంస్థలు లేదా ఎన్ ఎస్ డి ఎల్ లేదా ఎన్ పిసిఐ వంటి సంస్థలు ఈ ఇన్ ఫాస్ట్ ను రూపొందించి నిర్వహిస్తాయి. ఈ నివేదికలో రూపొందించిన మైక్రో ఎటిఎమ్ /మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ వంటి సర్వీసుల ద్వారా సాంకేతికపరమైన పరిష్కారాలు అందించడమే కాక భవిష్యత్తులో నిర్వహించే ఆర్థిక లావాదేవీలకు ఉత్పన్నమయ్యే మరే ఇతర సాంకేతిక పరిష్కారాలను కూడ అందించవచ్చు. అన్ని బ్యాంకులు ఒకే ఇన్ ఫాస్ట్ నిక్షిప్త కేంద్రాన్ని ఉపయోగించుకోవడంలో పాలుపంచుకోవడం శ్రేష్టమైన వయితే ఈ వ్యవస్థ కింద ఏర్పాటు చేసే అధునాతన సాధనాల ప్రక్రియ (architecture) ఇటువంటి ఎన్నో నిక్షిప్త కేంద్రాలను రూపొందించి పరస్పరం ఉపయోగించుకునే వీలు కల్గుతుంది. ప్రస్తుత ఆర్ బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు ఔట్ సోర్సింగ్ విధానం ఉపయోగించుకుని తాము అందించే ఆర్థిక సేవలకోసం సంబంధించిన వివరాలు కార్యాలయ నిర్వహణకు సంబంధించిన వ్యవహారాలకు అనుమతి పొందాయి. ఖాతాల నిర్వహణలో అనుమతించ బడిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థతో పాటే ఆ ఖాతాలను త్వరితగతిన (scalingup) నిర్వహించేందుకు సమాచార, సాంకేతిక సదుపాయాలను కూడా వినియోంచుకుని బ్యాంకుల మధ్యగల లావాదేవీలను పరిష్కరించుకునే వీలుంది.

అయితే ఈవిధానాన్ని బ్యాంకులు వినియోగదారుని వివరాలను గోప్యంగా ఉంచాలన్న ఆర్ బిఐ సూత్రాలు మరియు ఔట్ సోర్సింగ్ కు విధించిన మార్గదర్శకాలను పూర్తి స్థాయిలో పాటిస్తూ అమలు పరచాలి. .ల బ్ధిదారునకు చెల్లించే నిజసమయ(అసలు) లావాదేవీలను ఐఎమ్ జి సంస్థ చెల్లింపులు ప్రతిపాదిత వ్యవస్థ అనుమతిస్తుంది.

బ్యాంకుల అంతర్గత లావాదేవీల నిర్వహణ కోసం అవసరమైన విషయంపై సెంట్రల్ పేమెంట్ స్వి చ్ (REMIT Switch) ను ఉపయోగించి అంతర్గత లావాదేవీల ప్రారంభం మరియు ముగింపు (originating and termina ting) వ్యవహారాలను ఈ స్విచ్ ద్వారా తగ్గించుకునే వీలుంది.

బ్యాంకుల మధ్య నిక్షిప్త కేంద్రాల(shared repositories)ద్వారా సర్వీ సులను అందించడం విషయమై ఈ కింద ఇవ్వబడిన అంశాలు :

- మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను రూపొందించడం, నిర్వహించడం గురించి
    - వినియోగదారుని పేరు, చిరునామా, మొబైల్ ఫోన్ నెంబర, యుఐడి సంఖ్య, బ్యాంకు ఖాతా నెంబర్ వర్తమానం పంపించే భాష (messaging language) , ఏజెంట్ కోడ్ మొదలైనవి.
- ప్రస్తుతం అమలులో ఉన్న బ్యాంకుల నిబంధనలకనుసరించి అన్ని లావాదేవీలకు ఒక పెద్ద జాబితా(log) నిర్వహించడం
- అధిక విలువ కల్గిన వస్తువులు , సేవలనందించే సంస్థలు మరియు అటువంటి బిసిలు లేదా వారి సబ్ ఏజెంట్ల కోసం ప్రత్యేకమైన ఖాతాలను రూపొందించడం
- బ్యాంకులు నేరుగా బిసిలు లేదా వారి సబ్ ఏజెంట్ల ఖాతాలలోని బ్యాలెన్స్ సొమ్మును ఎప్పటికప్పుడు తెలియపరచేందుకు అనుమతి ఇవ్వడం
- ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకులు నేరుగా వినియోగదారుల అరువు ఖాతాల యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను రూపొందించేందుకు అనుమతి ఇవ్వడం

- మొబైల్ ఫోన్ నెంబర, యుఐడి సంఖ్య ఆధారంగా బ్యాంకు ఖాతాల వివరాలను పొందడం (లేదా సేకరించడం)
- బ్యాంకులకు /ఎమ్ ఎస్ పి లకు /నియంత్రణ సంస్థలకు /దర్యాప్తు సంస్థలకు స్వయంసిద్ధంగా ఇచ్చే(automated)నివేదికలు రూపొందించి అందించడం.
- బ్యాంకుల యొక్క కోడ్ బ్యాంకింగ్ పరిష్కారాల శాఖను సంప్రదించి(Interface)లావాదేవీలలో పాల్గొనే బ్యాంకుల యొక్క అంతర్గత లావాదేవీలను పరిష్కరించే సౌకర్యం కల్పించడం (Inter Bank Settlement facility)
    - బ్యాంకులకు తోడ్పడేందుకు వ్యక్తిగత ఖాతాల లావాదేవీల పిరియాడిక్ (మాసిక, త్రైమాసిక) నివేదికలందించడం
    - బ్యాంకుల యొక్క ఖాతాలను పర్యవేక్షించేందుకు ఆన్ లైన్ సౌకర్యాన్ని కల్పించడం గురించి

**మైక్రో ఎటిఎమ్**

వినియోగదారుల యొక్క నగదు జమలు, నగదు చెల్లింపులు, ఉపసంహరణ వివరాలను బిసిలకు అందించేందుకు వారి వద్ద లభించే చిన్న సాధనమే మైక్రో ఎటిఎమ్ . బయో మెట్రిక్ ( సంతకాలు, వేలిముద్రలు,ఫోటోల) ఆధారంగా ఖాతాదారుని గుర్తింపును నిర్ధారించే విధానం ఈ సాధనంలో నిక్షిప్తపరచి ఉండడంవల్ల దానిని ఉపయోగించి ఖాతాదారును ఆర్థిక లావాదేవీలను నిర్వహించవచ్చు బయో మెట్రిక్ ఎటిఎమ్ ఈ క్రింది సమర్థత కలిగివుంటుంది.

- మొబైల్ వ్యవస్థతో అనుసంధానము చేయబడటం (Networking connectivity):
- వేలి ముద్రలను సరిచూసే స్కానర్ ( బయోమెట్రిక్ విధానంలో నిర్ధారణ కొరకు మాత్రమే)
- ముద్రణా యంత్రము ( ప్రింటర్): (ఎట్టి పరిస్థితిలోను ముద్రించిన వివరాలు చెడిపోకుండా వుండే విధంలో ఉపయోగించే స్థిరమైన ఇంకు ద్వారా ) - స్పీకర్ (ఐచ్ఛికము) స్వరం ద్వారా వినిపించే సాధనం
- కీ ప్యాడ్ ద్వారా స్క్రీన్ పైన వివరించడం (ఐచ్ఛికము)
- అలాగే ఖాతాధారునికి స్వరం ద్వారా అతను అడిగే ప్రశ్నలకు సమాధానములను ఇవ్వడము ఉత్పత్తిదారు సాధనంలో రూపొందించివుంటే (Voice enabled IVR etc., provided by manufacturer)

మొబైల్ వ్యవస్థలో రెమిట్ స్విచ్ ను ఉపయోగించి దానికి అనుసంధానం చేయబడిన మైక్రో ఎటిఎమ్ ద్వారా అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను నిర్వహించుకోవచ్చు. ఈ వ్యవస్థ ఏర్పాటుకు ఇంకా యుఐడిఎఐ ( UIDAI) లో పనులు జరుగుతున్నాయి. బయోమెట్రిక్ విధానం ఆధారంగా నిర్వహించే ఆర్థిక లావాదేవీలకు ఉపయోగించే మైక్రో ఎటిఎమ్ విధానంలో అనుసరించవలసిన ప్రమాణాల విషయమై చర్యలు జరుగుచున్నాయి. వినియోగధారుని బయోమెట్రిక్ విధానం ద్వారా నిర్ధారణ చెయ్యడమే కాక అందుకు ప్రత్యామ్నాయంగా పిన్ (PIN) – వ్యక్తిగత గుర్తింపు సంఖ్య ఆధారంగా వినియోగదారుని నిర్ధారణ చేసే అదనపు సామర్థ్యాన్ని ఈ ఎటిఎమ్ ఆధారంగా రూపొందించేందుకు యుఐడి ప్రమాణాలు రూపొందిస్తుంది. మైక్రో ఎటిఎమ్ సాధనము వాడుకలో అమలు చేయవలసిన ప్రమాణాలను భారతీయ బ్యాంకుల సంఘం (IBA) బ్యాంకులలో సాంకేతిక పరిజ్ఞానము అభివృద్ధి చేసేందుకు దానిపై పరిశోధన గావించేందుకు ఏర్పడిన సంస్థ (IDRBT) మరియు యుఐడిఎఐ ( UIDAI) రూపొందించి త్వరలో విడుదల చేయనున్నాయి.

**మొబైల్ బ్యాంకింగ్ పి ఒ ఎస్**

మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ నివేదికలో పేర్కొన్న రీతిలో వినియోగదారునికి మౌలిక ఆర్థిక సేవలను అందించడంలో బిసిలకు సహకరించేందుకు వారి చేతికి ఇవ్వబడిన మొబైల్ ఫోన్ల ను మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ లంటారు. ఎమ్ – పిన్ ( మొబైల్ వ్యక్తిగత గుర్తింపు సంఖ్య) ఆధారంగా వినియోగదారుని నిర్ధారణ చేసి ఆర్థిక సేవలు అందించడానికి ఈ సాధన సౌకర్యం ఏర్పాటు చేయబడింది. అయితే ఈ సాధనం ఎమ్ పిన్ ద్వారానే ఉపయోగించాలి. మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ లు ఈ క్రింది సామర్థ్యాలు కలిగివుంటాయి.

- మొబైల్ వ్యవస్థతో అనుసంధానము చేయబడటం (Networking connectivity):
- ముద్రణా యంత్రము ( ప్రింటర్) (ఐచ్ఛికము)

- స్పీకర్ (ఐచ్ఛికము)

- అలాగే ఖాతాధారునికి స్వరం ద్వారా అతను అడిగే ప్రశ్నలకు సమాధానములను ఇవ్వడము ఉత్పత్తిదారు సాధనంలో రూపొందించివుంటే (Voice enabled IVR etc., provided by manufacturer)

అన్ని రకాల లావాదేవీలను నిర్వహించేందుకు మొబైల్ వ్యవస్థలో రిమిట్ స్విచ్ తో అనుసంధానము చేయబడి ఈ మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ లు వుంటాయి. మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ లకు ఏర్పరచవలసిన అవసరమైన నిబంధనల కోసం ఆర్ బిఐ, ట్రాయ్ మరియు డిఒటి సంస్థల యొక్క సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సిఫారసును ఐఎమ్ జి చేసింది. ఈ సంస్థల సభ్యులతో కూడిన కమిటి మొబైల్ బ్యాంకింగ్ పిఒలు, ఎమ్- పిన్ ఆధారంగా నిర్వహించే ఆర్థిక లావాదేవీల ప్రమాణాలను నిర్దేశిస్తారు.

5.7 **లావాదేవీల నిర్వహణ విధానం:**

వినియోగదారుడు తాను తెరచి నిర్వహించే మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను రెండు విధాలుగా నిర్వహించుకోవచ్చును.

a. తన మొబైల్ ఫోనులో కల మొబైల్ పిన్ ను ఉపయోగించి మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ ల ద్వారా

b. మైక్రో ఎటిఎమ్ లోని బయో మెట్రిక్ (వేలిముద్రలు) ఆధారంగా

పైన పేర్కొన్న రెండు విధులలో , మొదటి విధంలో వినియోగదారుడు మొబైల్ ఫోన్ కల్గి వుండి దానిని తనకు అనువైన రీతిలో ఉపయోగించుకుని మొబైల్ లావాదేవీలను నిర్వహించుకోవచ్చు. ఈ విధంలో ఎటిఎమ్ పరికరాలతో కూడిన మొబైల్ ఫోన్లు గల బిసినిగాని అతని ప్రతినిధిని గాని వినియోగదారుడు సంప్రదించి తన యొక్క నగదు జమలు, నగదు చెల్లింపు వ్యవహారాలు నిర్వహించుకోవచ్చు.ఈ లావాదేవీలన్నీ ఎమ్-పిన్ (మొబైల్ ఫోన్ వినియోగదారుని యొక్క గుర్తింపు సంఖ్య) నిర్ధారణ ఆధారంగా నిర్వహింపబడతాయి.

మొదటి విధానానికి ప్రత్యామ్నాయంగా రెండవ విధంలో వినియోగదారుడు తన యొక్క ఆర్థిక లావాదేవీలను మొబైల్ ఫోన్ ఉపయోగించి సులువుగా నిర్వహించుకోలేకపోయినా లేదా అతనికి మొబైల్ ఫోన్ సౌకర్యంలేకపోయినను ఆ వినియోగదారుడు మైక్రో ఎటిఎమ్ ను కల్గియున్న వ్యాపార ప్రతినిధి లేదా అతని సబ్ ఏజెంట్ ద్వారా బయోమెట్రిక్ పిన్ ఆధారిత నిర్ధారణ ద్వారా తన ఆర్థిక లావాదేవీలను నిర్వహించుకోవచ్చు.

మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ ల కింద ఎమ్-పిన్ ఆధారిత నిర్ధారణ తో పోలిస్తే మైక్రో ఎటిఎమ్ పిన్ ఆధారిత నిర్ధారణలో పూర్తిగా తేడా కన్పిస్తుంది. మైక్రో ఎటిఎమ్ విధానంలో యుఐడిఎఐ సంస్థ బయోమెట్రిక్ ఆధారిత నిర్ధారణతో పాటు అదనంగా వినియోగదారునికి మరో ప్రత్యామ్నాయంగా మైక్రో ఎటిఎమ్ పిన్ ను

కూడ జారీ చేస్తుంది. అయితే ప్రతిపాదిత మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ విధానంలో బ్యాంకులు ఎమ్-పిన్ ను నేరుగా జారీ చేస్తాయి. ఆఎమ్ -పిన్ ప్రతి యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు వేరుగా ఉంటుంది.

ఈ రెండు విధానాల్లోనూ వినియోగదారుడు తాను ఐదు ప్రాథమిక లావాదేవీలను నిర్వహించుకోవచ్చు. అవి యేమిటంటే :

a. ఖాతా తెరవడం

b. నగదు జమ

c. నగదు ఉపసంహరణ

d. నగదు బదిలీ

e. బ్యాలెన్స్ (ఖాతాలో మిగులు సొమ్ము) పై వాకబు చేయడం.

మొదటి విధానంలో మొబైల్ ఫోన్ ను ఎమ్ –పిన్ ను ఉపయోగించి మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ ల ద్వారా నగదు బదిలీ లావాదేవీలు , బ్యాలెన్స్ వాకబు లను వినియోగదారుడు ఆమె/అతను నేరుగా బ్యాంకును సంప్రదించి తెలుసుకోవచ్చు.ఈ విధానంలోబిసి సహాయం తీసుకోనక్కరలేదు. ఈ సూచించిన విధానమంతా పైన పేర్కొన్న ప్రతి యొక్క ఐదు లావాదేవీలను మొబైల్ ఆధారిత మరియు వేలిముద్రల ఆధారిత రెండు విధానాల్లో ఎలా నిర్వహించుకోవాలో అనుబంధం ఎ&బి ల లో ప్రత్యేకంగా ఇవ్వబడింది.

**5.8 ప్రభుత్వ చెల్లింపులు**

మధ్యవర్తుల ప్రమేయమును తగ్గించే రీతిలో భారత ప్రభుత్వం దేశ పౌరులకు తాను అందించే పథకాలలోని చెల్లింపులను నేరుగా అందింపజేస్తోంది. ఆ పథకాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ ఆర్ ఇజిబిఎస్) , జనని సురక్ష యోజన మొదలైనవి ఉన్నాయి. లబ్ధిదారుల ఖాతాలకు పథకాల యొక్క ప్రయోజనాల కోసం నగదు చెల్లింపులను నేరుగా చేసేందుకు నిర్ణయించింది. అయితే జనాభాలో అత్యధిక వర్గ ప్రజలకు బ్యాంకు ఖాతాలు లేకపోవడం తో ఈ పని ప్రభుత్వానికి చాల కష్టభూయిష్టంగా మారింది. ప్రభుత్వ పథకాల యొక్క ప్రయోజనాలను పొందేందుకు ప్రజలు బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు సిద్ధపడినా లబ్ధిదారుడు (అతడు/ఆమె) ఖాతా తెరిచే సమయంలో ఖాతాకు సంబంధంలేని ప్రయాణ ఖర్చు , కూలీ నష్టపోవడం వంటి ఆర్థిక ఇబ్బందులు చెప్పుకోదగ్గ రీతిలో ఉన్నాయి. తన యొక్క బ్యాంకు ఖాతా నుంచి తనకు వీలైనప్పుడు అతి తక్కువ ఖర్చుతో ప్రభుత్వపథకాల నుంచి పొందే చెల్లింపు ప్రయోజనాన్ని

పొందడంలో పౌరుడు అసమర్ధుడుగా మారడంతో బ్యాంకు ఖాతాలలో నేరుగా ప్రభుత్వ చెల్లింపు అమలు చేయడంలో ఆ ప్రక్రియ సమస్యలను ఎదుర్కొంటోంది. పేదవారికి తన పథకాల లబ్ధిని పూర్తిస్థాయిలో చేర్చే సమస్యనుఎదుర్కొనేందుకు ఆఖరి ప్రయత్నంగా ప్రభుత్వం పౌరుడు తన యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా నుంచి మొబైల్ ఫోన్ ను ఉపయోగించి ప్రభుత్వపథకాల చెల్లింపు లబ్ధిని ఎక్కడైనా ఏసమయంలో నైనా పొందే సామర్ధ్యంగల వెసులుబాటును కల్పిస్తోంది. ప్రభుత్వపథకాల చెల్లింపులు నేరుగా తన మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను , పథకాలను నిర్వహించే ప్రభుత్వ ఏజెన్సీ తో చేసుకోవాలి. దీని వల్ల ప్రభుత్వ ఏజెన్సీ వినియోగదారుని మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలోకి అతనికి పథకం ద్వారా చేకూరే ధన సాయాన్ని జమ చేసి ఆ సమాచారాన్ని వినియోగదారుని మొబైల్ ఫోన్ కు తన మొబైల్ ద్వారా అందిస్తుంది. ఆ తర్వాత ఆ పౌరుడు తన ఖాతాలోనికి బదిలీ అయిన సొమ్మును తీసుకునేందుకు తన మొబైల్ ఫోన్ ద్వారా వ్యాపార ప్రతినిధి లేదా అతని సబ్ ఏజెంట్ ను గాని సంప్రదిస్తాడు. అంటే ప్రభుత్వప్రతిపాదన మేరకు యుఐడి సంఖ్య /మొబైల్ నంబరు ద్వారా మాత్రమే తెలుసుకుని సొమ్మును లబ్ధిదారుల ఖాతా అక్కౌంట్ మేపర్ ఉపయోగించి బదిలీ చేస్తారు . మొబైల్ ఫోన్ మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలోకినగదు బదిలీని చేసేందుకు నమోదు చేసుకునే విధానాన్ని అనుబంధం- సి లో సూచించారు.

### 5.9 వినియోగదారుల సేవలు వారి పిర్యాదుల పరిష్కారం

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు అసలు యజమానులు బ్యాంకులే కాబట్టి, అందువల్ల అవి వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన సరైన యంత్రాంగాన్ని ఏర్పరచుకోవాలి. ఇందుకోసమై బ్యాంకులు ఇంతకు ముందుగానే సేవలకు తోడ్పడుతున్న వ్యాపార ప్రతినిధులు లేదా అతని సబ్ ఏజెంట్ల ను లేదా థర్డ్ పార్టీలనువినియోగించుకోవచ్చు. వినియోగదారుల పిర్యాదులు/ సమస్యలను బ్యాంకులు నిర్ణీత సమయంలో ఎంతవరకు పరిష్కరించాలో అన్న విషయమై పిర్యాదు పరిష్కార స్థాయిని వినియోగదారులకు తెలియజేయాలి.

**5.10. సేవలనందించడంలో వివిధ సంస్థల యొక్క పాత్ర**

ప్రాథమిక ఆర్థికసేవలనందించడంలో వివిధ రకాల సంస్థలు /భాగస్వాములు నిర్వహించే పాత్ర గురించి ఈ క్రింది పట్టికలో వివరించబడింది.

| సేవ | సంస్థ పాత్ర | అందించిన సేవలు |
|---|---|---|
| **మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరవడం** | బిసి/సబ్ ఏజెంట్ | వినియోగదారుల వివరాల సేకరణ (మొబైల్ ఫోన్ నెంబర్ ,యుఐడి, బయోమెట్రిక్ ,కెవైసి) మరియు బ్యాంకుతో సంప్రదింపులు. వినియోగదారుల ఇబ్బందులను పరిష్కరించడం |
| | బ్యాంకు | మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవడం,వాటిని నిర్వహించడం. వినియోగదారుల ఇబ్బందులను పరిష్కరించడం |
| | ఇన్ ఫ్రా స్ట్ | మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవడం,వాటిని నిర్వహించడం. వినియోగదారుల సమస్యలను పరిష్కరించ డం |
| | అక్కౌంట్ మేపర్ | మొబైల్ సంఖ్యతో జోడించిన వివరాలు(linking data)యుఐడి మరియు మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతావివరాలను భద్రపరచడం |
| | యుఐడిఎఐ | యుఐడి సంఖ్య కేటాయించడం నివాసధృవీకరణ సేవలు |
| | మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ | బిసిలు ,అక్కౌంట్ మేపర్ ,యుఐడిఎఐ,రెమిట్ బ్యాంకుల కు మధ్య సమాచారం, వర్తమానములు అందించే సేవలు |

| | | |
|---|---|---|
| | బిసి/సబ్ ఏజెంట్ | నగ దును నిర్వహించడం |
| | బ్యాంకు | అసలు లావాదేవీలను నిర్వహించడం, ఖాతా నిర్వహణ, ఖాతాదారుల సమస్యల పరిష్కారం, కాల్ సెంటర్ , బిసిలపై పర్యవేక్షణ, బిసి ఖాతాలను నేరుగా జమచేయడం ద్వారా వినియోగదారుల డిపాజిట్లను నిరంతర బ్యాంకింగ్ సేవల ద్వారాఅంగీకరించడం |
| | ఇన్ ఫాస్ట్ | అసలు లావాదేవీలను అమలు చేయడం , ఖాతా నిర్వహణ,, బ్యాంకుల మధ్య లావాదేవీల పరిష్కారం, వినియోగదారుల సమస్యల పరిష్కారం |
| **నగదు జమలు** | అక్కౌంట్ మేపర్ | మొబైల్ నెంబరు ద్వారా వివరాలను నమోదు చేసి భద్రత కల్పించడం, యుఐడి మరియు మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతావివరాలను భద్రపరచడం |
| | యుఐడిఎఐ | నివాసుల ధృవీకరణం |
| | రెమిట్ (REMIT)/ఎన్ పిసిఐ(NPCI) | సర్వీ సులు -బిసి ,అక్కౌంట్ మేపర్, యుఐడిఎఐ మరియుబ్యాంకు/ఇన్ ఫాస్ట్ ల మధ్య లావాదేవీలను జరపడం |
| | మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ | సమాచారం, వర్తమానములు అందించే సేవలను బిసిలు , అక్కౌంట్ మేపర్, యుఐడిఎఐ,రెమిట్ మరియుబ్యాంకు/ఇన్ ఫాస్ట్ ల మధ్య నిర్వహించడం |
| | బిసి/సబ్ ఏజెంట్ | బ్యాంకు, వినియోగదారుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు మొదలైన వాటి ద్వారా సమాచారం నెరపడం, నగదు నిర్వహణ |
| **నగదు ఉపసంహరణ** | బ్యాంకు | నిజమైన ఖాతాలను నిర్వహించడం ఖాతాల నిర్వహణ,వినియోగదారుల సమస్యల పరిష్కారం , కాల్ సెంటర్,బిసి పర్యవేక్షణ |
| | ఇన్ ఫా స్ట్ | నిజమైన ఖాతాలను నిర్వహించడం ఖాతాల నిర్వహణ, బ్యాంకుల మధ్య లావాదేవీల పరిష్కారం, |

| | | |
|---|---|---|
| | | వినియోగదారుల సమస్యల పరిష్కారం |
| | అక్కౌంట్ మేపర్ | మొబైల్ నెంబరుతో జోడించిన వివరాలను , యుఐడి మరియు మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతావివరాలను భద్రపరచడం |
| | యుఐడిఎఐ | నివాసుల ధృవీకరణ సేవలు |
| | రెమిట్ (REMIT)/ఎన్ పిసిఐ(NPCI) | బిసిలు , అక్కౌంట్ మేపర్, యుఐడిఎఐ మరియుబ్యాంకు/ఇనఫాస్ట్ ల మధ్య లావాదేవీలను కంప్యూటర్ ద్వారావివరించడం |
| | మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ | సమాచారాన్ని, వర్తమానములను బిసిలు , అక్కౌంట్ మేపర్, యుఐడిఎఐ,రెమిట్ మరియుబ్యాంకు/ఇన్ ఫాస్ట్ ల మధ్య అందించే సేవలు |
| **నగదు బదిలీ** | బిసి/సబ్ ఏజెంట్ | వినియోగదారుల బ్యాంకుల మధ్య సమాచార మార్పిడి |
| | బ్యాంకు | వాస్తవమైన లావాదేవీల అమలు, ఖాతాల నిర్వహణ,వినియోగదారుల సమస్యల పరిష్కారం , కాల్ సెంటర్ పర్యవేక్షణ |
| | ఇన్ ఫా స్ట్ | వాస్తవమైన లావాదేవీల అమలు, ఖాతాల నిర్వహణ , బ్యాంకుల మధ్య లావాదేవీల పరిష్కారం, వినియోగదారుల సమస్యల పరిష్కారం |
| | అక్కౌంట్ మేపర్ | మొబైల్ నెంబరుతో జోడించిన వివరాలను , యుఐడి మరియు మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతావివరాలను భద్రపరచడం |
| | యుఐడిఎఐ | నివాసుల ధృవీకరణ సేవలు |
| | మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ | సమాచారం, వర్తమానము అందించే సేవలను బిసిలు , అక్కౌంట్ మేపర్, యుఐడిఎఐ,రెమిట్ మరియుబ్యాంకు/ఇన్ ఫాస్ట్ ల మధ్య నెరపడం`` |
| | బిసి/సబ్ ఏజెంట్ | వినియోగదారుల బ్యాంకుల మధ్య సమాచారాన్ని అందించడం |
| | బ్యాంకు/ ఇన్ ఫా స్ట్ | వాస్తవమైన లావాదేవీల అమలు, ఖాతాల నిర్వహణ , వినియోగదారుల సమస్యల పరిష్కారం |

| | | |
|---|---|---|
| | | |
| | అక్కౌంట్ మేపర్ | మొబైల్ నెంబరుతో జోడించిన వివరాలను , యుఐడి మరియు మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతావివరాలను భద్రపరచడం |
| **మిగులు ఆరా** | యుఐడిఎఐ | నివాసుల ధృవీకరణ సేవలు |
| | రెమిట్ (REMIT)/ఎన్ పిసిఐ(NPCI) | బిసి ,అక్కౌంట్ మేపర్, యుఐడిఎఐ మరియుబ్యాంకు/ఇన్ ఫాస్ట్ ల మధ్య లావాదేవీలను అమలు చేయడం(enablerouting) |
| | మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ | బిసిలు , అక్కౌంట్ మేపర్, యుఐడిఎఐ,రెమిట్ మరియుబ్యాంకు/ఇన్ ఫాస్ట్ ల మధ్య సమాచారం, వర్తమానములు అందించే సేవలను సమాచారం, వర్తమానముల సేవలను అందించడం |

**గమనిక:** బ్యాంకులు, ఇన్ ఫాస్ట్(INFAST), వ్యాపార ప్రతినిధులు(బిసి) ల యొక్క ముఖ్యమైన విధి గ్రీవెన్స్ రీడ్రెసల్(grievance redressal- సాధక బాధకాలు లేదా ఇబ్బందులు, పిర్యాదులు, ఆరోపణల పరిష్కారం). అయితే బ్యాంకులు, ఇన్ ఫాస్ట్(INFAST), వ్యాపార ప్రతినిధులు(బిసి) ల మధ్య గ్రీవెన్స్ రీడ్రెసల్(grievance redressal)లో సేవలందించే అస లు యంత్రాంగం ఎలా ఉండాలి అని ఒక ఒప్పందం కుదుర్చుకోవాలి. ఇన్ ఫాస్ట్ అక్కౌంట్ల ను (back-aend) నిక్షిప్తపరచి అక్కౌంట్ల ను దృశ్యమానంగా అందిస్తే బ్యాంకులు లేదా వాటి బిసిలు సాంకేతికంగా వాటిని నిర్వహించేందుకు అభివృద్ధిపరచేందుకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలి. అంటే అక్కౌంట్లకు అవసరమైన చర్యలు , బిసిలకు శిక్షణ, ఇన్ ఫాస్ట్(INFAST)లో దరఖాస్తు చేయడం , బ్యాంకుల సర్వర్ల ద్వారా ముఖాముఖి(Interface) సమస్యలను పరిష్కరించడం, దరఖాస్తుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం నిర్వహించాలి.

వ్యాపార ప్రతినిధులు(బిసి) ఒక సంస్థ అయివున్న సందర్భంలో ఆ సంస్థ యొక్క సబ్ ఏజెంట్ల వ్యవస్థలో ఉద్యోగుల నియామకం ,వారిచే విధులు నిర్వహింపజేయడం, వారిపై పర్యవేక్షణ చేయాలి.

ఎమ్ ఎస్ పి(MSP- Mobile Service Providers)మొబైల్ సర్వీ స్ ప్రొవైడర్లు ఈ లావాదేవీల విషయంలో అసేవలనందించడానికే ప్రాముఖ్యత ఇవ్వాలి. ఈ వ్యవహారాలకయ్యే ఖర్చుల వసూలు ట్రాయ్ చే నియంత్రింపబడుతాయి. ఆ చార్జీలు అధికమైన లాభాలను ఆర్జించే విధంగా ఉండకుండా సమాచారాన్ని

భద్రంగా తగినంత ఖర్చుతో పోటీ మార్కెట్ ను తట్టుకునే విధంగా రూపొందించబడతాయి. ఈ సహకార సమాచార సేవలను అధిక రీతిలో అందించేందుకు మార్గదర్శకాలు రూపొందిస్తారు .

ఎమ్ ఎస్ పిలు(MSPs) అందించే అటువంటి సేవలకు వసూలు చేసే ధరలు ,వాటిని వసూలు చెయ్యడంలో ఏర్పడే సమస్యలను పరిష్క రించేందుకు ట్రాయ్ కృషి చేస్తుంది.

**5.11. లావాదేవీలకు రక్షణ కల్పించడం ఎలా?**

ఆర్థిక లావాదేవీల నిర్వహణలో మొబైల్ ఫో న్లు ఉపయోగించేందుకు ప్రతిపాదించడం వల్ల మొబైల్ వ్యవస్థ(net work) మీదుగా నిర్వహించే ఆర్థిక లావాదేవీలకు భద్రత కల్పించడం ముఖ్యమైన విధి అని గుర్తించాలి. ఆర్ బిఐ ఈ విషయమై సాంకేతిక పరిజ్ఞానం మరియు భద్రతా ప్రమాణాలు అనే కొన్ని ప్రమాణములను భారత దేశంలో మొబైల్ బ్యాంకింగ్ లావాదేవీలు వాటి నిర్వహణలో బ్యాంకులకు నిర్దేశించిన మార్గదర్శకాలను 2008వ సంవత్సరం అక్టోబర్ నెలలో వివరించింది. ఈ మార్గదర్శకాలు ప్రస్తుత అవసరాలకు సమంగా సరిపోయేలాగ ఉన్నాయి.

సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిర్వహించే ఆర్థిక లావాదేవీలతో అప్పటికప్పుడు బిసి ఖాతాలలో డెబిట్/క్రెడిట్ లను నమోదు చేయడం అవసరమైన చర్యగా చేపట్టాలి. అందువల్ల ఆర్థిక లావాదేవీల నిర్వహణ భద్రంగా ఉంచడమేగాక వాటి నిర్వహణలో పారదర్శకత ను కూడా పాటించడం అదనపు విధిగా గుర్తించాలి. అలాగే వ్యాపార ప్రతినిధితో వినియోగదారుడు ఆర్థిక లావాదేవీలను నిర్వహిస్తూ ఉండడం చేత బిసి విశ్వసనీయుడై ఉండాలి. ఆర్ బిఐ మార్గదర్శకాలలో బిసి విశ్వసనీయతపై తగినంత జాగ్రత్తలు నిర్దేశించింది.

**5.12. ఫీజుల వసూలు రెవిన్యూ(ఆదాయం) పంపిణీలో వివిధ భాగస్వాముల(సంస్థల) పాత్ర**

రెవిన్యూ(బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సేవల ద్వారా వ చ్చే ఆదాయం. ఈ విధానంలో రాబడి(రెవిన్యూ) పంపిణీ ఈ వ్యవస్థలో పాల్గొనే భాగ స్వాములందరూ లాభకరమైన రీతిలో పంచుకుని వ్యవస్థ మనుగడకు తోడ్పడాలి.ఈ సాంకేతిక వ్యవస్థలో పాల్గొనే భాగ స్వాములందరూ రెవిన్యూ పంచుకునే విధానానికి సిఫారసు చేసిన సూత్రాల పట్టిక ఈ కింద ఇవ్వబడింది.

| సేవలు/ సంస్థలు | ఖాతా తెరవడం | జమ | ఉపసంహరణ | బదిలీ చెల్లింపులు | బ్యాలెన్స్ ఆరా |
|---|---|---|---|---|---|
| బిసిలు , సబ్ ఏజెంట్ల వ్యవస్థ ద్వారా | మార్కెటింగ(వ్యాపారం) నిర్వహించినందుకైన కనీస పరిహారం మరియు నిర్వహణ ఖర్చులు | సబ్ ఏజెంట్ల నియామకం మరియు వారి నిర్వహణకయిన కనీస ఖర్చుకు పరిహారం, నగదు నిర్వహణ ఖర్చులు ఆర్థిక లావాదేవీల నిర్వహణలో అయిన శతశాతం వ్యయం సబ్ ఏజెంట్ల యొక్క కార్యకలాపాల్లో నగదు నిర్వహణ ఖర్చులు, అలాగే నగదును బ్యాంకు యొక్క మారుమూల ప్రాంతాలకు తరలించి బట్వాడా చేయడం | | | ఏమీలేదు |
| వ్యక్తిగత బిసిలు/, బిసిల సబ్ ఏజెంట్లు | కెవైసి కోసం చేసే నిర్వహణ ఖర్చులకయిన కనీస పరిహారం | నగదు నిర్వహణ ఖర్చులకు కనీస పరిహారం .ఇందులో అన్ని లావాదేవీల శతశాతం నిర్వహణక యిన ఖర్చులతో కలిపి బిసిలరిటైల్ కౌంటర్లలో నున్న నగదు అమలులో నగదు నిర్వహణ ఖర్చులకు బ్యాంకు యొక్క మారుమూల ప్రాంతాలలోని కార్యాలయాలకు నగదు సురక్షిత తరలింపు బట్వాడాకయిన ఖర్చులు. | | | లావాదేవీలు చేయడానికి అయ్యే ఖర్చులకయ్యే పరిహారం |
| బ్యాంకు | వడ్డీ ఆదాయం | | | | |
| సాంకేతిక పరిజ్ఞానం సేవలందించే సంస్థలు | సాంకేతిక పరిజ్ఞానం పరికరములు నెలకొల్పడం , వాటితో బ్యాంకులకు వచ్చే దరఖాస్తుల నిర్వహణ(front –end Applications), బిసిలకు శిక్షణ ,ఇన్ ఫాస్ట్ బ్యాంకు సర్వర్ల తో ముఖాముఖి సంప్రదింపుల అమలు ,దరఖాస్తులకు సంబంధించిన సమస్యలు, ఇబ్బందులను ముఖాముఖి సంప్రదింపుల ద్వారా | | | | |
| ఎమ్ ఎస్ పి(MSP) | అనుసంధానం చేయడం కోసం, దానిని నెలకొల్పడం , సేవలకయిన ఫీజును సేకరించడం, మొబైల్ ఆధారిత సమాచారం కోసం,ఆ సమాచార భద్రత కోసం మొదలైన చార్జీలు .అయితే ఈ చార్జీలు హోమ్ బిసిల వ్యవస్థ మరే ఇతరులు చెల్లించే చార్జీలతో ఎటువంటి భేదం కల్గి యుండరాదు. | | | | |

<table>
<tr><td>ఇన్ ఫాస్ట్<br>INFAST</td><td colspan="3">బ్యాంకుల నుంచి ఒపెక్స్ (opex) ను ఆ బ్యాంకులు నిర్వహించిన ఖాతాల సంఖ్య మరియు లావాదేవీల సంఖ్య అమలు ఆధారంగా నిర్ణయించడం.</td></tr>
<tr><td>రెమిట్/ఎన్ పిసిఐ(REMIT/NPCI)</td><td colspan="3">బ్యాంకుల నుంచి ఒపెక్స్ (opex) ను ఆ బ్యాంకులు అమలు చేసిన లావాదేవీల సంఖ్య ఆధారంగా నిర్ణయించడం.</td></tr>
<tr><td>అక్కౌంట్ మేపర్</td><td colspan="3">బ్యాంకుల నుంచి ఒపెక్స్ (opex) ను ఆ బ్యాంకులు అమలు చేసిన లావాదేవీల సంఖ్య ఆధారంగా నిర్ణయించడం.</td></tr>
<tr><td rowspan="2">యుఐడిఎఐ</td><td>బ్యాంకులు,ఎమ్ ఎస్ పిలు మొదలైన వాటి నుంచి ఫీజును వసూలు చేయడం(కెవైసిలో భాగంగా)</td><td rowspan="2">బ్యాంకుల నుంచి ధృవీకరణ సేవలకయిన చార్జ్ లను వ సూలు చేయవచ్చు</td><td></td></tr>
<tr><td>యుఐడి కోసం కె వైసి ల విషయంలో బ్యాంకులు,ఎమ్ ఎస్ పిలు అందించిన ప్రారంభ సేవలకు ఫీజును వసూలు చేయడం</td><td></td></tr>
</table>

ఈ వ్యవస్థ మొత్తం నుంచి పొందే రెవిన్యూ ప్రాథమిక పంపిణీ వనరులను పైన పేర్కొన్న పట్టిక (Matrix-అచ్చులను పోసే అచ్చు)ను చూచి ఈ క్రింది అవగాహనకు రావచ్చు

1. వినియోగదారుల బ్యాంకు జమలు ద్వారా వచ్చే రాబడి వడ్డీ . బ్యాంకులకు సాధారణ ఖాతాలపై వచ్చే వడ్డీకంటే ప్రీపెయిడ్ (ముందుగానే సొమ్ము చెల్లించే ) విధానంలో బిసిలు తమ వద్ద నిర్వహించే సమాంతర జమల లో నిర్వహించే వినియోగదారుల లావాదేవీలకవసరమైన పూర్తి భద్రత కల్పించడంలో వచ్చే రాబడి వడ్డీ మొత్తం మరీ అధికంగా (far greater interest) వుండాలి .

2. పైన పేర్కొన్న ప్రాథమిక లావాదేవీల కోసం) నిర్వహించబోయే లావాదేవీల చార్జీలు బ్యాంకుల వద్ద నిర్వహించే వినియోగదారుల ఖాతాలకు నేరుగా మరల డెబిట్ (ఖర్చులకు జమ) చేయబడతాయి.

3.ఎమ్  ఎస్ పిలు అందించిన సమాచారంపై చార్జీలను నిర్ణయించి(levied) సేకరించబడతాయి. అధిక లాభాలను ఆర్జించకుండా తగినంత భద్రతతో సమాచారం అందించడంలో అయిన వ్యయాన్ని , పోటీ మార్కెట్ లోని పోటీదారులతో తట్టుకునే రీతిలో ఈ చార్జీలు ట్రాయ్ నియంత్రణలో చెల్లించవలసి ఉంటుంది.

కావున బిసిలు/సబ్ ఏజెండిట్లు/ ఇన్ ఫాస్ట్(INFAST) మరియు రెమిట్(REMIT) స్విచ్ ల క్రింద అందించబడిన సేవలకు పరిహారాన్ని రెవిన్యూలోని 1 నుంచి 3 వరకు పేర్కొనబడిన రీతిలో చెల్లించవలసిన  అవసరంలేదు. బ్యాంకులు, ఎమ్ ఎస్ పిలు ప్రస్తుతం తమకున్న మౌలిక సదుపాయాలతో ఎటువంటి కొత్త వ్యవస్థలు, విధానాలు రూపొందించకుండా పేద వారికి తమ ఆఖరి ప్రయత్నంగా తమ అంతర్గత (intrinsic)సదుపాయాలతో అందించే సేవలపై వచ్చే రాబడిని రాబడి రెవిన్యూగా నిర్ణయించాలి. బ్యాంకు సౌకర్యం లేనివారికి అందించే ఆర్థిక సేవలలో కీలకమైన వ్యక్తుల సేవలకు తగినంత పారితోషకం అందించాలని గమనించాలి. కార్యక్రమాలనిర్వహణలో తమకు వచ్చే రాబడి(incremental revenues)లో తగినంత పరిహారం చెల్లించకపోతే ప్రతిపాదించిన  ఈ వ్యవస్థ సాధించవలసిన ఫలితాలను సాధించలేదు. అందుచేతనే లాభాలనాశించే (for profit)కార్పొరేట్ సంస్థలను కూడా బిసి (వ్యాపార ప్రతినిధులు) గా నియమించుకోవచ్చని సిఫారసు చేయడం ఒక కారణం. ఈ వ్యవస్థను అమలుపరచడంలో సంబంధం వున్న ప్రతియొక్క పాత్రధారికి పరిహారం చెల్లించడం పై ఈ మొత్తాన్ని సూచించారు. ఈ వ్యవస్థ కింద పూర్తి స్థాయి కార్యకలాపాలు, లావాదేవీలు నిర్వహించే పాత్రదారులు(players) పెట్టబోయే ఖర్చులు దృష్టిలో ఉంచుకుని ఈ పరిహారం మొత్తాన్ని అనుబంధం (ఇ) లో పేర్కొన్నారు. ఈ వ్యవస్థ ప్రారంభించే సమయంలో సూత్రాల ఆధారంగా లావాదేవీలకు వసూలు చేసే రుసుము యొక్క ప్రాథమిక అంచనా , దానిని పంపిణీ (apportionment) నిర్ణయిస్తారు .

ఇంకా చెప్పాలంటే ఈ వ్యవస్థ కింద నిర్వహించే కార్యకలాపాలలోని నిజాయితీ (fairplay) మరియు విశ్వసనీయత కనబడేలా డిఒటి,ఎమ్ ఒఆర్ డి , యుఐడిఎఐ , డిఐటి మరి కొంత మందిలో నుంచి అవసరమైన ప్రాతినిధ్యంలో ఒక కమిటీ ని ఆర్ బిఐ  ఏర్పాటు చేయవచ్చని సిఫారసు చేయబడింది.

ఈ కార్యకలాపాలు భాగస్వాములందరికీ వర్తింపజేయాలి తప్ప కొంతమంది లేదా ఒక భాగస్వాముల బృందానికి కాని లేదా ఒక భాగస్వామికిగాని అనుకూలంగా వర్తింప చేయకూడదు.

ఈ కమిటీ తనకు అందిన అనుభవ పూర్వకమైన(అమలు చేయడంలో) వచ్చిన సమాచారం ఆధారంగా

కాలానుగుణంగా (time to time) ఈ వ్యవస్థ కింద వ్యవహారాలు నిర్వహిస్తున్న వివిధ భాగస్వాములకు చెల్లించే లావాదేవీల ఫీజును సమీక్షించి సవరిస్తుంది.

5.13. ప్రస్తుతం తాత్కాలికంగా పనిచేసే వ్యవస్థ కొత్తగా పాలుపంచుకునే సదుపాయాల కల్పన చేయడం

i. ఈ వ్యవస్థలో ఇంతకు ముందు పేర్కొన్నట్లు భాగస్వాముల పాత్ర అంతా మౌలిక సదుపాయాల కల్పన రూపొందేంతవరకు , అది అమలులోకి వచ్చేంతవరకు మొబైల్ ఫోన్లు ఉపయోగించి పౌరులు ప్రాథమిక ఆర్థిక సేవలు పొందేందుకు ప్రస్తుతం తాత్కాలికంగా వున్న వ్యవస్థను వాడుకోవలసిన అవసరముంది. ప్రాతిపదిక వ్యవస్థ కింద ఈ తాత్కాలిక సదుపాయం కూడా సులువుగా సర్వత్రా పరస్పర లావాదేవీలను (ubiquitous interoperable) నిర్వహించేందుకు ఉపయోగపడాల్సిన అవసరం ఉంది. ఈ తాత్కాలిక సౌకర్యం అమలులోకి తెచ్చి అభివృద్ధి పరచేందుకు ఏ ఏజెన్సీలపై ఆధారపడాల్సిన పరిస్థితి తయారవకుండా కొన్ని మార్పులను చేయాల్సి ఉంది. ఈ తాత్కాలిక యంత్రాంగానికి చిన్న సవరణలు చేసి ప్రస్తుత విధానానికి అధికారం ఇవ్వగల్గితే మాత్రం ఈ యంత్రాంగం సర్వత్రా పరస్పర పరిష్కారాలను నిర్వహించగల సామర్థ్యం కల్గి వుంటుంది. ఈ మధ్యంతర సమయంలో బ్యాంకులు ఈ కింద పేర్కొన్న అంశాలను నిర్వహించేందుకు అనుమంతించాలి.

ప్రస్తుతం వున్న ఆర్ బిఐ మార్గదర్శకాలననుసరించి ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు లేదా మొబైల్ జోడితఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల కోసం జారీ చేసిన నిబంధనలు మార్గదర్శకాలు (పేరా 5.3) లో పేర్కొన్నట్లు మొబైల్ ఫో న్లపై(సాధనాల) ఉపయోగించి తెరిచే , మొబైల్ జోడిత (ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ) ఖాతాలు , వాటి తెరిచే విధానాలను పాటించాలి.

ii. మొబైల్ విధానాల ద్వారా ఇప్పటికే తెరచిన ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలపై ప్రాథమిక ఆర్థిక సేవలను అందించాలి.

iii. మొబైల్ ఫోన్లు అందించే ఇటువంటి సేవలపై వినియోగదారుల నుంచి తగినంత రీతిలో ఫీజును వసూలు చేయాలి.

iv. ప్రారంభ సేవలు అయినటువంటి వాటికి అనుసంధానం చేయడం మరియు భద్ర త కల్గిన మొబైల్ ఆధారిత సమాచారం వంటి వాటిని మిగిలిన భాగస్వాములతో కలిసి వినియోగదారులకు అందించే సేవలలో పొందే పరిహారం (ఫీజులో భాగం) లో భాగం పొందడంలో తాము చేసిన వ్యయం , ఖాతాలు

తెరవడం, నిర్వహించడం , అనుసంధానం చేయడం మరియు నగదు నిర్వహించడంలో తమ వంతు తీసుకోవచ్చు. అయితే ఈ వ్యవస్థ యొక్క అమలు(operationalisation) పనిచేసే ప్రక్రియ భాగస్వాములందరూ విజయం ( సత్ఫలితాలు) సాధించే రీతిలో ఉండేలాగా రూపొందించాలి.

v. కింది స్థాయిలో (గ్రామ) వినియోగదారులతో నేరుగా ( ముఖాముఖి) సంప్రదించే వీలున్న సబ్ ఏజెంట్ల వ్యవస్థలోని నియామకాలకు బిసి(వ్యాపార ప్రతినిధులు)లుగా లాభాలనాశించే (for profit)కార్పొరేట్ సంస్థలను నియమించుకోవాలి.

vi. బ్యాంకులతో భాగస్వాములైన బ్యాంకులు ఔట్ సోర్సింగ్ భాగస్వాములను మరియు ఆర్థిక సంస్థలు , తపాలా కార్యాలయాలు , ఎమ్ ఎస్ పిలు మొదలైన వారు అందించే సెవల యొక్క(closed system) వ్యవస్థను నిలిపివేసేంతవరకు కొత్తగా ఏర్పాటు చేయబోయే(shared infra structure)మౌలిక సదుపాయాలు పంచుకునే పరస్పర సమాచార నిర్వహణ రెమిట్(REMIT),ఇన్ ఫాస్ట్ (INFAST), అక్కౌంట్ మేపర్(Account Mappers)ల వ్యవస్థ అమలులోకి వచ్చి విధులు నిర్వహించేంత వరకు ప్రస్తుత సౌకర్యాలను వినియోగించుకోవాలి.

vii. ప్రస్తుతం అమలులో ఉన్న ఔట్ సోర్సింగ్ సహకారం తో బ్యాంకులు ఔట్ సోర్సింగ్ భాగస్వాములతో తమ వద్ద నిర్వహిస్తున్న మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు ఆర్థిక సేవలనందించడంలో బ్యాంకులకు సహకారమందిస్తున్నాయి.

viii. వినియోగదారులకు వారి యొక్క మొబైల్ మెసేజ్ (Messages- వర్తమానాలు లేదా సమాచారం)లు అందించడం అలాగే ఎమ్ ఎస్ పిలతో ఒప్పందం కుదుర్చుకుని లేదా ఏ ఇతర విలువ కల్గిన సేవలందించే సంస్థలకు అధికారికంగా అనుసంధానం చేసి వినియోగదారుల కంప్యూటర్లకు వారి లావాదేవీలను పంపుకొనే సదుపాయం కల్పించడం

**లావాదేవీలను ఆచరించే విధానం**

తాత్కాలిక కాల వ్యవధి లో ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలన్నింటి మీద అందించే ప్రాథమిక ఆర్థిక సేవలు ఈ కింద పేర్కొనబడ్డాయి.

a) ఖాతాలు తెరవడం
b) నగదు జమ
c) నగదు చెల్లింపులు లేదా ఉపసంహరణ
d) నగదు బదిలీ

e) బ్యాలెన్స్ ఆరా

అనుబంధం (డి) లో తాత్కాలిక కాల వ్యవధిలో అందించే పైన చెప్పిన ఐదు సర్వీసులను అందించేందుకు అనుసరించవలసిన విధానం (indicative process)యొక్క వివరాలు వివరించబడ్డాయి.

**తాత్కాలిక స్థాయి నుంచి పూర్తి స్థాయి( End State)కి పట్టే సమయం**

ప్రతిపాదించిన వ్యవస్థ లేదా నమూనా క్రింద తాత్కాలిక కాల వ్యవధి అనేది ఒక మధ్యంతర మెట్టు (step) మాత్రమే. ఈ వ్యవధి తర్వాత పూర్తి స్థాయి సర్వత్రా పరస్పర సమాచరం అందించుకునే వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ ప్రసార విధానంలో భాగంగా , మధ్యంతరంగా వున్నా అన్ని కంప్యూటర్ విధానాలు ఉమ్మడి భాగస్వామ్య సదుపాయాల రూపకల్పన ద్వారా అప్పగించడం పరస్పర సమాచార యంత్రాంగానికి పంపించడం(migration) జరుగుతుంది.

రెమిట్(REMIT)/ అక్కౌంట్ మేపర్ లకు మధ్యంతర కాలంలో ప్రసారం చేయునప్పుడు ఈ క్రింది విధంగా వ్యవహరించాలి.

i. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల వివరాలు ,యుఐడి సంఖ్య మరియు మొబైల్ సంఖ్య వివరాలను బ్యాంకులు లేదా వాటి ఔట్ సోర్సింగ్ భాగస్వాములు(అంటే ఎమ్ ఎఫ్ ఐ మరియు ఇతర ఆర్థిక సంస్థలు( ఎఫ్ ఐఎస్(FIS)లేదా మూడవ పక్ష(third party) ఏజెన్సీలు )అక్కౌంట్ మేపర్ కు ప్రసారం చేయాలి.

ii. యుఐడి సంఖ్య కేటాయింపులు జరగని పక్షంలో ఆ యుఐడి సంఖ్య కేటాయింపు అయిన పిదప వాటిని బ్యాంకులు అక్కౌంట్ మేపర్ లో ఆనాటి నుంచి నమోదు చేయాల్సి వుంటుంది.

iii. బ్యాంకుల యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల వివరాలు (database) లేదా బ్యాంకుల యొక్క ఔట్ సోర్సింగ్ భాగస్వాములు( అంటే ఎమ్ ఎఫ్ ఐలు మరియు ఇతర ఆర్థిక సంస్థలు(FIS)లేదా మూడవ పక్ష(third party) ఏజెన్సీలు )లను రెమిట్ స్విచ్ తో అనుసంధానం చేయబడుతాయి.

ఇన్ ఫాస్ట్(INFAST) కు మధ్యంతర కాలంలో ప్రసారం చేయునప్పుడు ఈ విధంగా ఉండాలి.

i. ఇన్ ఫాస్ట్(INFAST) కు బ్యాంకులు లేదా ఔట్ సోర్సింగ్ భాగస్వాములు( అంటే ఎమ్ ఎఫ్ ఐలు మరియు ఇతర ఆర్థిక సంస్థలు(FIS)లేదా మూడవ పక్ష(third party) ఏజెన్సీలు తమ యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల వివరాలను (database) ప్రసారం చేయాల్సి వుంటుంది.

ii. ఇన్ ఫాస్ట్(INFAST) ను రెమిట్(REMIT) స్వి చ్ కు అనుసంధానం చేస్తారు.

## 6. సిఫారసులు

మంత్రిత్వ శాఖల ప్రతినిధుల బృందం (Inter Ministerial Group-IMG) ఈ కింది సిఫారసులను చేసింది

1 . బ్యాంకులు మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవాలి. ఈ ఖాతాలు రోజు వారీ, నెలవారీ లావాదేవీలను మాత్రమే నిర్వహించే పరిమితి కల్గి ఉంటాయి. బిసిలు లేదా వారి యొక్క సబ్ ఏజెంట్లు మైక్రో ఎటిఎమ్ లను ఉపయోగించి బయోమెట్రిక్ ఆధారిత వ్యవస్థ ద్వారా కాని మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ ల ద్వారా ఎమ్ –పిన్ (M-PIN) వ్యవస్థనుపయోగించి గాని ప్రాథమిక ఆర్థిక లావాదేవీలను ఈ ఖాతాలలో నిర్వహించుకోవచ్చు. ఈ వ్యవస్థలనుపయోగించి నిర్వహించే ఖాతాలలోని లావాదేవీలు ఏవీ అంటే నగదు జమలు, అరువు ఖాతాదారుల యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు , నగదు ఉపసంహరణ . ఒక ఖాతాదారుని నుంచి మరొక ఖాతాదారునకు బదిలీ , బ్యాలెన్స్ ఆరా మొదలైనవి.

2. సాంకేతిక పరిజ్ఞానం మరియు సురక్షిత ప్రమాణాలతో మొబైల్ బ్యాంకింగ్ ను నిర్వహించేందుకు ఆర్ బిఐ ప్రస్తుతం జారీ చేసిన మార్గదర్శకాలు. అదే విధంగా వ్యాపార ప్రతినిధులు(బిసిలకు) మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు అవసరమైన అధికారిక నిర్ధారణ మార్గదర్శకాలు వర్తిస్తాయి.

3. వాస్తవ సమయ లావాదేవీల విధానం , వ్యయాన్ని తగ్గించే రీతిలో నిర్వహించే పరస్పర ప్రసార విధానములను అవసరమై న ఉమ్మడి మౌలిక సదుపాయాల కల్పన ఈ కింది విధంగా ఉండాలి.

a. యుఐడి సంఖ్య , మొబైల్ సంఖ్య మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు మరియు అక్కౌంట్ మేపర్ తో వాటి మధ్య జత చేయాల్సి ఉంటుంది.

b. బిసిలు (లేదా వారి సబ్ ఏజెంట్లు ), బ్యాంకులు (లేదా వాటితో సంబంధం కల్గిన ఆర్థిక సంస్థలు ఎఫ్ ఐ ఎస్(FIS)మరియు వాటితో భాగస్వామ్యం కల్గిన ఔట్ సోర్సింగ్ సంస్థలు) ,యుఐడిఎఐ, అక్కౌంట్ మేపర్ మరియుమొబైల్ సర్వీసు ప్రొ వైడర్ ల మధ్య లావాదేవీలను నిర్వహించిన ఖచ్చిత సమయాన్నితెలియజేసే సౌకర్యం కోసం పరస్పరం ప్రసారం చేసుకునే కేంద్రీకృత చెల్లింపుల స్విచ్ ను ఏర్పాటు చేయాలి.

c. బ్యాంకుల తరఫున మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను రూపొందించి , నిర్వహించే స్వతంత్ర ప్రతిపత్తి గల మూడవ పక్ష(third party)పు సేవా సంస్థలు ఈ ఖాతాల నిర్వహణ లో పాల్గొనే బ్యాంకుల తరఫున వ్యవహారాలు నిర్వహించే సంస్థలు ఆ ఖాతాలను జాతీయ స్థాయిలో నిక్షిప్త పరచి అవసరమైనప్పుడు వాటిని పరస్పర ప్రసారంగా అందజేయాలి. బ్యాంకులు ఔట్ సోర్సింగ్ ద్వారా ఆర్థిక సేవలనందించేందుకు ఔట్ సోర్సింగ్ వివరాలు (data) విధానం మరియు బ్యాంకులకు అందించే కార్యాలయ వ్యవహారాల కోసం నియామకాలకై ఆర్ బిఐ అనుమతిస్తూ ప్రస్తుతం కొన్ని మార్గదర్శకాలను ఇచ్చింది. పైన పేర్కొన్న సూత్రాలననుసరించి తమకు అనుమతించిన ఔట్ సోర్సింగ్ ఏర్పాట్ల ద్వారా సాంకేతిక సమాచారం (ఐటి)మౌలిక సదుపాయాలను బ్యా6కులు యేర్పరచుకుని ఖాతాల యొక్క

నిర్వహణ వ్యవహారాలు వేగవంతంగా చేసుకుంటూ బ్యాంకుల మధ్య లావాదేవీల పరిష్కారం కూడా చేసుకునే సౌకర్యముంది. అయితే ఆర్ బిఐ మార్గదర్శకాల పరిధిలో వినియోగదారుల వివరాలను విశ్వసనీయంగా భద్రపరచగల్గి ఔట్ సోర్సింగ్ మార్గదర్శకాలను పూర్తిగా పాటించగల్గేలాగా బ్యాంకులు ఉండాలి.

4. తాత్కాలిక కాల వ్యవధిలో ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల కోసం ప్రస్తుతం అమలులో ఉన్న మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా బ్యాంకులు తాము తెరిచే మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు ఉండాలి. ప్రస్తుతం ఉన్న ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల పై మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల సర్వీసులు వర్తింపచేయాల్సి ఉంటుంది.పౌరులకు వారి మొబైల్ సాధనాలపై పిన్ ఆధారిత యంత్రాంగం ద్వారా ఈ మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను అందుబాటులోకి తేవాల్సి వుంటుంది

5. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల యొక్క కెవైసి అవసరాల కోసం ఈ వ్యవస్థలో పాల్గొనే భాగస్వాములతో ఉమ్మడి చట్టం(న్యాయ సూత్రాలు) సులువైన రీతిలో రూపొందించేందుకు ఆర్ బిఐ ఒక కమిటీని యేర్పాటు చేయవచ్చు. ఈ కమిటీని యుఐడిఎఐ రూపొందించిన నిబంధనలు తనిఖీ విధానంతో పాటు అన్ని సేవా సంస్థలు వ్యక్తులు భాగస్వాములుగా ఉండాలి. ఆ మార్గదర్శకాలు తుది రూపంలో అమలయ్యే వరకు ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు అవసరమైన కెవైసి నిబంధనలే ఈ మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు కూడా వర్తిస్తాయి.

6. ఎమ్ పిన్ (M-PIN) ఆధారిత మొబైల్ బ్యాంకింగ్ పిఓఎస్లకు ప్రమాణాలను నిర్ణయించేందుకు(lay)ఆర్ బిఐ, ట్రాయ్ మరియు డిఓటీల ప్రతినిధులతో ఒక కమిటీని యేర్పాటు చేయవచ్చు.

7. ఈ లావాదేవీల విషయంలో ఎమ్ ఎస్ పిలు ప్రాధాన్యతా వారీగా సర్వీసులను అందించాలి.ఎక్కువ లాభాలు(inordinate profits)పొందని రీతిలో సురక్షిత సమాచారం అందించడంలో చేసిన ఖర్చును పరిగణలోనికి తీసుకుని మార్కెట్ పోటీని దృష్టిలో పెట్టుకుని ట్రాయ్ వసూలు చేయవలసిన చార్జీలను నిర్ణయిస్తుంది. అనుబంధ సమాచార సేవలు(associated communlcation services) అధికరీతిలో అందించడంలో ట్రాయ్ (TRAI) కొన్ని మార్గదర్శకాలతో ఒక కమిటీని రూపొందించవచ్చు ఎమ్ ఎస్ పిలు అందించే అటువంటి సేవలకు ధరలు నిర్ణయించడం, అవి అందించడంలో ఉత్పన్నమయ్యే సమస్యలను ట్రాయ్ పరిష్కరించవలసి ఉంటుంది.

8. ఒకసారి ప్రభుత్వ ఏజెన్సీలతో లబ్ధి పొందేందుకు పౌరుడు తన మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను నమోదు చేసుకుంటే ప్రభుత్వం వివిధ పథకాలలో జరిపే చెల్లింపులను నేరుగా ఆ మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు జమ చేసేందుకు అవసరమైన అభివృద్ధి చర్యలు చేపట్టేందుకు ఐఎమ్ జి సిఫారసులు చేస్తుంది.

9. పేరా 5.12 లో పేర్కొన్నట్లు ఈ వ్యవస్థ లో పాల్గొనే అన్ని సంస్థలకు అందించే పరిహారం ప్రోత్సాహక రీతి ఆధారంగా ఉండేలాగ ,సత్ఫలితాలు ఇచ్చేలాగా ఉండాలి.

10. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు నిర్వహించే బిసిలు వారి సబ్ ఏజెంట్ల విషయంలో ఈ క్రింది మార్గదర్శకాలను ఆర్ బిఐ పునః సమీక్షించవచ్చు.

a. బిసి లేదా అతని సబ్ ఏజెంట్ తనను ప్రతిపాదించిన బ్యాంకు శాఖకు 30 కిలో మీటర్ల దూరంలో ఉండాలన్న నిబంధనను ఏ బ్యాంకు శాఖయైనను ఆ 30 కిలో మీటర్ల దూరంలో లేకపోయినచో నిబంధనను సడలించవచ్చు. బిసి నమూనా వ్యవస్థలో డిసిసి/ ఎస్ ఎల్ బిసి లయొక్క తీర్మానాలు ఆధారంగా ఆర్ బిఐ మార్గదర్శకాల కింద అటువంటి సడలింపులను నిర్వహించవచ్చని ఐఎమ్ జి తెల్పింది. అయితే డిసిసి/ ఎస్ఎల్ బిసి లు ఈ తీర్మానాలను బ్యాంకింగ్ సేవలు అందని ప్రాంతాలు లేదా ఎక్కువ ప్రాంతంలో చెదురుమదురుగానివసిస్తున్న జనాభా ఉండి వారికి బ్యాంకింగ్ సేవలు అందించడం తప్పనిసరి అయినప్పుడు అయినప్పటికినీజనాభాకు బ్యాంకులు అందుబాటులో లేని పరిస్థితులలో బిసిల యొక్క సేవలను దృష్టిలో ఉంచుకుని బ్యాంకుల కోరిక మేరకు ఈ నిబంధనలకు ప్రాధాన్యత కల్పిస్తూ సడలించవచ్చు. ప్రతీ పౌరునికి బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తేవడం జాతీయ ప్రాధాన్యతగా గుర్తించి పైన పేర్కొన్న 30 కిలోమీటర్ల దూరంలోనే బిసిలు ఉండాలన్న నిబంధనకు సాధారణ సడలింపునివ్వవచ్చు. అయితే ఆ 30 కిలోమీటర్ల దూరంలో ఏ బ్యాంకు యొక్క శాఖ ఉండరాదన్నది గుర్తించాలి.

b. వివిధ ప్రాంతాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకులకు బిసిలుగా అనుమతించబడిన సంస్థలు బిసిలుగా వ్యవహరించేందుకు అంగీకరిస్తారు. అయితే వినియోగదారునితో ముఖాముఖి సంబంధం కల్గి ఉండేలా బ్యాంకులచే నియమింపబడిన బిసిల యొక్క వ్యక్తిగత సబ్ ఏజెంట్లు మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు తెరిచేందుకు నియమింపబడి ఉంటే వారు ఆబ్యాంకుకు మాత్రమే విధులు నిర్వర్తించాలి. అటువంటి బిసిలు వారి సబ్ ఏజెంట్లను నియమించిన బ్యాంకులను ప్రతిపాదించిన (sponsoring) /యజమాని బ్యాంకు(holding) అని అంటారు.

c. బిసిల యొక్క సబ్ ఏజెంట్లు ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను (బ్యాంకు ఖాతా తెరవడం మాత్రమే తప్ప ) అన్ని బ్యాంకులకు ఎటువంటి పరిమితులు లేకుండా తమను నియమించిన బిసిలకు సబ్ ఏజెంట్లుగా అన్ని బ్యాంకింగ్ లావాదేవీలను అన్నిటికీ చేయవచ్చును.

11. లాభాలనాశించే (for profit) కార్పోరేట్ సంస్థలను బిసిలుగా బ్యాంకులు నియమించుకునేందుకు ఐఎమ్ జి(IMG) సిఫారసు చేసింది. అయితే ఆర్ బిఐ ప్రస్తుత మార్గదర్శక సూత్రాలు అటువంటి సదుపాయాన్ని అనుమతించలేదని ఐఎమ్ జి గుర్తించింది. అంతేగాక ఆర్ బిఐ ఆ మార్గదర్శక సూత్రాలను అనుమరతించేందుకు సానుకూలంగా లేదని ఐఎమ్ జి గుర్తించింది. ఐఎమ్ జి తాను ప్రతిపాదించినవ్యవస్థలో లాభాలనాశించే (for profit)కార్పోరేట్ సంస్థలు బిసిలుగా వ్యవహరించేందుకు అనుమతినివ్వాలని ఆర్ బిఐకి సిఫారసు కూడా చేసింది. ఈ ప్రతిపాదిత వ్యవస్థలో బిసిల వద్ద వినియోగదారుడు సొమ్మును(funds) ఒక్కక్షణమైనను బిసిల ఖాతాలో ఉంచే అవకాశం లేదని ఐఎమ్ జి వాదన. అందుచేత లాభాలనాశించే (for profit) కార్పోరేట్ సంస్థలను ఈ వ్యవస్థలో బిసిలు గా నియమించడం వల్ల బ్యాంకుల ఉనికికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నది ఐఎమ్ జి భావన.

12. ఈ వ్యవస్థలో విధులు నిర్వహించే (పాత్ర పోషించే) ప్రతి ఒక్కరికి (players)ఇచ్చే పరిహారం విషయంలో సూచించిన సొమ్మును ఐఎమ్ జి నివేదికలో తెల్పింది. ఈ వ్యవస్థ కింద నిర్వహించే కార్యకలాపాలు/లావాదేవీలలో ప్రతి ఒక్కరు (each player) చే సే వ్యయం దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదించిన పరిహారం నిర్ణయిస్తారు. ఈ వ్యవస్థ ప్రారంభ సమయంలో లావాదేవీల ఫీజును నిర్ణయించేందుకు ప్రాథమిక అంచనా,మరియు ఆ ఫీజు పంపిణీకి ఈ ప్రతిపాదిత పరిహారం ఆధారమౌతుంది.

13. ఈ వ్యవస్థ కింద అమలుపరచే వ్యవహారాలు , అందించే కార్యకలాపాలు పారదర్శకంగా , పక్షపాతరహితంగా(fair play) భాగస్వాములకందరకు మేలు కల్గేలా ఉండాలి. ఏ ఒక్క భాగస్వామితో ,లేదా ఒక భాగస్వామి బృందానికో మేలు చేసే రీతిలో ఉండకూడదు. అందుకోసం భాగస్వాములందరి మధ్య ఈ రీతిలో వ్యవహారాలు నిర్వహించేలా డిఐటి, యుఐడిఏఐ , ఎమ్ ఒఆర్ డి(MoRD), డిఓటి(DoT) సంస్థల యొక్క అవసరమైన ప్రాతినిధ్యంలో ఆర్ బిఐ ఒక కమిటి వివిధ రకాల భాగస్వాములకు ఈ వ్యవస్థ కింద చెల్లించవలసిన లావాదేవీకల ఫీజును అమలుపరచిన సమయంలో అందే సమాచారం ఆధారంగా సమయానుకూలంగా సమీక్షించి నిర్ణయిస్తుంది.

**7.ముగింపు**

మొబైల్ ఫోన్లను వినియోగించి అందించే ప్రాథమిక ఆర్థిక సేవల యొక్క ప్రణాళికను ఖరారు చేసేందుకు ఐఎమ్ జి ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాంకులలో పౌరులకు మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను రూపొందించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఐఎమ్ జి కల్పించింది. ఈ ఖాతాలను బ్యాంకులు రూపొందించి నిర్వహిస్తాయి. పౌరులు(ఖాతాదారులు తమ మొబైల్ సాధనాల ద్వారా వీటిని పొందే అవకాశం ఉంది. గరిష్ఠ ఖర్చు స్థాయిలో బ్యాంకింగ్ సేవలను పౌరులకు ఎక్కడైనా , ఏ సమయంలోనైనా అందించే మొబైల్ జోడిత మౌలిక సదుపాయాలను పొందే అధికారం (leversged) బ్యాంకులకు ఇవ్వబడింది. సేవలను నిర్వహించడంలో అన్ని సంస్థలకు తగినంత ప్రోత్సాహంతో కూడిన యంత్రాంగాన్ని కల్పించడంలో ఈ వ్యవస్థ విజయం ఆధారపడి ఉంది.

**అనుబంధం-ఎ : ఎమ్ పిన్ (M-PIN) ఉపయోగించి నిర్వహించే లావాదేవీలకు సూచనలు**

**a. ఖాతా తెరవడం**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవడంలో అవలంబించవలసిన విధానం ఈకింద ఇవ్వబడినది.

**ప్రీ (పూర్వ)యుఐడి దశ**

i. బిసిలకు ఖాతాదారుడు తనయొక్క మొబైల్ నెంబరు మరియు కెవైసి (వినియోగదారుని గురించి తెలుసుకో) వివరాలు (మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల యొక్క కెవైసి నిబంధనలను ఖరారు చేసే సమయంలో) బిసిలు చేయవలసిన విధులు అందించేటప్పుడు అవలంబించవలసిన సూత్రం.

ii. బ్యాంకుకు తన వినియోగదారుడి వివరాలను బిసి అందించడంలోను,

iii. కెవైసి గురించి బ్యాంకు సంతృప్తి చెందినట్లయితే బ్యాంకు మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరుస్తుంది.

iv. బ్యాంకు ఖాతా తెరచిన సమాచారాన్ని నిర్ధారిస్తూ బిసిలకు , వినియోగదారునికి ఒకే సమయంలో వారి మొబైల్ వర్తమానం(మెస్సేజ్) పంపిస్తుంది.

v. వినియోగదారుడు(అతను లేదా ఆమె) తన మొబైల్ మీద తన యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా లావాదేవీలను ఇక ముందు ఎమ్ పిన్ ( M-PIN) ద్వారా ఉపయోగించేదుకు ఎమ్ పిన్ ను అందిస్తాయి.

vi. రిక్టర్ లో నమోదు చేసేందుకు అక్కౌంట్ మేపర్ కు వినియోగదారుని మొబైల్ నెంబరు , అతను/ఆమె యొక్క బ్యాంకు ఖాతా వివరాలు కూడా బ్యాంకు పంపుతుంది.

**పోస్ట్( Post- మలి దశ) ) దశ**

i. వినియోగదారుడు తన యుఐడి నెంబరు (ఇప్పటికే కేటాయించబడినచో) బయోమెట్రిక్స్( యుఐడి ఇప్పటికే కేటాయించిన పక్షంలో యుఐడిని ఆధికారికంగా ధృవీకరణ చేస్తూ) మొబైల్ సంఖ్య, మరియు కెవైసి వివరాలు (మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు సంబంధించిన కెవైసి నిబంధనలను ఖరారు చేస్తూ)

ii. బ్యాంకులకు వినియోగదారుని వివరాలు(data)ను బిసిలు పంపిస్తాయి.

iii. వినియోగదారుడు యుఐడి పొందిన పక్షంలో బ్యాంకు ఆయుఐడిని అలాగే వినియోగదారుని బయోమెట్రిక్స్ ను యుఐడిఎఐ తో తనిఖీ చేస్తుంది

iv. యుఐడిఎఐ వద్ద నుంచి వినియోగదారుడు (అతను/ఆమె) తన యొక్క యుఐడినెంబరు పొందియుండకపోయినట్లైతే బ్యాంకు వినియోగదారుని యొక్క కెవైసి మరియు బయోమెట్రిక్ వివరాలను యుఐడిఎఐ సర్వర్ కు పంపిస్తుంది. యుఐడిఎఐ సర్వర్ ఆ వినియోగదారుని యుఐడి నెంబరును కంప్యూటర్ లో ప్రాథమికంగా తయారు చేస్తుంది. ఇలా రూపొందించిన యుఐడి సంఖ్యను బ్యాంకుకు , వినియోగదారునికి యుఐడిఎఐ ప్రసారం (communicate)చేస్తుంది.

v. మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా బ్యాంకులో రూపొందించబడి వినియోగదారునికి అలాగే బిసిలకు వారి యొక్క మొబైల్ ఫో న్ల కు వర్తమానం( మెస్సేజ్ ) ద్వారా తెలియ జేయబడుతుంది.

vi. వినియోగదారులకు మొబైల్ ఫోన్లకు బ్యాంకులు ఎమ్-పిన్(M-PIN- మొబైల్ వ్యక్తిగత గుర్తింపు సంఖ్యను) పంపుతారు. ఆ పిన్ ను ఉపయోగించి వినియోగదారుడు(అతను లేక ఆమె)తమ మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలో ఇకముందు లావాదేవీలను నిర్వహించుకోవచ్చును.

vii. రికార్డుల్లోనమోదు చేసేందుకు బ్యాంకులు తమ యొక్క వినియోగదారుల ఖాతా వివరాలు, మొబైల్ నెంబర్లు మరియు యుఐడి సంఖ్య కూడా అక్కౌంట్ మేపర్ కు పంపుతాయి.

b. **నగదు జమ**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలలో నగదు జమల విధానాన్ని ఈ కింద పేర్కొన్నారు

i. వినియోగదారుడు తన మొబైల్ నెంబరు, తాను ఎంత సొమ్ము జమ చేస్తున్నాడో వ్యాపార ప్రతినిధికి తెలియజేస్తాడు

ii. బిసిలు తమ యొక్క వినియోగదారుని వివరాలతో బాటు అతని స్వంత ఎమ్ –పిన్ ను అతని మొబైల్ ద్వారా రెమిట్ స్విచ్ కి పంపుతాడు.

iii. . రెమిట్ స్విచ్ వినియోగదారుని మొబైల్ నెంబరు అలాగే బిసి యొక్క మొబైల్ నెంబరును అక్కౌంట్ మేపర్ కు పంపుతుంది.

iv. అలాగే అక్కౌంట్ మేపర్ తిరిగి వినియోగదారుని బ్యాంకు ఖాతా వివరాలు మరియు బిసి ఖాతా వివరాలను తిరిగి రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

v. బిసి( వ్యాపార ప్రతినిధి) బ్యాంకుకు ఎంత సొమ్ము డెబిట్ ఖర్చు ఖాతాలో జమ చేయడం కోరుతూ రెమిట్ స్విచ్ ఆదేశాలను పంపుతుంది.

vi. బిసి( వ్యాపార ప్రతినిధి) బ్యాంకు బిసి యొక్క ఎమ్-పిన్(M-PIN) ను తనిఖీ చేస్తుంది.

vii. తనిఖీని ఖచ్చితమైన రీతిలో చేసిన పిదప బిసి యొక్క బ్యాంకు బిసి ఖాతాను తనకు ఆదేశించిన సొమ్ము ఖర్చు వ్రాస్తూ ఆ లావాదేవీని ధృవపరుస్తూ రెమిట్ స్విచ్ కు సందేశం పంపుతుంది.

viii. బిసి బ్యాంకు నుంచి డెబిట్ నిర్ధారణ సమాచారం అందేక రెమిట్ స్విచ్ వినియోగదారుని బ్యాంకుకు క్రెడిట్ చేయమని ఆదేశాలను పంపుతుంది.

ix. వినియోగదారుని బ్యాంకు వినియోగదారుని మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు పేర్కొన్న సొమ్మును క్రెడిట్ చేసి ఆ లావాదేవీని ధృవీకరిస్తూ తిరిగి సందేశం పంపుతుంది.

x. బిసి అలాగే వినియోగదారునికి మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఆ ధృవీకరణను తిరిగి రెమిట్ స్విచ్ సందేశం ద్వారా పంపుతుంది.

**c.నగదు ఉపసంహరణ**

నగదు ఉపసంహరణ విధానం ఈ కింద పేర్కొనబడింది.

i. వినియోగదారుడు బ్యాంకు వ్యాపార ప్రతినిధిని సందర్శించి తనకు అతని మొబైల్ నెంబరుఇవ్వమని అడుగుతాడు

ii. తన మొబైల్ లో రెమిట్ స్విచ్ ను ఉపయోగించి వినియోగదారుడు బిసి మొబైల్ నెంబరుకు తన ఖాతాలోంచి తాను పేర్కొన్న సొమ్మును ఉపసంహరించమని లేదా చెల్లించమని సందేశం ద్వారా అభ్యర్థిస్తాడు. వినియోగదారుడు తన ఎమ్- పిన్ ను కూడా బిసి మొబైల్ నెంబరుకు పంపుతారు.

iii. రెమిట్ స్విచ్ వినియోగదారుని మొబైల్ నెంబరును అక్కౌంట్ మేపర్ కు సందేశం ద్వారా పంపుతుంది.

iv. ఆ పైన అక్కౌంట్ మేపర్ వినియోగదారుని ఖాతా వివరాలు రెమిట్ స్విచ్ కు తిరిగి సందేశం ద్వారా పంపుతుంది.

v. రెమిట్ స్విచ్ వినియోగదారుని బ్యాంకుకు కోరిన సొమ్ము ఖర్చుగా అతని ఖాతాలో వ్రాయమని ఆదేశాలను పంపుతుంది.

vi. వినియోగదారుని బ్యాంకు వినియోగదారుని ఎమ్- పిన్ ను తనిఖీ చేస్తుంది.

vii. తనిఖీని విజయవంతంగా నిర్వహించిన తదుపరి వినియోగదారుని బ్యాంకు వినియోగదారుని ఖాతాలో ఆ పేర్కొన్న సొమ్మును ఖర్చుగా వ్రాసి ఆ లావాదేవీని రెమిట్ స్విచ్ కు సందేశం ద్వారా పంపిస్తుంది.

viii. వినియోగదారుని బ్యాంకు నుంచి ఆ లావాదేవీ నిర్ధారణ వచ్చిన పిదప రెమిట్ స్విచ్ బిసి కు రాబడి(credit)ఖాతాలో వ్రాయమని ఆదేశాలను సందేశం ద్వారా పంపుతుంది.

ix. బిసి బ్యాంకు బిసి యొక్క ఖాతాలో పేర్కొన్న సొమ్ము క్రెడిట్ (రాబడి) గా వ్రాసిన తరువాత ఆ లావాదేవీని నిర్ధారిస్తూ రెమిట్ స్విచ్ కు తిరిగి సందేశం పంపుతుంది.

x. రెమిట్ స్విచ్ ఆ లావాదేవీ నిర్ధారణ సందేశాన్ని బిసి అలాగే వినియోగదారునికి మొబైల్ సర్వీసు ప్రొవైడర్ ద్వారా పంపుతుంది.

xi. ఆ తర్వాత బిసి తనను వచ్చిన సందేశంలోని డ బ్బుకు సరిపడా డబ్బును వినియోగదారునికి అందజేస్తాడు.

**d. మరొక మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు సొమ్ము బదిలీ చేయడం**

i. వినియోగదారుడు లబ్ధిదారుని మొబైల్ నెంబరు, ఖాతాలో క్రెడిట్(రాబడి)పట్టికలో జమ చేయవలసిన సొమ్ము, లబ్ధిదారుని ఎంపిక వివరాలను రెమిట్ స్విచ్ అతని మొబైల్ ద్వారా సందేశంగా పంపిస్తాడు.

ii. రెమిట్ స్విచ్, వినియోగదారుడు అలాగే(as well as)లబ్ధిదారుల మొబైల్ నెంబర్లను ఖాతాలకు పంపిస్తుంది.

iii. అక్కౌంట్ మేపర్ వినియోగదారుని యొక్క ఖాతా వివరాలు అలాగే లబ్ధిదారుని ఖాతా వివరాలను తిరిగి రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

iv. వినియోగదారుని బ్యాంకునకు కోరిన సొమ్మును ఖర్చు(debit) గా నమోదు చేసేందుకు ఆదేశాలను రెమిట్ స్విచ్ సందేశంగా పంపుతుంది.

v. వినియోగదారుని బ్యాంకు వినియోగదారుని ఎమ్-పిన్( మొబైల్ వ్యక్తిగత గుర్తింపు సంఖ్యను) తనిఖీ చేస్తుంది.

vi. తనిఖీని విజయవంతంగా చేసిన తర్వాత వినియోగదారుని బ్యాంకు వినియోగదారుని ఖాతాలో ఖర్చు(debit) పట్టికలో పేర్కొన్న సొమ్మును నమోదు చేసి ఆ లావాదేవీని నిర్ధారిస్తూ రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

vii. వినియోగదారుని బ్యాంకు నుంచి లావాదేవీ యొక్క నిర్ధారణ సందేశం వచ్చిన పిదప రెమిట్ స్విచ్ లబ్ధిదారుని బ్యాంకునకు జమల పట్టికలో నమోదు చేయవలసినదిగా సందేశం పంపిస్తుంది.

viii. లబ్ధిదారుని బ్యాంకు లబ్ధిదారుని ఖాతాలో రాబడి(క్రెడిట్ ) లాభాలు పట్టికలో పేర్కొన్న సొమ్మును నమోదుచేసి, ఆ లావాదేవీని నిర్ధారిస్తూ రెమిట్ స్విచ్ కు సందేశం పంపిస్తుంది.

ix. వినియోగదారునికి, అలాగే లబ్ధిదారునికి లావాదేవీల నిర్ధారణ సందేశాన్ని మొబైల్ సర్వీసు ప్రొవైడర్ ద్వారా రెమిట్ స్విచ్ వారి ఇద్దరికి పంపుతుంది.

**d. మిగులు సొమ్ము ఆరా**

i. వినియోగదారుడు తన మొబైల్ ఉపయోగించి రెమిట్ స్విచ్ కు తనయొక్క (అతడు లేక ఆమె) ఖాతాలో బ్యాలెన్స్ ఎంత ఉందో ఆరా తీస్తూ తన ఎమ్- పిన్ కు ఆ బ్యాలెన్స్(మిగులు సొమ్ము) తెలియజేయమని కోరతారు.

ii. రెమిట్ స్విచ్ వినియోగదారుని మొబైల్ నెంబరును ఖాతాకు పంపుతుంది.

iii. అక్కౌంట్ మేపర్ వినియోగదారుని యొక్క ఖాతా వివరాలను తిరిగి రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

iv. రెమిట్ స్విచ్ వినియోగదారుని బ్యాంకునకు అతని బ్యాలెన్స్ ఆరా అభ్యర్థనను పంపుతుంది.

v. వినియోగదారుని బ్యాంకు వినియోగదారుని ఎమ్-పిన్ నుతనిఖీ చేస్తుంది.

vi. తనిఖీని విజయవంతంగా చేసిన తర్వాత వినియోగదారుని బ్యాంకు రెమిట్ స్విచ్ కు బ్యాలెన్స్ వివరాలను తిరిగి పంపుతుంది.

vii. వినియోగదారుని మొబైల్ సేవల ప్రొవైడర్ ద్వారా బ్యాలెన్స్ వివరాలను రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

**అనుబంధం –బి వేలి ముద్రలు (బయోమెట్రిక్స్ ) ఉపయోగించి నిర్వహించే లావాదేవీల విధానంలో అనుసరించవలసిన సూచనలు**

**(అన్ని లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన మరియు సాంకేతిక పరిజ్ఞాన( technology overall objectives) పరమైన నిబంధన(imperatives)(ఆజ్ఞాపూర్వకమైన ఆదేశాలు) లను అవసరాన్ని బట్టి రూపొందించి(envisage)వాటి ఆధారంగా లావాదేవీల విషయంలో మార్పులు చేసే విధానం ఈ కింద ఇవ్వబడింది**

**a. ఖాతా తెరవడం గురించి**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను తెరవడం గురించి నిర్వహించవలసిన విధి విధానాలు ఈ విధంగా ఉండాలి.

i. వినియోగదారుడు తన యొక్క యుఐడి నెంబరును(ఇప్పటికే కేటాయించబడినచో ), వేలిముద్రలు, ఫొటోలు , సంతకాల వంటి బయోమెట్రిక్స్ మరియు ఇతర కెవైసి వివరాలను బిసి(వ్యాపార ప్రతినిధి) అందజేయాలి.

ii. .బిసి(వ్యాపార ప్రతినిధి) వినియోగదారుని వివరాలను (data) బ్యాంకుకు వ్యక్తిగతంగా గాని లేదా మైక్రో ఎటిఎమ్ ద్వారా గాని అందజేయాలి.

iii. ఒకవేళ వినియోగదారుని యుఐడి నెంబరు కేటాయించబడితే , బ్యాంకు ఆ యుఐడిని అలాగే వినియోగదారుని బయోమెట్రిక్స్ కూడా యుఐడిఎఐతో తనిఖీ చేయాలి.

iv. యుఐడిఎఐ నుంచి వినియోగదారుడు ఒకవేళ అతడు / ఆమె యుఐడి నెంబరును పొందిఉండకపోతే వినియోగదారుని కెవైసి మరియు బయోమెట్రిక్స్ వివరాలను బ్యాంకు యుఐడిఎఐ సర్వర్ కు పంపిస్తుంది. ఆ యుఐడిఎఐ వినియోగదారునికి యుఐడి నెంబరును కొత్తగా సృష్టించి ఆ సమాచారాన్ని వినియోగదారునికి, అతని బ్యాంకునకు పంపుతుంది.

v. బ్యాంకులో మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను రూపొందించి ఆ సమాచారాన్ని బిసికి అతని యొక్క మైక్రో ఎటిఎమ్ కు సందేశం ద్వారా పంపుతుంది..

vi. రికార్డుల్లో పొందుపరచేందుకు వినియోగదారుని యుఐడి నెంబరు ,అతని బ్యాంకు ఖాతా వివరాలను కూడా బ్యాంకు అక్కౌంట్ మేపర్ కు పంపుతుంది.

**b. నగదు జమ**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలో నగదు జమ చేయడం గురించి పాటించవలసిన విధి విధానాలను ఈ కింద ఇవ్వబడింది.

i. వినియోగదారుడు తన యొక్క యుఐడి నెంబరును మరియు జమ చేయవలసిన సొమ్మును బిసికి ఇస్తాడు.

ii. బిసి తన యొక్క మైక్రో ఎటిఎమ్ ద్వారా వినియోగదారుని వివరాలు , ఎంత సొమ్ము వినియోగదారుని ఖాతాలో జమ చెయ్యాలో ,తన స్వంత యుఐడి నెంబరు, బయోమెట్రిక్ సమాచారాన్ని రెమిట్ స్విచ్ (REMIT SWITCH) కు పంపుతాడు.

iii. బిసి యొక్క యుఐడి నెంబరు మరియు బయోమెట్రిక్ సమాచారాన్ని రెమిట్ స్విచ్ (REMIT SWITCH) యుఐడిఎఐ సర్వర్ కు ఆధికారిక నిర్ధారణ కోసం పంపుతుంది.

iv. యుఐడిఎఐ సర్వర్ ఆ అధికారిక నిర్ధారణకు అవును/కాదు అని నిర్ధారిస్తూ తిరిగి రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు పంపుతుంది.

v. విజయవంతంగా తనిఖీని పూర్తి చేసిన పిదప రెమిట్ స్విచ్ (REMIT SWITCH) వినియోగదారుని యొక్క యుఐడి నెంబరును అక్కౌంట్ మేపర్ కు పంపుతుంది.

vi. అక్కౌంట్ మేపర్ వినియోగదారుని బ్యాంకు ఖాతా వివరాలను మరియు బిసి బ్యాంకు ఖాతా వివరాలను రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు తిరిగి పంపుతుంది.

vii. బిసి బ్యాంకునకు అభ్యర్థించిన సొమ్మును డెబిట్ చేయమనే ఆదేశాలను రెమిట్ స్విచ్ (REMIT SWITCH) పంపుతుంది.

viii. బిసి బ్యాంకు బిసి యొక్క ఖాతాకు ఆపేర్కొన్న (specified) సొమ్మును డెబిట్ చేసి ఆ లావాదేవీని నిర్ధారిస్తూ రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు పంపుతుంది.

ix. ఆ సమాచారాన్ని బిసి యొక్క బ్యాంకు అందుకున్న తర్వాత రెమిట్ స్విచ్ (REMIT SWITCH) క్రెడిట్ ఆదేశాలను వినియోగదారుని బ్యాంకునకు పంపుతుంది.

x. వినియోగదారుని బ్యాంకు నియోగదారుని మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాతో పేర్కొన్న సొమ్మును క్రెడిట్ చేసేక, ఆ లావాదేవీని నిర్ధారిస్తూ రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు తిరిగి ఆ సమాచారాన్ని పంపిస్తుంది.

xi. బిసి యొక్క మైక్రో ఎటిఎమ్ నకు ఆ నిర్ధారిత సందేశాన్ని రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు తిరిగి పంపుతుంది.

xii. వినియోగదారుని ఆ లావాదేవీ యొక్క ప్రింట్ ( కంప్యూటర్లో ముద్రించిన పత్రం)ను బిసి భవిష్యత్ వినియోగానికై అందిస్తుంది

c. **నగదు ఉపసంహరణ(చెల్లింపులు)**

నగదు ఉపసంహరణ గురించి పాటించవలసిన విధి విధానాలను ఈ విధంగా ఉంటాయి.

i.

వినియోగదారుడు బిసిని సందర్శించి తన యొక్క యుఐడి నెంబరు,బయోమెట్రిక్ సమాచారం మరియు డిపాజిట్ చేయవలసిన సొమ్మును అందజేస్తాడు.

ii. బిసి వినియోగదారుని సమాచారం, ఉపసంహరించవలసిన సొమ్ము( వినియోగదారుని ఖాతాలోంచి తీయవలసిన సొమ్ము) మరియు తన యొక్క యుఐడి నెంబరును రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు పంపుతాడు.

iii. వినియోగదారుని యుఐడి నెంబరు, మరియు అతని బయోమెట్రిక్స్ సమాచారమును రెమిట్ స్విచ్ (REMIT SWITCH) తనిఖీ నిమిత్తం యుఐడిఎఐ సర్వర్ కు పంపుతుంది.

iv. యుఐడిఎఐ సర్వర్ ఆ సమాచారాన్ని ధృవీకరిస్తూ అవును/కాదు అనే విషయాన్ని అక్కౌంట్ మేపర్ కు తిరిగి పంపిస్తుంది.

v. విజయవంతంగా తనిఖీని పూర్తి చేసిన పిదప వినియోగదారుని యొక్క యుఐడి నెంబరు , అలాగే బిసి యొక్క యుఐడి నెంబరును రెమిట్ స్విచ్ (REMIT SWITCH) అక్కౌంట్ మేపర్ కు పంపుతుంది.

vi. వినియోగదారుని మరియు బిసి యొక్క బ్యాంకు ఖాతా వివరాలను అక్కౌంట్ మేపర్ తిరిగి రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు పంపుతుంది.

vii. వినియోగదారుని బ్యాంకునకు రెమిట్ స్విచ్ అభ్యర్ధించిన సొమ్మును వినియోగదారునిఖాతాలో డెబిట్ చేయమనే ఆదేశాలను పంపుతుంది.

viii. వినియోగదారుని బ్యాంకు వినియోగదారునిఖాతాలో పేర్కొన్న సొమ్మును డెబిట్ చేసి ఆ లావాదేవీని ధృవీకరిస్తూ రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు ఆ సమాచారం అందిస్తుంది.

ix. వినియోగదారుని బ్యాంకు నుంచి ధృవీకరణ సమాచారం అందిన పిదప రెమిట్ స్విచ్ (REMIT SWITCH) క్రెడిట్ ఆదేశాలను బిసి బ్యాంకునకు పంపుతుంది.

x. బిసి యొక్క బ్యాంకు బిసి అక్కౌంట్ ను పేర్కొన్న సొమ్ముతో క్రెడిట్ చేసి ఆ లావాదేవీని ధృవీకరిస్తూ రెమిట్ స్విచ్ (REMIT SWITCH)కు తిరిగి ఆ సమాచారం పంపిస్తుంది.

xi. ఆ ధృవీకరణ సమాచారాన్ని బిసి యొక్క మైక్రో ఎటిఎమ్ కు రెమిట్ స్విచ్ తిరిగి పంపుతుంది.

xii. బిసి ఆ సమాచారంలో పేర్కొన్నంత సొమ్మును వినియోగదారునికి అందజేస్తాడు.

xiii. అంతేగాక బిసి ఆ లావాదేవీ యొక్క ప్రింట్ ( కంప్యూటర్లో ముద్రించిన పత్రం)ను వినియోగదారునికి అభ్యర్ధన మేరకు ఇస్తాడు.

**d. మరొక మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు నగదు బదిలీ:**

i. వినియోగదారుడు బిసిని సందర్శించి తన యొక్క యుఐడి నెంబరు, బయోమెట్రిక్స్ సమాచారం, బదిలీ చేయవలసిన సొమ్ము మరియు లబ్ధిదారుని యొక్క యుఐడి నెంబరును బిసికి అందజేస్తాడు.

ii. వినియోగదారుని వివరాలతోబాటు లబ్ధిదారుని యొక్క సమాచారాన్ని కూడా బిసి తన యొక్క మైక్రో ఎటిఎమ్ ద్వారా రెమిట్ స్విచ్ కు పంపుతారు.

iii. వినియోగదారుని యుఐడి నెంబరు మరియు బయోమెట్రిక్ సమాచారాన్ని రెమిట్ స్విచ్ అధికార ధృవీకరణ కోసం యుఐడిఎఐ సర్వర్ కు పంపుతుంది.

iv. యుఐడిఎఐ సర్వర్ ధృవీకరిస్తూ అవును/కాదు అనే జవాబును తిరిగి రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

v. విజయవంతంగా తనిఖీ నిర్వహణ అయిన పిదప, రెమిట్ స్విచ్ వినియోగదారుని యుఐడి నెంబరు మరియు లబ్ధిదారుని యొక్క యుఐడి నెంబరును అక్కౌంట్ మేపర్ కు పంపుతుంది.

vi. వినియోగదారుని ఖాతా వివరాలు లబ్ధిదారుని ఖాతా వివరాలు రెండింటిని అక్కౌంట్ మేపర్ తిరిగి రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

vii. అభ్యర్థించిన సొమ్మును డెబిట్ చేయమనే ఆదేశాలను వినియోగదారుని బ్యాంకుకు రెమిట్ స్విచ్ పంపుతుంది.

viii. వినియోగదారుని ఖాతాలో పేర్కొన్న సొమ్మును డెబిట్ చేసినట్టు వినియోగదారుని బ్యాంకు ఆ లావాదేవీని ధృవీకరిస్తూ సందేశాన్ని రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

ix. వినియోగదారుని బ్యాంకు నుంచి తను పంపిన సందేశాన్ని ధృవీకరిస్తూ వచ్చిన సందేశం తర్వాత రెమిట్ స్విచ్ లబ్ధిదారుని యొక్క బ్యాంకునకు ఆ సొమ్మును క్రెడిట్ చేయమని ఆదేశాలను పంపిస్తుంది.

x. లబ్ధిదారుని ఖాతాలో ఆ సొమ్మును క్రెడిట్ చేసి, ఆ లావాదేవీని ధృవీకరిస్తూ లబ్ధిదారుని యొక్క బ్యాంకు తిరిగి ఆ సమాచారాన్ని రెమిట్ స్విచ్ కు పంపుతుంది.

xi. బిసి యొక్క మైక్రో ఎటిఎమ్ నకు ఆ ధృవీకరణ సందేశాన్ని రెమిట్ స్విచ్ తిరిగి పంపిస్తుంది.

xii. వినియోగదారుడు కోరినట్లైతే ఆ లావాదేవీల యొక్క( ప్రింట్ )ముద్రించిన పత్రమును బిసి అతని లేదా ఆమెకు ఇస్తుంది.

e. మిగులు సొమ్ము ఆరా

i. వినియోగదారుడు బిసిని సందర్శించి తన యొక్క యుఐడి నెంబరు, బయోమెట్రిక్స్ సమాచారం మరియు తన ఖాతాలో బ్యాలెన్స(మిగులు) ఎంత ఉందో తెలుసుకోగల్గుతాడు.
ii. బిసి తన యొక్క మైక్రో ఎటిఎమ్ ద్వారా వినియోగదారుని సమాచారాన్ని రెమిట్ స్విచ్ కు పంపిస్తాడు.
iii. వినియోగదారుని యుఐడి నెంబరు, బయోమెట్రిక్స్ సమాచారాన్ని అధికార ధృవీకరణ కోసం రెమిట్ స్విచ్ యుఐడిఎఐ సర్వర్ కు పంపిస్తుంది.
iv. యుఐడిఎఐ సర్వర్ ధృవీకరిస్తూ అవును/కాదు అన్న విషయాన్ని తిరిగి రెమిట్ స్విచ్ కు పంపిస్తుంది.
v. విజయవంతంగా తనిఖీ నిర్వహణ అయిన పిదప, వినియోగదారుని యుఐడి నెంబరును అక్కౌంట్ మేపర్ కు రెమిట్ స్విచ్ పంపిస్తుంది.
vi. వినియోగదారుని బ్యాంకు ఖాతా వివరాలను అక్కౌంట్ మేపర్ తిరిగి రెమిట్ స్విచ్ కు పంపిస్తుంది.
vii. వినియోగదారుని యొక్క బ్యాంకునకు బ్యాలెన్స్ ఆరాకై చేసిన అభ్యర్ధనను రెమిట్ స్విచ్ పంపిస్తుంది.
viii. వినియోగదారుని బ్యాంకు కోరిన బ్యాలెన్స్ వివరాలను తిరిగి రెమిట్ స్విచ్ కు పంపిస్తుంది.
ix. వినియోగదారుని బ్యాలెన్స్ వివరాలను బిసి యొక్క మైక్రో ఎటిఎమ్ నకు రెమిట్ స్విచ్ పంపిస్తుంది.
x. వినియోగదారుని బ్యాలెన్స్ నివేదికను (ప్రింట్ ఔట్) ను ముద్రించిన పత్రంలో బిసి అందజేస్తుంది.

**అనుబంధం- సి ప్రభుత్వ చెల్లింపుల యొక్క విధి విధానాలను సూచించే సూత్రాలు( అన్ని లక్ష్యాలను సాధించే విషయంలో అవసరమైన సాంకేతిక నిబంధనలు రూపొందించేటప్పుడు అవసరమైన సవరణలు (మార్పులు) లావాదేవీల విషయంలో ఈ విధంగా చేయవచ్చు.**

**a. నమోదు విధానం**

ప్రభుత్వ సంస్థ(ఏజెన్సీ)లలో మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాల నమోదు ఆ విషయమై ఈ కింద వివరించిన విధానం అములుపరచాలి.

**యుఐడి స్థాయిలో ముందు నిర్వహించవలసిన విధి(Pre UID Stage)**

i. ప్రభుత్వ సంస్థ(ఏజెన్సీ)లో తన యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా నమోదు చేసుకునేందుకు పౌరుడు ఆ ఏజెన్సీని సందర్శించాలి
**ii.** అతడు లేదా ఆమె తన యొక్క మొబైల్ నెంబరు మరియు మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా నెంబరు ఆ ఏజెన్సీ కి ఇవ్వాలి.

iii. .ప్రభుత్వ విషయానుక్రమణిక (పట్టిక) లో వినియోగదారుని మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా వివరాలు ప్రస్తుత తేదీకి నమోదు చేస్తారు.ఈ వివరాలను ప్రభుత్వ పథకాల వివరాల నమోదు పట్టికలో(database)పొందుపరుస్తారు.

**యుఐడిలో పొందుపరచిన పిదప (post UID stage)**

i. ప్రభుత్వ అధికృత సంస్థని పౌరుడు సందర్శించి తన యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను నమోదు చేసుకోవాలి.

ii. అతడు/ఆమె తమ యొక్క మొబైల్ నెంబరు, మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా నెంబరు, యుఐడి నెంబరు, బయోమెట్రిక్స్ ఆ ఏజెన్సీకి అందిస్తాడు.

iii. .ప్రభుత్వం ఆ పౌరుని వివరాలు , యుఐడి నెంబరు, మరియు బయోమెట్రిక్స్ ను యుఐడిఏఐకి అందించి ఆ సంస్థతో ధృవీకరించుకుంటుంది.

iv. ఒకసారి ఆ పౌరుడు అధికారికంగా ధృవీకరణ పొంది ఉంటే అతని మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా వివరాలు ప్రభుత్వ పథకాల వివరాల నమోదు పట్టికలో(database) అతని వ్యక్తిగత వివరాలతో కూడి ప్రస్తుత తేదీకి నమోదు చేయబడతాయి.

**b. పౌరులకు నిధులు బదిలీ చేయడం గురించి**

i. ప్రభుత్వ అధికృత సంస్థల ఖాతా నుంచి పౌరునికి నిధులను బదిలీ చేసే సమయంలో పాటించవలసిని విధి విధానాలు ( జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంఎన్ ఆర్ఇజిఎస్ (NREGS) లో వివరించవచ్చు.

ii. జిల్లా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ (DPC) కి కేంద్ర /రాష్ట్ర నిధులను బదిలీ చేస్తారు.

iii. నిధులను జిల్లా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ (DPC) , ప్రోగ్రామ్ అధికారి యొక్క ఖాతాకు /గ్రామ పంచాయితీ/ ప్రాజెక్ట్ అమలు చేసే ఏజెన్సీకి బదిలీ చేస్తారు.

iv. ప్రాజెక్ట్ స్థలంలో హాజరయ్యే ప్రతి పనివాని యొక్క హాజరును హాజరు పట్టికలో నమోదు చేస్తారు. వాటిని మస్టర్ పట్టిక(కూలీ ఇచ్చే పట్టిక- Muster Rolls))లో కూడ నమోదు చేస్తారు. ఈ ప్రక్రియను ప్రతిరోజు చేస్తారు. ఈ మస్టర్ రోల్స్ ( పేర్ల పట్టిక)ను గ్రామ పంచాయితీలో వారానికొకసారి ఏకం (consolidate) చేస్తారు. ఆ తర్వాత ఇలా ఏకం చేసి కూర్చిన మస్టర్ రోల్స్ ను బ్లాకు డెవలెప్ మెంట్ కార్యాలయానికి కంప్యూటర్ లో నమోదు చేసేందుకు మరియు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆమోదం పొందేందుకు పంపిస్తారు.

v. ఈ రోల్స్ ఒకసారి ఆమోదం పొందేక బిడిఒ(బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ – బ్లాక్ అభివృద్ధి అధికారి) బ్యాంకునకు పనివారి యొక్క జీతాన్ని వారి యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలో కంప్యూటర్(ఎలక్ట్రానికల్ గా) ద్వారా లేదా మరేదైనా విధానంలో క్రెడిట్ చేయమని ఆదేశాలు జారీ చేస్తాడు.

vi. ఒకసారి వేతనం(జీతం) క్రెడిట్ అయ్యాక , ఆ లావాదేవీ సమాచారాన్ని పనివారికి బ్యాంకు తెలియజేస్తుంది.

**C . పౌరుడు నిధులను ఉపయోగించుకోవడం గురించి**

పౌరును యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాకు ఒకసారి డబ్బు జమ అయిన పక్షంలో , ఆ పౌరుడు ఆ సొమ్మును బదిలీ చేసుకోవడం గాని లేదా ఖాతాలో నుంచి తీసుకోవడం గాని చేయవచ్చు.ఇంతకు ముందు వివరించిన విధంగా ఎమ్ –పిన్ (M-PIN) ఆధారిత మరియు బయోమెట్రిక్స్ ఆధారిత రీతిలో ఈ డబ్బును తీసుకోవచ్చు లేదా బదిలీ చేసుకోవచ్చు.

**అనుబంధం డి: తాత్కాలిక కాల వ్యవధిలో లావాదేవీలను నిర్వహించుకునే విధి విధానాలకు తగిన సూచనలు**

తాత్కాలిక కాల వ్యవధిలో లావాదేవీలను నిర్వహించుకునేందుకు బ్యాంకుల యొక్క సిబిఎస్(CBS) లేదా ఎఫ్ ఐ'ఎస్(FIs) ఆర్థిక సంస్థల సర్వర్ లకు (ఎవరైతే పేర్కొన్న మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలలో లావాదేవీలను ఔట్ సోర్సింగ్ రీతిలో) నిర్వహిస్తున్నారో వారికి తమ అభ్యర్థనను చేయవచ్చు. అటువంటి లావాదేవీల అభ్యర్థనను వినియోగదారుల యొక్కఎమ్ ఎస్ పి (MSP) లు వినియోగదారును యొక్క బ్యాంకుకు పంపిస్తాయి. ఆర్థిక సంస్థల యొక్క ఔట్ సోర్సింగ్ సర్వర్ ల ద్వారా మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలు నిర్వహించబడుచున్నచో, బ్యాంకు ఆమోదించిన పద్ధతిలో రోజువారి లావాదేవీల పరిష్కారాలు మరియు లావాదేవీల సమాచారం ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతిలో అమలులో ఉంటాయి. ఎస్ ఎమ్ ఎస్ (SMS- short message service) చిన్న తరహా సమాచార సేవ అంటే యుఎస్ఎస్డీడీ (USSD) లేదా సురక్షిత మొబైల్ ఆధారిత సమాచారం ద్వారా అందించే సెవ అని అర్థం చేసుకోవాలి.

**(అన్ని లక్ష్యాలను సాధించేలా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నిబంధనలను అవసరమైన రీతిలో వాటి ఆధారంగా లావాదేవీలను అమలుచేసేందుకు, ఆ నిబంధనలకు సవరణ (మార్పు) చేసేందుకు వివరించిన సూత్రాలు)**

**a.ఖాతా తెరవడం గురించి**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరిచేటప్పుడు పాటించవలసిన విధి విధానాలు ఈ కింద ఇవ్వబడ్డాయి.

i. వినియోగదారుడు తన యొక్క కెవైసి వివరాలు ( ప్రస్తుతం ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలకు అమలవుతున్న నిబంధనల ప్రకారం మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవాలి) , మొబైల్ నెంబరును బ్యాంకు యొక్క బిసికి అందించాలి . ఆ బిసి యొక్క బ్యాంకు అతని యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరుస్తాడు. ( అయితే ఆ బిసి కూడ తాను ఏ బ్యాంకుతో సంబంధం కల్గి ఉన్నాడో ఆ బ్యాంకులో ఖాతాలు ఉండినవాడై ఉండాలి.

ii. ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలను తెరవడంలో ప్రస్తుతం అమలులో వున్న విధి విధానాలననుసరించి బిసి వ్యక్తిగతంగా గాని లేదాకంప్యూటర్ ( ఎలక్ట్రానికల్ గా గాని)ద్వారా వినియోగదారుని డేటా( వివరాలను ఆ బ్యాంకునకు (లేదా ఆ బ్యాంకు ఔట్ సోర్స్ డ్-వెలుపలి భాగస్వాములకు ) తెలియపరుస్తాడు.

iii. బ్యాంకు ( లేదా బ్యాంకు యొక్క ఔట్ సోర్స్ డ్-వెలుపలి భాగస్వాములు) వినియోగదారుని యొక్క మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరుస్తారు.

iv. ఖాతాదారుడు మరియు బిసి ( వ్యాపార ప్రతినిధులకు) మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతా తెరచిన సమాచారాన్ని వారియొక్క మొబైల్ ఫోన్ నెంబరును తెలియపరుస్తారు.

v. బ్యాంకు చేత వినియోగదారునికి అతని మొబైల్ ఫోన్ ద్వారా ప్రాథమిక లావాదేవీలను నిర్వహించుకునేందుకు ఒక ఎమ్ – పిన్ ఇవ్వబడుతుంది.

**b. నగదు జమ**

మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాలో నగదు జమను చేసే విధానం ఈ కింద పేర్కొనబడింది.

i. వినియోగదారుడు తను ఏ బ్యాంకులో మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాను కల్గి ఉన్నాడో ఆ బ్యాంకుకు తన మొబైల్ నెంబరు మరియు ఆ బ్యాంకు యొక్క బిసికి ఆ బ్యాంకులో జమ చేయవలసిన సొమ్ము గురించి తెలియపరుస్తాడు.

ii. బిసి తాను తన యొక్క వినియోగదారుడు ఇర్వురు ఏ బ్యాంకుతో సంబంధం కల్గి ఉన్నారో ఆ బ్యాంకుకు తన యొక్క మొబైల్ నుపయోగించి లావాదేవీలను నిర్వహించమని అభ్యర్థిస్తూ సందేశం పంపుతారు.

iii. ఒకసారి లావాదేవీల గురించి అభ్యర్థనను బ్యాంకు పొంది ఉన్నట్లయితే , బ్యాంకు ఆ లావాదేవీని పూర్తిగా నిర్వహిస్తుంది. (అంటే బిసి ఖాతాను డెబిట్ చేయడం& ఖాతాదారుని ఖాతాను క్రెడిట్ చేయడం)

iv. ఒకసారి ఆ లావాదేవీని పూర్తిగా నిర్వహించినట్లయితే , ఆ బ్యాంకు లేదా ఆ బ్యాంకు యొక్క ఔట్ సోర్స్ డ్ భాగస్వామి ఆ లావాదేవీని నిర్ధారిస్తూ వినియోగదారునికి అతని బిసికి సందేశం (SMS- చిన్న తరహా సమాచార సేవనందిస్తుంది)పంపిస్తుంది.

**C .నగదు ఉపసంహరణ లేదా చెల్లింపులు**

నగదు ఉపసంహరణ విధానం ఈ కింద ఇవ్వబడింది.

i. ఖాతాదారుడు తన మొబైల్ జోడిత ఎటువంటి  డిపాజిట్ అవసరంలేని  ఖాతా ఏ బ్యాంకులో ఉందో ఆ బ్యాంకుల యొక్క వ్యాపార ప్రతినిధి(బిసి) దగ్గరకు వెళ్ళి ఆ బిసిని తన మొబైల్ నెంబరుఇమ్మని అడుగుతాడు.

ii. వినియోగదారుడు ఎంత సొమ్ము(specific amount)ఉపసంహరించాలో  తెలుపుతూ తన అభ్యర్ధనను బ్యాంకుకు సందేశం ద్వారా పంపుతాడు. ఆ సందేశంలో తన ఎమ్ – పిన్( M-PIN) మరియు బిసి యొక్క మొబైల్ నెంబరు పంపిస్తాడు.

iii. ఒకసారి లావాదేవీలను నిర్వహించమని కోరుతూ వచ్చిన అభ్యర్ధనను బ్యాంకు పొందగానే ఆ బ్యాంకు ఆ లావాదేవీని పూర్తిగా నిర్వహిస్తుంది. (అంటే ఖాతాదారుని ఖాతాను డెబిట్ చేయడం మరియు  బిసి యొక్క ఖాతాను క్రెడిట్ చేయడం చేస్తుంది. బిసి, ఖాతాదారుడు (వీరిద్దరి) వివరాలు బ్యాంకు వద్ద ఉన్నట్లయితే ఆ వివరాలతో బాటు ఈ అభ్యర్ధనను బ్యాంకు తన యొక్క ఔట్ సోర్స్ డ్ భాగస్వామికి ఆ లావాదేవీని నిర్వహించమని కోరుతుంది.

iv. ఒకసారి ఆ లావాదేవీ పూర్తిగా నిర్వహించగానే ఆ బ్యాంకు లేదా ఆ బ్యాంకు  యొక్క ఔట్ సోర్స్ డ్ భాగస్వామి  ఆ లావాదేవీని నిర్వహించినట్లు నిర్ధారణ చేస్తూ సందేశాన్ని వినియోగదారుడు మరియు బిసికు (వారిద్దరికి) ఎస్ ఎమ్ ఎస్ ద్వారా తెలియపరుస్తారు.

v. నిర్ధారణ సమాచారాన్ని పొందగానే ,బిసి  వినియోగదారునికి ఆ లావాదేవీలో  పేర్కొన్న అంతే సొమ్మును అందజేస్తాడు.

**d.మరొక మొబైల్ జోడిత ఎటువంటి  డిపాజిట్ అవసరంలేని ఖాతాకు నగదు బదిలీ చేయడం గురించి**

i. ఖాతాదారుడు తన బదిలీ అభ్యర్ధనను తన మొబైల్ సాధకం ద్వారా లబ్ధిదారుని యొక్క మొబైల్ నెంబరు, బదిలీ చేయవలసిన సొమ్ము మరియు అతని ఎమ్ –పిన్ (M-PIN)ను అందజేస్తాడు.

ii. వినియోగదారుని ఎమ్ ఎస్ పి( mobile service provider –MSP)అతని అభ్యర్ధనను ఖాతాదారుని బ్యాంకుకు ప్రసారం చేస్తుంది.

iii. బ్యాంకు ఒకసారి అభ్యర్ధనను స్వీకరించగానే , ఆ లావాదేవీని నిర్వహిస్తుంది. (అంటే ఖాతాదారుని ఖాతాను డెబిట్ చేయడం& లబ్ధిదారుని ఖాతాను క్రెడిట్ చేయడం చేస్తుంది).  వీరిద్దరు అంటే ఖాతాదారుడు, లబ్ధిదారుని యొక్క ఖాతాలను బ్యాంకు తన వద్ద కల్గి ఉండే తన యొక్క ఔట్ సోర్స్ డ్  భాగస్వామికి లావాదేవీని నిర్వహించమని తెలియపరుస్తుంది.

iv. ఒకనికి ఆ లావాదేవీ పూర్తిగా నిర్వహించబడగానే ఆ బ్యాంకు లేదా ఆ బ్యాంకు ఔట్ సోర్స్ డ్ భాగస్వామి ఆ లావాదేవీ పూర్తయినట్లు నిర్ధారిస్తూ వినియోగదారునికిన, బిసికి ఇర్వురికి ఒకేసారి సందేశం పంపుతుంది.

**e. మిగులు సొమ్ము ఆరా**

i. ఖాతాదారుడు తన యొక్క ఖాతాలో బ్యాలెన్స్ (మిగులు)) సొమ్మును ఆరా తీస్తూ అభ్యర్ధనను తన మొబైల్ ఫోన్ ద్వారా తన ఎమ్ పిన్ (M-PIN) తెలుపుతూ పంపుతాడు.

ii. ఖాతాదారుని మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ ఆ అభ్యర్ధనను ఖాతాదారునికి బ్యాంకునకు ప్రసారం(transmit) చేస్తుంది.

iii. ఒకసారి ఆ బ్యాంకు అభ్యర్ధనను ఆ లావాదేవీ అభ్యర్ధనను పొందగానే ఆ లావాదేవీని తన వద్ద ఆ ఖాతాదారుని ఖాతా ఉండినట్లయితే పూర్తి చేస్తుంది. లేకపోతే ఆ ఖాతాను పొందియున్న తన యొక్క ఔట్ సోర్స్ డ్ భాగస్వామికి ఆ అభ్యర్ధనను పంపుతూ ఆ లావాదేవీని పూర్తి చేయమని ఆదేశిస్తుంది.

iv. ఒకసారి ఆ లావాదేవీని పూర్తిగా నిర్వహించగానే ఆ బ్యాంకు లేదా ఆ బ్యాంకు ఔట్ సోర్స్ డ్ భాగస్వామి ఆ లావాదేవీ పూర్తిగా నిర్వహించినట్లు సమాచారాన్ని ఖాతాదారునికి ఎస్ఎమ్ ఎస్(SMS) ద్వారా పంపుతుంది.

**అనుబంధం- ఇ : పరిహారం మరియు ఖర్చుల అంచనా సూచనలు**

ఈ వ్యవస్థ(frame work)కింద నిర్వహించే కార్యకలాపాలు పారదర్శకత,నిష్పక్షపాత రీతిలో రూపొందించేందుకు అలాగే అందరూ భాగస్వాములకు ఈ కార్యకలాపాలు అందుబాటులో ఉంచేందుకు ఐఎమ్ జి ప్రతి యొక్క భాగస్వామికి తగినంత (సూచించినంత – indicative) పరిహారం చెల్లించే విధంగా నివేదిక అమలు చేయాలని అనుమతినిచ్చింది.అయితే ఈ సూచించిన పరిహారం భాగస్వామి సంస్థలన్ని కార్యకలాపాలు , లావాదేవీల నిర్వహణలో చెసే ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థలో నిర్ణయించాలని ఐఎమ్ జి సూచించింది .ఐఎమ్ జి ఈ సూచనల అమలులో వున్న ఇబ్బందులను గుర్తించింది. అయితే ఈ సూచించిన పరిహారం రూపకల్పన ప్రాథమిక అంచనాలకు ఆధారంగా ఉంటాయి. లావాదేవీలకు వసూలు చేసె ఫీజు పంపిణీ కివ్యవస్థ ఆరంభంలో ఆధారమౌతాయని ఐఎమ్ జి భావించింది. అంతే గాక డిఐటి, యుఐడిఎఐ , ఎమ్ ఒఆర్ డి మరియు డిఒటి (DIT,UIDAI, MoRD andDoT) సంస్థలు మరికొన్నింటిలోని అవసరమైన ప్రాతినిధ్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆర్ బిఐకి ఐఎమ్ జి సిఫారసు చేసింది.. ఈ వ్యవస్థ కింద నిర్వహించే కార్యకలాపాలను పారదర్శకత ,నిష్పక్షపాతంగా ఉండేలా ఉండాలని అంతేగాక ఈ కార్యకలాపాలు భాగస్వాములందరికి అందేలాగా చూడాలని యే ఒక్క భాగస్వాముల బృందానికో , ఏ ఒక్కభాగస్వామికో మేలు చేకూర్చేలాగా ఉండరాదని ఐఎమ్ జి సూచించింది. ఈ కమిటి ఈ వ్యవస్థ పరిధి కింద

భాగస్వాములందరికి లావాదేవీలకు వసూలు చేసే ఫీజును అందిచడంలో( చెల్లించడంలో) (experiential information) ఆ ఫీజు వసూలు అమలు చేసే సమయంలో ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కాలక్రమేణా ఆ ఫీజుల సొమ్మును పునఃసమీక్షించి తిరిగి నిర్ణయిస్తుంది.

ఈ సూచించిన ధర మరియు పరిహారం పట్టిక ఐదేళ్ళపాటు( 5 సంవత్సరాల వరకు) ఈ కింద ఇచ్చిన అంచనాల ప్రకారం రూపొందించి అమలుపరుస్తారు

| **అంశము –భాగ స్వామ్యం** | **అంచనాలు** |
|---|---|
| **రెమిట్(REMIT)** | 1.రెమిట్ స్విచ్ మీద కేపెక్స్(capex)సుమారు 6 కోట్ల రూపాయలు ఉండవచ్చు. ఈ వ్యయాన్ని ఐదేళ్ళ కాల వ్యవధికి అసలు+ వడ్డీగా సులభ వాయిదాలలో విభజించి పంపిణీ చేస్తారు.<br><br>2.కెపెక్స్ లో సుమారుగా 25 శాతం ఒపెక్స్(opex) ఉంటుంది. |
| **అక్కౌంట్ మేపర్ (account mapper)** | 1.అక్కౌంట్ మేపర్ మీద కెపెక్స్ సుమారు 9 కోట్ల రూపాయలు ఉండవచ్చు. ఈ సొమ్మును ఐదేళ్ళ కాల వ్యవధికి అసలు+ వడ్డీగా సులభ వాయిదాలలో విభజించి పంపిణీ చేస్తారు.<br>2. కెపెక్స్ లో సుమారుగా 25 శాతం ఒపెక్స్(opex) ఉండవచ్చు. |
| **ఇన్ ఫాస్ట్ (InFast)** | 1.ఇన్ ఫాస్ట్ మీద కేపెక్స్ సుమారు(capital expenditure) 200 కోట్ల రూపాయలు ఉండొచ్చు. ఈ వ్యయాన్ని ఐదేళ్ళ కాల వ్యవధికి అసలు+ వడ్డీగా సులభ వాయిదాలలో విభజించి పంపిణీ చేస్తారు.<br><br>2. కెపెక్స్ లో సుమారుగా 25 శాతం ఒపెక్స్(opex) ఉండవచ్చు. |

| | |
|---|---|
| బిసి(BC) | 1.మైక్రో ఎటిఎమ్ ధరను 12500 రూపాయలుగా అంచనా వేసి నిర్ణయించారు . ఈ వ్యయాన్ని మూడేళ్ళ(3)పాటుతరుగుదల (డిప్రిషిమేషన్)ఖాతాలో చూపుతారు<br>3 ప్రస్తుతం ఈ యంత్రం రిటైల్ ధర సుమారు 20 వేల<br>రూపాయలుగా ఉంది. కాని యుఐడిఎఐ అంచనా ప్రకారం ఎక్కువ మొత్తంలో యంత్రాలు కొనుగోలు చేస్తే ధర తగ్గవచ్చును. 3. ప్రస్తుతం ఏర్పరచిన 20 శాతం మైక్రో ఎటిఎమ్ యంత్రాలు 5 సంవత్సరాలలో 50 శాతానికి పెరుగుతాయని ప్రతినిధులు అంచనా వేస్తున్నారు. |

పైన పేర్కొన్న వ్యయం మరియు రెవిన్యూ రాబడి అంచనాల ప్రకారము ప్రతి భాగస్వామికి చెల్లించబడే సూచించిన పరిహారం ఈ కింద పట్టికలో ఇవ్వబడింది.

| **భాగస్వామి** | **ప్రతీ లావాదేవీకి సూచించిన పరిహారం** | **చెల్లించవలసిన వారు** | **విమర్శలు** |
|---|---|---|---|
| అక్కౌంట్ మేపర్ | 0.6 పైసలు | బ్యాంకు | |
| ఇన్ ఫాస్ట్ | 20 పైసలు | బ్యాంకు | |
| ఎమ్ ఎస్ పి(MSP) | ప్రాధాన్యతతో కూడిన సురక్షిత చార్జీలు ( ప్రతీ లావాదేవీకి ఒక రూపాయికి మించకుండా) ఆ లావాదేవీలో ఎన్ని మెస్సేజ్ (సందేశాలు)లున్నా కూడా | బిసి/ మొబైల్ జోడిత ఎటువంటి డిపాజిట్ అవసరంలేని ఖాతాదారు( చార్జ్ వసూలు చేసే నమూనా మీద ఆధారపడి)) | |
| బిసిలు మొబైల్ బ్యాంకింగ్ పిఒఎస్ లతో కూడి | 2.25 రూపాయలు కనీసం లేదా లావాదేవీ సొమ్ములో 1.4 శాతం | బ్యాంకు | బిసి అందుబాటులో ఉన్న అవసరాని బట్టి ప్రతీ ఒక్క లావాదేవీ ఆధారంగా , |

| | | | |
|---|---|---|---|
| | | | కొన్ని సమయాల్లో లావాదేవీల సంఖ్య పెరిగి పోయినచో అతి తక్కువ పరిహారం బిసికి చెల్లించాలి. (5 వ సంవత్సరం నాటికి సుమారు ఒక శాతం చెల్లించాలని సూచన)) |
| బిసి మైక్రో ఎటిఎమ్ కల్గి ఉన్నచో | కనీసం 3 రూపాయలు లేదా లావాదేవీల సొమ్ములో 2.25 శాతం | బ్యాంకు | బిసి అందుబాటులో ఉన్న అవసరాన్ని బట్టి ప్రతీ ఒక్క లావాదేవీనిబట్టి మైక్రో ఎటిఎమ్ వ్యయమును కొన్ని నెలల సమయమును దృష్టిలో ఉంచుకుని వసూలు చేసి , కాలక్రమేణా లావాదేవీల సంఖ్య పెరుగుతున్నకొద్దీ బిసికి అతితక్కువ పరిహారం చెల్లించాలి ( 5 వ ఏటికి పరిహారం సుమారు1.2 శాతం ఉండాలి. |
| టెక్ వెండార్ (tech vendor) | ఒక రూపాయికి మించి ఉండదు. | బ్యాంకు | |
| బ్యాంకు | ఒక రూపాయికి మించి ఉండరాదు. లావాదేవీల ఫీజులలో 2 శాతం అదనంగా డిపాజిట్ల మీద వడ్డీ రూపంగా ఆదాయం పొందుతుంది. బ్యాంకు ఇతర భాగస్వాములకు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది.(ఎమ్ ఎస్ పిల | లావాదేవీల ఫీజును మొబైల్ జోడిత ఖాతాదారు చెల్లించాలి. అది పూర్తిగా గాని పాక్షికంగా కాని బ్యాంకు నిర్ణయిస్తుంది. నిష్పక్ష పాత ధోరణి మరియు పారదర్శకత అనే అంశాలపై ఏర్పడిన కమిటీ తో సంప్రదింపులు జరిపి | ఈ సూచించిన వ్యవస్థ లో బ్యాంకులు వివిధ కార్యకలాపాల నిర్వహణకయ్యే ఖర్చులపై పర్యవేక్షణ , కాల్ సెంటర్ కార్య కలాపాలు మొదలైన వి నిర్వహించినా కూడా లాభాలు పొందుతాయి. |

| | | | |
|---|---|---|---|
| | కు మినహాయించి) ఈ వచ్చిన రెవిన్యూ ఆదాయం నుంచి | వారి అనుమతి మేరకు పొందే ఇతర వనరుల ద్వారా పొందే సొమ్ము. | |

**हेलो**

**ఆధారం :** భారత ప్రభుత్వ సాంకేతిక సమాచార శాఖ

http://www.mit,gov.in/content/government-approves-framework-provision-basic-financial-services-through-mobile-phones